గారుణ్యంబున రాజు వేండ గురుం డక్ష్మాణవ్యముం బాపె నీ
ర్ష్యారోషంబులు దక్కి తద్విజులు శిష్యత్వంబుం బ్రాపింపంగన్.

గీ. రాను వెత్తితవము వడలిన ముదమొంది | సపరివారుండయి ప్రశస్తభక్తి
వచ్చురాజు పోవంబంపె మూండామడ | దూర మరిగి గురుండు గౌరవమున.

వ. తనశిష్యుం డయిన యద్దేశపతి విద్యాధంబునం బురంబున కరుగ నియమించి కాశీ
పురంబున గంగావగాహనంబు సేసి భోగిశయనుం దనుపేర నొప్పారు చక్రధరు
నకు మ్రొక్కి కాశ్మీరా శివకంచిత మండలంబు నఖిలశాస్త్రంబుల నిర్జించి వారల
నందఱ శిష్యులంగాం గైకొని శ్రీ పురుషోత్తమంబును శ్రీ జగన్నాథమున కేగు
దెంచి యచ్చటి ప్రచ్ఛన్న బౌద్ధుల నదుక్తిపాదంబున జయించి యవ్వరంబున
రామానుజుం డనుపేర మఠం బొకటి నిర్మించి యచ్చట గొన్ని దినంబులు సుఖం
బుండె.

సీ. అస్థలవైభవమంతయు శాసించి శ్రీ పాంచరాత్ర ప్రసిద్ధవైష్ణ
వాగమధర్మంబు లందేర్పఱుపఁబూన భవదీక్షితము లిటఁ బనికిరావు
మీరిటువచ్చుటే మిగులభాగ్యము మాకు సత్యంబ యని జగత్స్వామి పలుకఁ
బూని యెవ్విధినైనఁ బో దివ్యదేశంబు గావించి కదలెద గాక యనుచుఁ
గదలకున్నంత శైవారి గరుడి తన్ను | దాల్చి చనుగతి యతిచంద్రుఁ దవదుమాఁగ్రు
ఖండు వహియించి గొనిచని యరుణకాంతి | యల్లుకొను వేళ శ్రీకూర్మమందు దించె.
క. లింగమని నన్ను గొలుతురు | వెంగలులై యటుఖులి చట వీరలకిపుడీ
వింగితము దెలిపి గాసిం | ద్రుంగింపుమటంచు వేఁ దిరోహితుఁ డయ్యెన్.
గీ. అజగన్నాథుఁ డీగొనఁడాయెనంచు | శ్వేతకుండాన స్నానంబు సేసి జలము
నూర్ధ్వపుండ్రార్థమై మేన నొగి ధరించి | చందనతరుమూలంబునఁ జక్కనుండ.
ఉ. ముందొక బ్రహ్మచారి యగు ముద్దులబాలుఁడు డాసి మ్రొక్కి మీ
రెందులనుండి వచ్చి తిరు వెచ్చటికేగుదు రేల నొంటిమై
నిందులనుండి రాత్రితులు వేడ పవిత్ర త్రిదండ ముఖ్యముల్
సందడి శైవ పాశుపతసంకుల మిచ్చోటు లేమిసేతురన్.
గీ. ముద్దుపలుకులు చక్కనిమోము కనుల | చిలుకు కన్నులు కావివల్వలు పవిత్ర
వర్ణులూర్ధ్వ పుండ్రంబులు దండము సిగ | గాంచి వార్తించి సర్వసంగతులు దెలిసి.
గీ. శ్వేతమృత్తులేమి యూర్ధ్వపుండ్రములు | గొనక యుంటి వనుచు గనియె వెయున
చెంతఁ ద్రవ్వితీసి శ్రీచూర్ణముకు గుచో | వేంచోటు చూపవే ధరించె.
ఉ. పావడ వేఁడ నావకుగు సంయమి యొందుఁ ద్రిదండ హీనుఁడై
పావడఁ గూడ దన్న పరసంభు ఫలంబులు పాలు శర్కరల్
పాపఁడు దెచ్చి నిత్యము సమర్పణచేయుచునుండె నంతనా
శ్రీ పురుషోత్తమంబు యతిశిష్యులతో జగదాధి నాధుఁడున్.
శా. శ్రీ కూర్మంబున కేగి మీగురుఁడు వేఁశేరంగఁ బొండాతనిన్
మాకిందేమియుఁ జేయవద్దనిన నస్మద్ద్రోహితో
మాటేమీ పనిలేదు పొమ్మనుచుఁ గూర్మక్షేత్రముం జేరి నా
రే కాంగల్ మఱి బ్రహ్మచారి కనరాఁ డెచ్చోట్లు గాలించినన్.
సీ. వ్యాపులంబు వెంటరాఁ బని శైవులందఱి మున్న మహాత్ములు వెన్ను గూర్చి
యాదికూర్మాకృతి హరిచూపుమని తపం | బాచరించిన వారికట్లదోఁచె
నీశ్వేతశైలమై యిప్పటికైనను గనుపించుచున్నాఁడు కనుక మట్ల
మహితసాలగ్రామ మాలికాలంకృత శ్రీకూర్మమూర్తియా మాకు దైవ

మట్టు గావున శైవులరయినమీరు । వారికి నెలుపంగఁదగ దర్చ యనిన వారు
పూర్వముఖమునుండి యీతనిఁ బూజసేతు । మభిముఖశివలింగ మొక్కని హరియకాదు.

* చ. అన్నవుడు రెండుపక్షముల కత్యధికంబగు వాదముల్ సనన్
వినుమిది నిశ్చయంబు గుడివెన్కకుఁబోయి సభక్తి వేఁడ వీఁ
డుతు వెనుకైన నీతఁడు ముకుందుఁ డటంచును శైవులాడఁ గన్
గొనుఁ డిదె బిల్వమాకభిముఖుండరయునా హరి కామి లింగమే.

* క. అని యుంపతి యనుమతి గొని । శ్రవణంబడిఁ గూరనాథదాశరధులనుం
జనుదేరఁ బ్రదక్షిణముం । జని కోవెలవెనుక నిలచి జనులెల్లవినన్.

* గీ. పద్మనాభ నీవ పరతత్వమైతేని । యాదికూర్మరూప మందితేని
భక్తసాక్షఁ బ్రోవుపనిపనం తేని । శ్వేతకుండముకడఁ జెప్పితేని.

* క. వెనుదిరిగి కటాక్షింపవె । యని ప్రపదన మొదవ లక్ష్మణార్యుఁడు వేగం
బున జిఱజిఱ మని దిరిగెం । దనకభిముఖుఁ డగుచుఁ గూర్మనాథుఁడు తృటిలోన్.

* చ. వెలవెల బోయి శైవులట వింతమొగంబులు వెట్టి శేషుఁడీ
యిలనవతారమొందుట గ్రహించి శ్రుతిస్మృతి సత్ప్రమాణముల్
దలపడి వాదమాడి యన్నృతంబున గోడి యతీశులక్ష్మణా
ర్యుల శరణంబు జొచ్చిరి గురూక్తులదాటక ముఖ్యశిష్యులై.

*మ. పరివారంబును దాను గూడి నిపల్లసజ్ఞానదయాశాలి య
గ్గురుచంద్రుం డటం దదర్చకులకుం గూర్మేశపూజాక్రమం
బెఱుఁగంజెప్పి తదీయ వీక్షణుని జయేత్యుక్తిచే భూనభోం
తర మెల్లం గడు నిండఁగా నరిగె నంతన్ వేగ సింహాద్రికిన్.

* సీ. శ్రీవరాహనృసింహు సేవించి యాస్థానమంటపంబున నొక్క బ్రాహ్మణుండు
నతిరాజసుఁడు కృష్ణమార్యభక్తుని గని గానంబు సేయుమీకనుల మొగిని
హరిమూడ రామానుజాఖ్యుండు యతిమనపురమున దిగియుండెఁ బరమపదము
కలుగునో యతనికిఁ గలుగదో యడిగి మాకామాటయొకఁగింపుమనుచుఁ బలికి
శిష్యులుగొలువ గోష్ఠివసించి చనియె । నంత వాకృష్ణమార్యుండు నటరి తన్న
గేహభక్తులు వయలలో చేరటన్న । గర్వమున నినుపకరింతు । గాకయనుచు.

* ఉ. ఈణమునఁ దాశముంగాని త్రివిక్రమసన్నిధి కేయిఁ జొక్కపుం
గానము సేయు మాధురిమ గాంచి వరాహనృసింహదేవుఁ డిం
పూనఁగఁ దాళగానముల శొప్పి స్వభక్తుని కన్ను బ్రోల వి
న్నాణపు రంపు నృత్యముల నాట్యముసేయుచు నున్న యత్తఱిన్.

* క. యతిపతి మాటలు దెలిసిన । నతనికిఁ గాకాతఁడిచ్చె నందరికిని సం
  తతి మఱి మోక్షమునిరా । యతిపతి కడుదొడ్డవాఁడటంచుఁ దలంచెన్.
* చ. మఱుదినమయ్య తిర్మలుఁ డలమానవమున్నును మాఱుమాటలే
  కన్నరణి నృసింహుఁ డాడె ననఁగా నెఱిఁగించిన నేఁడు మీకును
  బరమపదంబు గల్గునో సభక్తి వరాహనృసింహదేవుచే
  నెఱిఁగియు మాకు దెల్పెఁడన నెంతయు గర్వమదంబు వాటిలన్.
* గీ. హరిని గన్నుదోయి మోల నాడింప గలమాకు । సంశయంబె మోక్షసాధనంబ
  యనినఁ గృష్ణమార్య వరె యతిచంద్రుండు । నడుగఁ దప్పు గలదె యడిగి తెలుపు.
* చ. అనుటయు సంతసించి రెయి నాహరిసన్నిధిఁ గృష్ణమార్యుఁడుం
  ఘన తరగీతవాద్యముల గానము సేసి ముకుందుఁ డెందమె
  య్యనఁ గరఁగించి మాకు, గలదో గతి యంచు ముకుందు । డూరకుం
  డినఁ గని యూరకుంటి తగునే యన నిట్లనె శ్రీముకుందుఁ డయ్యెడన్.
* ఉ. భక్తుఁడనౌదు మాకు ననుమానము తీఱదు వేదజాలముల్
  ముక్తిమదీయ మంచును ద్రిలోకములెల్లఁ జాటుచున్నవా
  ముక్తిని ధారవోసితి విభూతియుగంబును మున్నె వేఁడమ
  ద్భక్తుఁడు లక్ష్మణార్యునకు దాన సంశయమయ్యె నీమనన్.
* గీ. భక్తవశ్యుఁడఁగాక నేఁబరుఁడనౌనె । యిచ్చితి మరల నేనె యిఁకఁ బుచ్చుకొనను
  ధారవోసిన దాని చేకొనుట కెల్ల । నాతఁడయ్యెనుగు ముక్తి నాహక్కు గాదు.
* క. యతిపతి నినుఁగుమారుఁడె । గతికలదని వేదనియసగర్త కనక న
  స్థతి యిప్పుడగుట కోఁచిన । నగపడి చెప్పెదు నిప్పుడగమి నతిఁడిప్పనముస్.
* వ. వారును గృష్ణమార్యుడు వెండియు నిట్లనియె.
* సీ. సరవి వీణాగానసంగీతములమించి లీలమైఁ నృత్యకేళిసలిపించి
  కవితంబు సెప్పి బాగడి నీకడనఁ బొంచి నిన్నుఁ గన్నులఁ దోయిల శోభ జెంది
  గడపముంగిటి కల్పకంబని మదిఁ గాంచి ప్రియభక్తుఁడను పెద్దపేరు గాంచి
  శైశవంబాదిగా స్వామికైంకర్యమించి పగటిసన్యాసినై భక్తువంచి
  యవురభక్తిభావనలన్ని యడవిఁ గలసె । చదువుశాస్త్రంబులన్నియుఁ జట్టువడియె
  మాయసన్యాసినేనైతి మమునుఁ దొలిచె । నన నవాహనృసింహుండు ననియె వెండి.
* వ. నీయుబల్కు నేల నీగర్వాంధకారంబు నిన్నిఁ తెప్పట్టుజేసె పంచసంస్కారాకారక
  శ్రీతయార్థపంచక జ్ఞానుల గుప్రపన్నులకుఁ బరమపదంబు కరతలామలకంబు గాని
  యన్య భక్తులకలవడదు. బుధులనుపదిఁ జూచుము సుపర్వశుద్ధ సత్త్వాత్మ శో

ధావితుంగకీర్తులగుచు మోక్షంబునొందుదురు. భువింజరాచరరూపంబు లన ద్వి
విధంబులందుం జరవిగ్రహము యతీంద్రరూపము నచరరూపము విగ్రహాదికంబు.
అస్మత్స్వరూపుం డగురామానుజార్యాఖ్య సదాచారసంపన్న శాస్త్రజ్ఞయతీశుం
గనుగొని లేచి మ్రొక్కకయూరకుంటివి.

గీ. పాడితివటంచుఁ గడుగర్వపడితివీవు । భక్తిభావనఁ దనఁ గన్పడితి కీవు
పాడితివి గాన నృత్యము లాడితీవు । ముక్తిజ్ఞానవిస్పష్టము భక్తవర్య.

చ. సుకవితముగాననృత్యములు సూత్రప్రసంగము లెన్నముక్తిదా
యకములె యగ్రవస్తులవ నర్హముగాక భవత్కవిత్వగా
యకతతి నిత్యభోగ్యమగు నందు శపించినఁ గృష్ణమార్యుఁడున్
వికలత నీవిమానము భువింబడుఁ గోవెల కాలిపోవుతన్.

ఉ. అనినమి మాటలు శాపమిడి యాతఁడు వోయెను భక్తశాపముం
గొనహరిభక్తవశ్యతని గొన్నిదినాలకు మ్లేచ్ఛరాజునుం
దనబలసంయుతుం డవలితాకు విమానము గూల్చి దేవళం
బునుదగులంబెట్టి పుట్టునూరెనుఁ బోసనహించి యేగెనన్.

క. మనమున బశ్చాత్తాపము । ననితరగతకుండు కృష్ణమార్యుఁడుపడి లోఁ
గినుక విడచి సింహాద్రి । ఘనవాదాబ్జముల కెఱఁగి స్తుతివేఁడుటయున్.

ఉ. ఎవ్వనిమస్తకంబుల నిదెండుమాకొసగన్నిటంటి భ
క్తుని పయిఁ గ్రోధంగా బలవొక్కొ యనృతించును గాదు పాడిట
స్పష్టము మును చెప్పినట్లు యతివర్య సుహూర్తము నాశ్రయింపవేఁ
గనుమిఁక సందియింపడక సయ్యనముక్తిఁ యొసంగు నావుతున్.

వ. మహాప్రసాదంబని చని యతీంద్రు మఠమున కేగుదెంచి.

క. తులసీకుసుమాలాకలి । తుల శంఖసుదర్శనాంచితుల సంఖ్యాతీ
తుల నేకాంతులఁ బీతప । తుల వైష్ణవ సంఘసంతతులఁ దగుయతులన్.

సీ. పాపగని యుబ్బురంపడుచు నారాయణ స్మరణ విత్తిలుద్వార పాలురఁగని
కృష్ణమాచార్యు లిచ్చోట నిచ్చువారని యతిపతి కెఱిఁగింపుఁడనిన దాను
వెఱగిమరలివచ్చి యాకృష్ణమార్యులోఁ బనిలేదు మాకని పలికిరనినఁ
జనుదెంచి నృహరికా సంగతి దెలిపిన నాచార్యశబ్దమయ్యతికిఁ గాక
తక్కిన జనులకది తగమి నీవాచార్య । పదమున కభిమానపడక వేమ
మాత్రమె వినిపింపు మరల బొమ్మనిన న । ప్పగిది నాతఁడరిగి పలుక నెంచి.

వ. కృష్ణాఖ్యుండు వచ్చియున్నవాఁడని సంయమీశ్వరుఁ డూరకుండుటయు నాతండు మఱలవరాహ నృసింహుల కవ్వార్త రయిజెంగించి అడిగెక్ కృష్ణదాసుఁడ నను మని భోర్థించిన నటిగియట్లు దెలిపి యుడయవరుసమ్మతిం ద్వారికులు లోనికిఁగొని చన రామానుజాంగ్రిఁ గాంచి శిరమువంచి సాష్టాంగ దండప్రణామం బాచరించిన నతి నిం గటాక్షించి పంచసంస్కారములు నర్థపంచకంబు నాకార త్రయము మొదిగా నఖిలహితము లాచరించి స్వరూపోచిత సకలకైంకర్యంబు లొనరించుచు నీవాఁడ గొల్చి యుండుము మని యాజ్ఞాపింప నతండు నట్లసేసి కాలక్రమంబునఁ బరమ పదంబు జెందె, నంత యతీంద్రుండు.

చ. చని నరసింహ దేవునకు సయ్యన మ్రొక్కి కరం బహోబలం
బున గరుడాద్రినిన్ నృహరిమూర్తి (జ్వాలానృసింహు) మెఱుంగు రథాంగపాణికిం
పునఁ బ్రణమిల్లి శిష్యగణముల్ గొలువన్ జని వేంకటాద్రి కో
య్యనఁ జని యప్పుడచ్చట మహాకలహధ్వని వించు ధీరతన్.

ఉ. వారలఁ జేరి జగ్గడర వాదము లిట్లు నరింప నేల మీ
కోరిక నాకుఁ దెల్పుఁ డిదిగో సమవృత్తి వచింతు నావుఁడుం
బోరుట దక్కి వైష్ణవులునుం బహుశైవులు రెండువైపులం
జేరుచు భాష్యకారునకుఁ జెప్పిరి యిట్లని వాదహేతువుల్.

వ. అందు ముందుగా శైవు లిట్లనిరి.

గీ. మేముపూజింపఁదగినస్వామిహరుఁడనుచు | మూర్తియిప్పర్వతమునసొంపుగ వసింప
జెంచి యర్చింపఁ గొండఁగిరి మొట్లు మీరు | జగడ మాడుదు రూఱకచావఁగోరి.

చ. అనుటయు వైష్ణవుల్ కినుక నాననముల్ కనుపింప ని
ట్లని రిది వేంకటేశ్వరుని యాకృతి యాట నిరంతరంబుఁ బూ
జనములు మే మొనర్ప నీవు శైవులు మాహరి నాక్రమించు టె
ల్లను విను గుట్టులం దనువులుక్ వది వీడఁగఁ గోరి కాదొకో.

గీ. అనుచు వ్యర్థవుష్టులై మరి నాపరాని | బలుకినుక శైవసంఘముపయిఁ గినుకుకు
వైష్ణవులఁ జాల వారించి భాష్యకారుఁ | డుభయ పక్షస్థులకుఁ దెఱఁగొప్పఁ బలికె.

వ. తొల్లి రంగదాసుండు పుష్పమాలికలు రచియించి యీ వేంకటేశ్వరున కిచ్చునటం చుచు మార్గంబున దేవశాస్త్రీల వస్త్రలయి కాసారంబున జలకేళిసలుపుటగాంచి స్థల నము జెంది లజ్జా నతుండై చని సచేలావగాహనంబు సేసి మరల రచించి పుష్ప దామంబులఁ గొనివచ్చి సమర్పించిన వేంకటేశ్వరుండు నీవుసుఖకాంక్షి వగుట భువిఁ జక్రవర్తి వయిపుట్టుము. కృతుని కృతిఫలవ విన్నుఁ బ్రోచెదననిన నాతండు తొండ

మాన్ చక్రవర్తియయి భ్రష్టి యొకతఁడు బలవద్విరోధులు తన్ను బాధింప వేంకటే
శ్వరుఁగని మ్రొక్కి తనయవస్థ దెలిపి శార్ఙ్గిచే శంఖచక్రములు బడసి యరిగిన నాఁటి
నుండియు భక్తవాత్సల్యం బచ్చుపడ శంఖచక్రంబులు కరంబుల దాల్పకుండె.
మఱియుఁ బరతత్త్వ నిరూపణంబునకై మునులపంపున భృగు మహర్షి చనుదెంచి
శ్రీపతి యురంబు దన్నిన సిరియు మగని క్షమాశీలంబునకుం గోపించి పురుషో
త్తముండను నామంబున కుప్పొంగి పేసఁ బొందితి నీతని హైన్యం బెఱుంగ నయితి
ఎని వొలంగి కనుపింపక చనిన, శ్రీపతియు నీపద్మ సరసికిఁ డఁ బదివేల యబ్దంబులు
లక్ష్మికై తపంబొనరింప నీపద్మసరసి యందొక పద్మంబునలక్ష్మి గనుపించె. విప్రాం
ఘ్రిహతిఁ బోలె వెలసిన శ్రీవత్స చిహ్నం బిప్పటికిని గలదు. అసంఖ్యేయ కల్యా
ణగుణ మసంపదచే నాచిన్నవన్నె గానంబడుట మగని కౌఁగిట నలమేలు మంగ
యై లక్ష్మి చెందియుండె యీపద్మకాసారంబు విడవ మనంబొప్పక మగనితో
నిచట సుఖంబుండె. వేటకాఁడై వచ్చి విహరించి యలసి యీ యజ్ఞవ రాహుని
యుండనుండె. గావున నతనికి శంఖచక్రంబులుసిరియు నెట్లుగలుక నేర్చు. అయినను

చ. గుహునకు వేంకటేశ్వరునకుం గనుతింపఁ బ్రధానచిహ్నముల్
రహిరచియించి సన్నిధిని రాత్రి యుంచుమ దెవ్వి దాల్చు వి
గ్రహ మటు సందియంబులు వలంగు ననన్ విని సమ్మతించి దు
స్సహ కలహంబు మాని నడి శైవులు వైష్ణవు లాదరంబునన్.

వ. స్కందమునకు శూలడమ్ముగంబులును శ్రీ వేంకటేశ్వరునకు శంఖచక్రంబులును సా
ధారణ చిహ్నంబు లగుట నవి గొని యతిచక్రవర్తి మున్నుగా నందఁ బెద్దలగు
వారు వేంకటేశ్వరుసన్నిధికిం జని యంతరాలయంబున నెవ్వరు లేకుండునట్లు శోధిం
చి యయ్యాయుధంబులు విగ్రహంబుపదంబులదరి నునిచి బైటికందఱు నేకకాలం
బున నిర్గమించి కవాటంబు దృఢంబుగా బంధించి నిర్నిద్రులై యొకరి నొకరేమఱ
క యారాత్రి గడిపి మఱునాఁ డరుణోదయంబునఁ గవాటంబుఁ దెఱచి చూచిన.

సీ. శంఖచక్రములు భుజంబులఁ జాల వె | లింగె శైవులెదఁ గలంగి వగవ
శూలడమ్ముగములును జాపట్టెఁ బదముల | దరిని వైష్ణవులు గడంగి పొగడ.

చ. కనుకని శైవు లప్పుడు వికావికలై పఱువెత్తి వేగఁ బా
ఱిరిఁ గని వైష్ణవుల్ యతివరేణ్యు ననేకవిధంబులం గడుం
బ్రణుతి యొనర్చి రంత యతిరాజు తిరుమల దివ్యదేశపా
లనమున కిద్దరన్ సుజనులన్ నియమించి చనెన్ సశిష్యుఁడై.

వ. ఇట్లు శంఖచక్రంబు లొసంగి హరికాచార్యులరు, యలమేలు మంగ నిచ్చి మామ

గారలును, తన కాంచీపట్టణంబున వరదరాజుల దర్శించుచు మధురాంతకపురంబున
శ్రీనారాయణ దేవు సభివందించి యందు నున్న నాథముని యోగాభ్యాసంబుఁ
జేసిన శుభస్థలంబులకుఁ గృతవందనుండై. శ్రీరంగపురంబుఁ బ్రవేశించి శ్రీరంగ
నాయకు సేవించి యద్దేవుచేఁ గృతకుశల ప్రశ్నుండై యనుజ్ఞఁ గొని యతియాతి
శ్రేష్ఠుండు మఠంబున వివసించెనంత.

గీ. కంచినగరికిఁ బడమరగాఁగఁ గ్రోశ । దూరమునఁ గూరనామాగ్రహార మొకటి
వెలయునందు మహాత్ముఁడు పెద్దకూర । నాథుఁ డనువిప్రుఁ డొప్పుధనంబు గలిగి.

సీ. దారసుతాదులు దాసులుఁ దన కన్న సన్న మెలంగ భాస్కరుఁడు వొడిచి
నది యాదిగాఁగఁ బ్రత్యహ మర్ధరాత్రి పర్యంతము బధిరపంగ్వంధమూక
జనులలోనుగఁ గల్గు సకలమానవులకుఁ గోరినరీతి నింపార సాద
రమునఁ బ్రియోక్తిపూర్వముగ నఘ్నుఁడన్న మొప్పఁడు లేపక కిడుచు నుండ
నొక్కనాఁ డర్ధరాత్రి ఘోరోద్యదళని । పాతనిర్ఘోషమునఁగఁ బత్నాకనిలయ
పిసరములకంచు తల్పులు వేయుచప్పు । డవరి విని లక్ష్మి వరదున కనియెనపుడు.

చ. పిడుగులు మ్రోఁతకీతిగడుఁ బెట్టుగఁ జప్పుడు పుట్టె దీని నే
ర్పడ నెఱిఁగింపు నావుడుఁ గృపన్ వరదుం డనెఁ బెద్దకూర నా
థుఁడు విబుధాగ్రగణ్యుఁ డగుమాయఁడు కూరపురంబునన్ వెలిం
గెడు నతఁడన్న మిట్లిపరికిం దయ నెప్ప డిడుం బ్రసన్నుఁడై.

గీ. అతనివాక్యప్రమాణములందుఁ గాంత్యకవాట । ఘటనగనప మిది జగత్ప్రసిద్ధ
మనిన వలరి లక్ష్మి యతని నిచ్చటకీర । ప్పింపు మనుమఁ జాల వేఁడుటయును.

క. పరిమాంతరంగ కాల । స్థితుఁడై శుభగంధలసదు శిరవ్యాజనో
త్కటుఁ డగు కాంచీపూర్ణున । కిట లేకప్పని ముకుందుఁ డాజ్ఞాపించెన్.

వ. ఇట్లనుజ్ఞాతుండై కంచినుంచి కాంచీపూర్ణుం డరుదెంచి మహాకూరనాథుంగని పరి
రాజానతిచ్చినవాక్యంబు లెఱింగించినఁ బేరుంగూరత్తాళ్వా నను ప్రసిద్ధనామంబు
నం దగు మహాకూరనాథుం డిట్లనియె.

చ. కులమున విద్య విత్తమునఁ గూడిన భూరి మదత్రయంబు త
గ్గలఁ జరియించునేను జగతీస్థలిఁ దన్మద వర్జితుల్ మహా
త్ములు గనఁ జాలునట్టి శుభమూర్తుల శ్రీవరదేశులన్ విని
శ్చలమతిఁ జూడఁ గూడునె యసాధ్యపుఁ గార్యముఁ దెల్పితే విటన్.

ఉ. వారలఁ జూడ నోడుదు ధ్రువం బిది రాఁగని యూహించి యు
ద్దీప్తునిఁ బోఁబంచి తనదివ్య సమస్తసవస్తువు లెల్ల నిచ్చి

పారఁ బరిత్యజించి యతఁ డప్పుడు రంగపురంబు త్రోవ దు
ర్వారవిరక్తి నేగ నిజవల్లభ యూరక వెంట నంటి రాన్.
వెనుటయు బెట్టుకాలువది సన్నపుత్రోవను ముందుఁ బోవు భ
ర్తను గని చోరు లిందు సతతంబుఁ జరించెద రంటేఁ బోవఁగా
దనుక కవగూడి యిద్దరము తొందర నేగుద మంచు భార్య ప
ల్కిన విని యమ్మహాత్ముఁ డడిగెన్ వెసి నిట్లని నిస్పృహస్థితిన్.

క. దొంగలు కొనఁ దగువస్తువు | లుం గలవే నీకడన్ విలోకింపు మనన్
బంగారుగిన్నె పాత్రదా | వం గొనివచ్చుట లతాంగి పతి కెఱిఁగించెన్.

వ. అప్పలుకు విని కూర సాధుం డిట్లనియె.

గీ. ఇట్టి సొమ్ములు వస్త్రము లిష్టజనముఁ | బుత్రు లపరిమితద్రవ్యములు సమస్త
సంపదలు వీడి నిస్పృహాఁ జక్కవచ్చు | మనకు సౌవర్ణచషక మెప్పనికిఁ జెప్పుమ.

గీ. పాఱవైవు మనినఁ బతియాజ్ఞ నగ్గిన్నె | పాఱవైచె నపుడు భార్య మొగముఁ
గాంచి యిప్డుభయము గలదె నీకని యతఁ | డడుగ నభయమనియె నవ్వెలంది.

సీ. నిస్పృహు లయి యిట్లు నెమ్మది నిద్దఱు చనిచని శ్రీరంగమను పురముఁ
జేరి రంగేశుని సేవించి యప్పురి శోభిల్లు రామానుజునకుఁ జాల
నెనరు మెప్పఁగ భక్తిఁ బ్రణమిల్లి రంతఁ దత్కృపకుఁ బాత్రుఁడయి సాధ్వియును దాను
నియతిచే నొకయింట నివసించి యుంఛవృత్తిని దినచర్య మోదించి గడుపు
చును సమస్తజనంబు దగ్గరి ధర్మిత్రి | నిర్మలుఁ డౌ నిస్పృహుఁడు ధృఢధర్ముఁ డిమ్మ
హానుభావుఁ డని గొనియాడఁ గూర | నాథుఁ డనుపమభక్తి నన్నగరి మెలఁగె.

గీ. యతిపతికి ముఖ్యశిష్యుఁడై యనుదినంబు | నుంఛవృత్తిని దినచర్య యొప్పుచుచు
చుండెఁ గూరాన్వయాభరణుండు రంగ | నగరిఁ దన్నెల్లవార లింపుగనుతింప.

గీ. ఇట్లు కొంతకాల మేగిన నొకనాఁడు | వాన బెట్టు గురియ వైటికి నుంఛ
వృత్తి కరుగలేక వెడవెడ నిత్యకృ | త్యములు దీర్చి యమ్మహాత్ముఁ డపుడు.

ఉ. కాకికుమారసూక్తులఁ దగం బఠియించుచు నింట విద్యయుం
గూరయు లేమి నాఁకలి దగుల్కొన కూరక యుండె యంతలో
సూరుఁడు గ్రుంక సాంధ్యవిధి సొంపుగఁ దీర్చి పరుండె నెమ్మనిం
దారయుఁ దాను నిస్పృహమనస్కుల నాఁకలిదప్పి లెక్కసే.

వ. అయ్యవసరంబున.

చ. వినఁదగె రంగనాయకుని వేడన కాల విజృంభి కాహళీ
ధ్వని యది యాలకించి పతి దైవత యైతగు కూరనాథు భా

మునిజగదీశ యాకలిని మించెను భక్తులు జాలిమాలి భో
జన మొనరించి తీవని నిశన్ మదిలోనఁ దలంప నయ్యెడన్.

క. తనభక్తురాలి మాటకుఁ । గనికరపడి రంగపతియుఁ గలను మహాపూ
ర్ణుని పాదుస్నానముం గొని । చను మిపు డని చెప్పనతఁడు సమ్మతి మెసఁగన్.

చ. గమగమ శర్కరాజ్యములఁ గ్రాలి నివేదిత మైనపాయసా
న్నముఁ గొని ఛత్రచామర కనచ్ఛు భవాద్యము లొప్ప నప్డు శే
గమ టని కూరవంశవరుఁ గాంచి యొసంగిన రెండు ముద్దలం
డమరఁగఁ గొంచు నవ్విబుధు నంపి యతండు దలంచె నీగతిన్.

క. మున్నఖిలాభీష్టార్థము । లెన్నేనియు నొసఁగి యిప్పు డేమిటికై యీ
యన్నము వెంచియుఁ బంపెడి । నెన్నఁగఁ జిత్ర మని భార్య కిట్లనియెఁ దగన్.

క. ఏమేనియుఁ నీ విపుడో । భామా జింతిలితె యనుడు భార్య వినతయై
తామదిఁ దలఁచినవిధము మ । హా మృదులోక్తుల వచింప నఘునుఁ డలుకన్.

గీ. ఇవ్విధంబున నోయింతి యేల చేసి । తనుచుఁ దాఁ బాయసంపుముద్దనొకటియుపు
డారగించినఁ బతియాజ్ఞ నవ్వెలంది । రెండవది యారగించె సంప్రీతినిగుడ.

వ. ఇట్లారగించి కూరకులేంద్రుఁడు భార్య గర్భముఁదాల్చి శుభకృత్సంవత్సర వైశాఖ మాస పౌర్ణమాసియం దనూరాధాఖ్య నక్షత్రంబున రంగనాథ ప్రసాదంబున శిశువుల నిద్దరంగాంచిన జాతకర్మాది సంస్కారంబులకు రామానుజుండు కర్తయై కూరపతి నిర్భరుండై యూరకుండె నంత.

శా. జాతాశౌచదినంబు లేగ యతిరాజస్వామి యచ్చోటికిం
బ్రీతిన్ వచ్చి వసించి యాశిశువులన్ వీక్షింప నెంబారుతోఁ
జేతోవృత్తి నెఱుంగఁ జేయఁ జని నిస్సీమస్ఫుర ద్రూపరే
ఖాతేజోలసమానులౌ శిశువులం గాంచెంది గోవిందుఁడున్.

క. కరతలములపయి వారిం । గర మరుదుగఁ బవ్వళింపఁగాఁ జేయుచు నె
వ్వరి దృష్టిదోషమున బా । లుర కేతెత వచ్చునో తలుండని ప్రీతిన్.

వ. మంత్రరత్నంబు జపించుచుఁ దెచ్చి రామానుజన కగపరిచినమహానుభావుండతి విస్మితుండై యెంబారున కిట్లనియె.

గీ. మంత్రరత్నసుగంధ మిమ్మంచి శిశువు । లందుఁ దగె నేమిహేతువో యనినదృష్టి
దోషభయమునవ్యయముదానోచకటజ । పించుచుంటిగించె వెంచిగోవిందుఁడపుడు.

క. నావిని యతిపతి వీరల । కీ వఖిలార్థములు దెలుపుమీ యని మణిభూ
షావరము లొసఁగి నిజ య । శ్లోకంబునిచేత బాలకులకుం బ్రీతిన్.

వ. అర్థప్రకారంబునఁ జాతకాంకనంబుఁ జేయించి.

సీ. అంత రామానుజుఁ డచటఁ బరాశరభట్టుఁడన్ పేరొక బొట్టెఁడికిని
వ్యాసభట్ట సమాహ్వయంబు శ్రీరామదేశికనామ మొక బొట్టెఁడికిని నేర్పఁ
నియమించి యామునవినుతద్వితీయ మనోరథపూర్తి నింపారఁ జేసె
నట్టితి గోవిందునకుజుఁ డౌ బాలగోవిందున కొక్కఁడు నందనుండు
పుట్టు టెఱిఁగి మోదమున యతిచంద్రుఁ డ । చ్చటికి నేగి సకలజనులు వినఁగ
నర్భకునకు శ్రీ పరాంకుశ పూర్ణార్య । డనెడి పేరుఁ బెట్టె నతిముదమున.

వ. వైష్ణవసిద్ధాంతంబునకు ముఖ్యప్రవర్తకుం డగు శఠారి పేరిట్ల బాలకునకుఁ బెట్టియా మునమునీంద్రు మూఁడవకోర్కి దీర్చి రామానుజుండు సంతుష్టుండయ్యె నంత.

క. బాలురు త్రిజగన్నుత । శీలురు తేజోవిశేషజితనియత విభా
పాలురు శోచద్దుర్మత । జాలురునై పెరిగి రఖిలజనములు వొగడన్.

మ. కరుణాసింధుఁడు భక్తవత్సలుఁడు రంగస్వామి కూర్మిం బరా
శరభట్టాఖ్యుఁ గుమారుగాఁ గొనిన వాత్సల్యంబునన్ లక్ష్మియు
చ్చియుతన్ మద్రసపాత్రప్రసాదమునఁ బోషించెం గదు న్నిత్యమం
దఱు జూడం దలిదండ్రు లాత్మజపరిత్రాణం బొగిం జేయరే.

*వ. తమకభిమానపుత్రుల దమకన్నుల క్రమోల నాకవాడుంచిన పసిఁడి పళ్ళెరమందలి యాత్మనివేదిత పాయసాన్నం బాయర్భకులుగాంచి జానుకరంబులజరగివచ్చి యా రగింప నలిగి యర్చకులు వారివ్యాలికనిపిన రంగేశుఁడారాత్రి రాజస్వప్నం బున మామకపుత్రుల పాపదవిన్యాళ యర్చకుల్ తర్జించి యడిచి బయటికంపుటచే నీవర్పించు తీవిని నేడు పాపతవయిని బిడ్డఁడాకొన్న దండ్రికింబాధగాదె యనిన రాజానర్చకులం దండించి యనిపె నంత.

గీ. అట్లు పెరుగుచు నొక్కనాఁ డాత్మజన్మ । వాసరోత్సవమున శఠవైరిసూక్తి
పఠన మొనరించుచునుఁ గూరపతినిఁ జూచి । పలికె నిట్లని శీల నబ్బాలకుఁడు.

క. చీఁకటికిం దెజంబున । కేకస్థితి తగదు గాన యుద్గాథల నా
లోకింప నగుత్వబ్బుహా । త్వాకలనం బొకరి కెట్టు లయ్యె ననుటయున్.

ఉ. బాలకు యుక్తి యుక్తమగు ప్రశ్నము కూరకులేంద్రుఁ డింపువం
దేలి గణించి నీవనుపనీతుఁడ వౌటఁ బ్రతిస్ఫుటార్థముల్
గేలికి నైన నిక్క మతిఁగింపఁగఁ గూడ దటంచు దువ్వుచున్
లాలన మొప్పఁ జెప్ప ధనలాభము మానిని కంత కక్కడే.

సీ. అంత సర్వజ్ఞభట్టార్యుం [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. బాలుఁ డిట్లు [illegible]
[illegible]

వ. ఇట్లు యుక్తివంతంబైన సర్వజ్ఞభట్టార్యుండు బాలకునకుఁ [illegible]
రంబున [illegible]
పసంహరించె నంతఁ [illegible]

ఉ. ఉపనయనం బొనర్చి [illegible]
[illegible]
[illegible]
[illegible]

శా. [illegible] తెలుఁగు [illegible]
[illegible]
[illegible]
[illegible]

వ. [illegible]
[illegible] శ్రీపరాశరభట్టార్యుండు [illegible]
[illegible] నామధేయుం డగు [illegible]

మ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

క. [illegible]
[illegible]

వ. [illegible]
[illegible]

పూర్ణసేనసంబంధులు కలయుక్క వైష్ణవ ప్రభుల నివహంబుఁ గూరనాథసమా
ఖ్యుంబుగాఁ బ్రఖ్యాత మహాపూర్ణ పండితోత్తమ సంపన్న సంకల్పము పనియుండు
సంతోషించి శ్రీవిష్ణుచిత్తాంకము రంగపతికిడిన్న భాష్యము కుమారునకుఁ జెల్లించెను
పలుకయు వని విన్నవించెన.

ఉ. నాకుఁ దండ్రి! విటులవం బనిలేదని చేసేసి వా
యాస మిఁకెల నీకని రమాంబుజ వాతఁ బోవఁబంది లీ
లాసమవృత్తి నాకుఁ దన కావృతిఁ జెంకిరి సేయు మంచు న
ల్లాస మెలర్పఁ బుస్తకలతోఁ బమి రంగపతిఁ బొంచు చెప్పన్

గీ. భూతలస్థ భవ మెటఁగ నప్పూర్ణుఁ డెలమి । బొంది కూరకులేందు దూరంపునులతోఁ
నస్తకులఁ జెప్పి చేయించె వస్యజనులు । భాష్యకారాదులెల్ల నా భవ్యునకు.

సీ. అంటటనొక్కనాఁ డఖిలవైష్ణవులును వత్తరిచ్చి కూర్పున్న సమయమునను
యతిపతి పల్కె నే యతుకైత నొక్కదాశరథి దక్కఁగ సమస్తవిదకను
లందుల నపటి యుస్సరమ పుస్తకము త్రిదండి పాదముఁ జేరిరి యుండఁడగ విన్న
వాక్యకీవల నాస్యని రామాయణ మయి వేద ముమ్మడి నల్గునిక్క
మునుకవ త్యాగిముల ద్రవిడోక్తులను శ । ఠారి భేదఁ బ్రస్ఫుటము లయ్యొనమునుటు
వారమాత్మ మెఱఁగింది పరిమళిములు । యతియమునగముల బంత పెం పొసఁగుమిదుఁడు.

మ. నిమతోపట్టినయెపు మప్పుఁ గెకఁదెంతే భూదిపోవాలల
ప్రచురత్ప్రయున వాఁలు గానక ధనుర్దాసాఖ్య నిర్ఘోష మం
మెడుఁ గా న్నప్పిచ్చి యాసం బుద్ధిఁ గని పోటుల్ పెంప్పె సద్భావని
స్ఫుట నిర్మాణుతసుందరిత్వాతుఁడు వారిస్త్రీకిఁ దా వశ్యుఁడై.

ఉ. దాని ముఖాంబుజం బెపుడుఁ దప్పక చూచుచు నందె వంతె న
మ్మానిని యుక్కపాఁడు పని మాధవుఁ డైత్రిదివోత్సవంబు గాం
ఛూనఁగఁ జూడ రంగపురి కొయ్యవఁ బోవఁగ వచ్చి పదీ
యానుపమాన నాట్యమున కాతపఁడ యటుండుఁ గూర్చు చేఁక.

గీ. దుష్టచిని నీడబట్టి తిన్నుఖము నియున । దైన యొడలెల జూడదు నికుంగ
నకరిడెఁ జనిగ యతినాఁడు దప్పి । చిత్తమింటి కమ్మలఁ జేరవలె.

మ. జగతిగ మూఁడుఁ గాత్ర్య కేశము దాస్యం దేవ్యవక మోహాక్షుం
శ్ర్కుఁ గాకంమట గల్పీం బుతుటు కిద్యారిడిం నిక్షేపా
గికఁ దివ్యాప్రశాంధములను సమేధగ వేద్యకం దాస్యమం
పుగఁ గాంచెడి శ్రీమద్యతిపతి భాత్రమకాపిరిన్

ఉ. స్నిగ్ధ తలంగి యిట్లు మరుచెయ్యుల మూఢత నేసుటిని చే
ద్గతి రంగనాథునిరొమ్ము దృఢచిత్తుని చేతువంచు నే
వస్తువదల్పడుఁ డొక్కరుడ వక్రముఁడై తగుమల్లుఁ డిల్ల న
మ్యగ్గతి వాపుఁ బంచి నెల వాతడు వచ్చినఁ జూచి ప్రీతుఁడై.

ఉ. కోపము మాని బుద్ధి గయి గొమ్మ్రాను లెవ్వరు మున్న వేశ్యకుం
జే వడి వీధి దాస్యములు సేయుచు నున్నారె లోకు లందఱున్
నీవవిఁ జూచి హేయపురుషున్ ఫలమేమియు లేదు వత్స యి
య్యాపద యేల నీ కనఁ గృతాంజలియై యతఁ డిట్లనెం దయన్

సీ. హేమాంబ యొసగెడి యిక్కామిని కన్నులు కడుఁగొప్ప లగుటఁ దక్కమలపత్ర
సన్నిభ నేత్రములు ఘానర్చ రఘురాతపమున వాఁడుట కోర్వ కప్పగిది నీవఁ
బట్టితి వొక్కడుప్పటి నింతెగాని వేఱొకటి లేదఁక శిష్యు నుచితరీతి
నియమింపుఁ డని పల్క నీవు చూచినకన్నుఁగవకంటె గొప్పకన్గవను నీకుఁ
గానుపింతు నని పగఁ వానియనుమతిఁ । గాంచి యతనిఁ గొనిచనుఁ గనుగొనెలయు
యతివరేణ్యుఁ డరిగి యత్యుత్తలావణ్య । శాలి యైనరంగశాయిఁ జూప.

ఉ. చేరల మీఱు కన్నులతిసీసుమకోమల దేహమంచిత
స్మేరముఖంబు భూషణవిశేష పింఛ దవర్ష్య రత్న వి
స్ఫారమచుల్ సువర్ణపటహారము గల్గుజగన్నివాసు ల
క్ష్మీరమణుం గనుంగొని దమిం గను మూయక చూచుచుండెడిన్.

వ. మఱియుఁ దనకరంబునఁ బట్టియత్యాదరంబున రామానుజుండిట్లు గొప్పకన్నులవా
రలకును లేవుపరీక్షింపుమనుటయునతండవిచ్ఛిన్నప్రేమసద్భావుఁ డై సేవించుచుండెనంత.

శా. వారస్త్రీవిపులాక్షి గోలు విరతావాప్తాంగ మోహాన్ మహా
క్రూరున్ మల్లని యెల్లవారు తనదేశ్యుల్ సన్నుతింపం గరం
బా రామానుజుఁ డిట్లు రంగపతి భక్తాగ్రేసరుం జేసి యిం
పారన్ వేగఁ బరేశ్ మతంబునకు శిష్యశ్రేణు లగ్గింపఁగన్.

క. యతిపతి యభిమానించిన । కతనం దను రంగభర్త కరుణించుట క
ద్భుతపడి మల్లుండు జగ । త్పతి దాస్యం బేమఱక శుభస్థితి దనరెన్.

వ. ఇట్లతిభక్తిం బరిచర్య సేయుచు నొక్కనాఁడు గురుం డగురామానుజుం జేరి పంచ
సంస్కారంబులు కృపసేయవలయు నని ప్రార్థింప నద్దయావాహగురుం డట్లు గావిం
చెఁ బిళ్ళయురంగవిల్లి దాసరి యనిపేరిడి ద్రవిడభాష్యం దనయదాస్యభావమ్ముననం
ప్రసిద్ధుండై యతిం డుండె నంత.

క. పాన్నాచ్చి యవ్విధము విని । గ్రన్ననఁ జని గురుపదముల రహిఁ బడి శిష్య
త్వోన్నతిఁ గని గుణపువ । మిన్నక మల్లుఁడునుదాను మెలఁగె న్నియతిన్.

వ. ఇట్లు జ్ఞానభక్తి వైరాగ్యంబుల నసమానంబును సకలదుర్విషయ విస్పృహంబునునై యమ్మహితుఁ డఖిలజనంబులుఁ గొనియాడ విలసిల్లె నంత.

చ. ఒకతఱి రంగనాయకు మహోత్సవ శాంతిదినంబునం దపా
క్షికుఁడు గురుండు దాశరథితోఁ దన కూఁతుఁగఁ బట్టి తీర్థవా
టికిఁ జని నీరమాడియుఁ దురీయకులుం డగు వల్లుచెయ్యి బ
ట్టుకు మరలీమ కేగినఁ గనుం గని విస్మయ మొంది రందఱున్.

ఉ. స్నాన మొనర్చి శూద్రకులజాతుని నంటుట గూడ దంచు లో
లో నవు డంచుఁ గొంచ ఱితరుల్ బహుభంగులఁ బల్కఁ గుంది యి
మ్మానిసి నేల యంటె ఇది మాకుఁ గనుం దెలవంపు లయ్యె రా
మానుజ యంచు సన్నిధిమహాత్ములు పల్కిన నాలసింపుచున్.

సీ. యతిపతిపల్కె విద్యాధనకుల మదరితుఁడు పక్షితుఁడు ధనుర్దాసుఁ డమ్మ
హాత్ముని కేలు నే నంటుట పోలదే యనుటయు నుభయవేదాంత భావ
విమలగజన్మలు మన వారుఁ దుర్మదుఁ డల్పుఁ డౌ మల్లుతో నైనసములు
గాఁజాల రైరని కమువాక్క గుజగుజ లాడుశిష్యులతలఁ పాకలించి
వేగ విడ గట్ట వారిరవేసివట్టి । చేలములచే రెను పెడల్పు చీరికల న
పృశ్యగతి వర్థరాత్రిని దెచ్చుటకు యు । తీంద్రుఁ డొకశిష్యుఁబనిచె దానికతమున.

వ. అతండు రహస్యప్రకారంబునఁ దద్వస్త్రాంచలఖండంబుల సంగ్రహించె నంత.

ఉ. వేగిన లేచి యొండొరులఁ బిల్చుచు స్నానమొనర్చి శుద్ధులై
యేగుచు శుద్ధవస్త్రముల నెల్లఁ గనుంగొని యంచులంతలో
నాగతిఁ జింపఁగాఁ బడుట కచ్చెరువొంది పరస్పరంబు వా
రాగక నుగ్రులై కలహమాడి రటన్ బహువంపుమాటలన్.

వ. అయ్యవసరంబున ననుష్ఠానంబు దీర్చుచు.

చ. చిఱునగ వొప్ప నగ్రజుఁడు చిన్నతఁ బోకుఁడు పెద్దలైన మీ
రరయక గుప్తకీలకులరై యిటు లివ్విధరాని మాటలాం
డౌర లనఁగూడ దంచుఁ బ్రియ మొప్పఁగ వారల నూఱడించి క్ర
మ్మఱ నొకనాఁటిరాత్రి యమి మల్లుఁడుఁ దాను ముచ్చటింపుచున్.

గీ. వస్త్రశకలములకు నగచువారల నేక । తముగఁ బిలిచి మీరు తపయ కరిగి
మల్లుభార్యయింటి మంచిసొమ్ములు దొంగి । లించి తెండటంచుఁ బంచె గురుఁడు.

చ. పట్టిచిన వార లగ్గురునిపంక్తిన మ్మునియిల్లు సొచ్చి పా
న్పునఁ గదు వామభాగమునఁ బొందరి సిద్ధరెపోవుస్వాధ్వి సిం
గని తడివైప్రు సొమ్ములు తగం హరియించిన మేలుకాంచి యు
వ్వనిత కనుంగొనెన్ వెవరి వైష్ణవులం గనువిచ్చి యత్తఱిన్.

గీ. చూచి ధవళోర్ధ్వపుండ్ర భాసురలలాటు | లగుట వైష్ణవు లను మదిఁ దలంచి తొంది
యెడమభాగముసొమ్ము లేర్పడఁగ వారు | గొనఁగఁ గుడిపక్క కొత్తిగిలె నులకాంగి.

వ. ఇట్లు హేమాంబ నిద్రావశంబునం బోలె నొత్తిగిలుట మేల్కనుటగా నిరూపించి పలాయితులై వారలు మఱలివచ్చి రహస్యప్రకారంబున రామానుజునకుఁ దాము తెచ్చినభూషణంబు లొసంగ నప్పరమపురుష్యుం డప్పుడు ధనుర్దాసుం బ్రియవచన పూర్వకంబుగా గృహంబున కనిపి యతం డెఱుంగకుండ నందుఁ గొందఱ సద్భక్తుల కపహృత భూషణంబుల నొసంగి పాసంగెడి వార్త తెలిసిగి రమ్మని నియమించిన నట్టిరిగి వైష్ణవులు ప్రచ్ఛన్నంబుగాఁ దస్కరాపహరణంబున సిరిచి ఱింతకమున్న మఱ్ఱింటు గృహంబు సొచ్చువవసరంబున

ఉ. తానటమేలుకాంచుటను దాయకవైష్ణవు లెల్లఁ జాలినన్
మేను చమర్చ లేచి యట మున్నక యుండిన వారె సొమ్ములె
ల్లైన గ్రహింతు రొత్తిగిలు టప్పుడు తప్పని చింతసేయున
మ్మానిని ధర్మరాశగవి మన్ననమీఱఁ గడుం జవంబునన్.

గీ. కాళ్ళుగడుగ నుదకకలశము చేఁగొని | యెదురుగాఁగఁ జన్నంగనికి వా
రొక్కవైపుసొమ్ము లొప్పఁ జెప్పితి కట్టు | చెల్ల దిదటు వనమదమ్ము ఁడనిగ.

వ. తద్వృత్తాంతం బంతయు నామూలాగ్రక్రమంబుగాఁ బోనాచ్చినాలకరిని వెంపియుసట్లునగు.

శా. స్వాతంత్ర్యంబున నీవు నొత్తిగిలుటన్ వారిట్లవేం చేసి ర
క్షీతన్ సత్వర తంత్రవై దగిన వారే సొమ్ము లెల్లెనఁ జే
ఛేత స్నెయ్యున సంగ్రహింతు రిట నీచే వైష్ణవానర్థ ధా
పాతల్పాద్యుఁడ నైతి నేమనుదు నెంతన్ నిన్ను ఖేదంబునన్.

క. పరతంత్రు లాపదలఁ బొం | దరు వేగ స్వతంత్రు లెపుడు నానాఃఫ దు
స్తర దుఃఖంబులఁ జెందెద | రెఱిఁగియు నీవిట్లు చేసి తేమిటికి ముదున్.

క. నా దుఃఖింపుచుఁ జేతులఁ | జరణంబులఁ గనఁగఁ గొని ప్రశస్త పథ స్థితిన్
గురవే నమో నమో యని | తరుణియుఁ దాఁ బ్రవ్యక్తించెఁ దగ మ్రొక్కిందున్.

గీ. అనటఁ గొంతఱు వైష్ణవు లరుగుదెంచి | సంపతులపల్కు లన్నియుఁ జప్పకయ్యా
తీర్థముకుఁ జెప్ప నమ్మహా మొదఁగ నద్రు | వంతు వారల కిట్లని నెంచు జేము.

సీ. బట్టచీరలకై తిట్టులాడితివి మా రమ్మల్లఁ దతనిభార్య యనుచుఁ జేసి
నున్న సామ్ముల విరిగి లాగఁ గొంచు బోయితిరని చాలఁ గంతులు రకట [illegible]
[illegible] లనేక వైఖరి నిశ్చల పారతంత్ర్యమునఁ జొప్పడెదు మఱిఁ
[illegible] వినకంటె నేవియు నవక దృఢజ్ఞాను లగుచు నుండంగ వలదె
యునిన వారలప్పు డదియుంతయు [illegible] । తలలు వంచి తప్పెఁ దప్పెఁ [illegible]
[illegible] మనుచు [illegible] కూరక । యుండి నిద్దురించి రొప్పదక్క.

వ. అమఱునాఁడు.

చ. తనకను వైరాల మందిమ్మదు తల్లము వేంకటించి వచ్చు స
[illegible] వైష్ణవోత్తముల [illegible] [illegible] దటంచు [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] మోదము [illegible]
[illegible] [illegible] మల్లిగని తల్లువడంపు [illegible].

క. [illegible] [illegible] । [illegible] [illegible] నిలచెఁ బ్రియశ్రియ దా
[illegible] [illegible] । [illegible] [illegible] జ్ఞనము గలవాఁడై.

గీ. [illegible] [illegible] [illegible] [illegible] । [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] । [illegible] [illegible] [illegible].

వ. [illegible] [illegible] [illegible] [illegible] నిర్వికారాంతరంగు
[illegible] [illegible] కైంకర్యంబు సేయుచుండెడి వమ్మహానుభావు
[illegible] [illegible] [illegible] [illegible] సేయుచుండె నంత
[illegible]. (తిరునామము 3)

క. [illegible] వైష్ణవఘను [illegible] । [illegible] [illegible] [illegible] విన మా
[illegible] [illegible] । [illegible] [illegible] [illegible] [illegible].

చ. [illegible] గొప్ప [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ముదిచియుఁ గాదిదారమునఁ ద్రోవు [illegible] దిసెతఁ గాంచి [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సర్వమా
[illegible] [illegible] [illegible] [illegible] వారలున్.

ఉ. వకి యతిరాజుఁ జేరి యటమ్మల్లని భార్యయుఁ జెప్పలేదు నా
[illegible] [illegible] [illegible] [illegible] యంతఁ [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] వైష్ణవు [illegible] సద్దయున్
[illegible] [illegible] [illegible] మనుం [illegible] [illegible] [illegible].

క. [illegible] [illegible] [illegible] । [illegible] [illegible] [illegible]

ఘోరబడి తలుపులు మూసి యి । తర మేమియు లేదటంచుఁ దగఁ దెలిపెనట్లే.

సీ. ఓకనాఁడు యతిభర్త యొకమూఁగఁ దోడ్కొని యొకయింటిలోపలి కొయ్యనరిగి
తలుపు మూసెంచి యాత్మశరీర మెఱచేతఁ దరచి చూపించిన సరవివశుఁడు
తనను రక్షకునిఁగ సద్విగ్రహంబుఁ భావించె నప్పుడు మూగవిభుఁడు దాని
నరసి కవాటరంధ్రాంతరంబులఁ జూచి మూఁగనై పుట్టకపోతి నకట
యట్లు బుట్టిన యాతనిఁ గావరించి । యిట్టు విశిష్టాగములు కృపనెఱుఁగఁ జేయు
సత్కులంబునఁ బుట్టి శాస్త్రములు చదివి । నట్టి నాకిది దొరకొన దనుమనసె.

వ. మఱియు నొక్కనాఁడు.

మ. స్థిరబుద్ధిస్థితి నొక్కయింటఁ దగుగోష్ఠిప్రాజ్ఞ రామానుజా
దరయుం గద్దాని విూద లోఁ దలఁచు కార్యం బెద్ది నాకిప్డు చే
గిర వాక్రుమ్మఁ దటస్థ నాకెఁడిటు పల్కెన్ మూగు నాచార్యుఁ
దర మా పీఁఠమును నాదు మూర్ధ్నఁ గనుచున్ భావింతు నంచున్ గృపన్.

చ. అనుటయు నిద్దఱెట్టియును నప్పరమార్థము నొల్లఁ బుద్ధి ధీ
జనులకు నగ్గురుం డెఱుఁగఁ జాట నశేషశరీరు లార్త్మని
ష్ఠ సులభంబుగాఁ గొని ప్రపత్తి సద్గురుభక్తి ముక్తులై
చనిరి త్రిపాద్విభూతి కతశాంత నిరంకుశ వైభవంబునన్.

మ. వరబుద్ధిం దగుపట్టి కంతయు గృహావ్యాపార మప్పించి ని
ర్భరుఁడై యుండెడి తండ్రిపోలిక గురున్ రంగేశుఁ డొప్పించి యా
శ్రితుఁ డంతంతకు మంత్రరత్న మనుదివ్య ద్రవ్యదానంబు లం
దఱకిం జేసెను వారవన్యగతచింతల్ ముక్తి ప్రాపింపఁగన్.

క. యతిపతికి నియత చతుస్స । ప్తతి పీఠస్థులును శిష్యతద్విశ్యముఖ
స్థితి నానాదేశస్థుల । గతికృప గురుభక్తి ముఖ్య మని చాటుటయున్.

క. రామానుజాఖ్యమంత్రముఁ । బ్రేమ నెఱిఁగి యొల్లనాడు శ్రీశుఁడు పరం
ధామమున నుండుగసాగి । సామాన్యమె యతివరేణ్యు శాసన మహహా.

సీ. యతిపతిశాసన మఖిలకోశముల నిప్పగిది వర్ధిల్లుచుఁ దగుట నిప్పు
డని సర్వవిన్న విష్ణుమతం బొకడిపల్క ప్రకటిత మయ్యెఁ బరంబుఁ దలఁచి
వేదోక్తకర్మముల్ విష్ణుకైంకర్య రూపంబుగఁ జేయుచు భాష్యకారుఁ
దలఁచుచు నిరతము ద్రావిడగాథలు చదువుచు బహువిధాసంఖ్య నరక
వాసు లనుకంపఁ జేకొని తమిలోజ । సర్వవర్ణంబులందు నసంఖ్యాకులు
పురుషులు యతిసంబంధమునను విష్ణు । పదముఁ జేరుచు నుండిరాపదలఁ గడచి.

గీ. ఘనకులంబునందుఁ జనియించె వైష్ణవుఁ । డెంచ మనల నిఁక తరింపఁ జేయు
ననుచుఁ జిత్రపితామహాదు లాడుదురు పై । ననుటఁదలఁపఁ జక్కనయ్యె నప్పుడు.

క. సకలాంతరాత్మ సర్వా । ధిక సుమహాభక్త జనవిధేయ రమారం
జక నిగమాభిష్టుతర । క్షక వైష్ణవచిత్త పద్మసదన ముకుందా.

ఉపేంద్రవజ్రము. జగన్నివాసా సమచర్య సర్వ
త్రగా విధీశాది నుతాతమఃపా
రగా గరుత్మద్రథరాజ శేషో
రగేశశయ్యా నితరాంశయానా.

గద్యము. ఇది శ్రీ మద్వాధూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య
కృపాపాత్రాత్రేయసగోత్రి పంగిపురి సీతారామ
విరచితంబైన యాచార్య రత్నహారంబున
రామానుజప్రభయందు ద్వితీయ
తరంగము.

ఆచార్యరత్నహారము.

రామానుజప్రభ.—తృతీయతరంగము.

క. శ్రీమన్నారాయణ, కరు । ణామృతవారాశి, వైష్ణవారాధిత, ని
స్సీమప్రభావ, భక్త । క్షేమంకర, నిఖిలసేవ్య, కేశవ, దేవా.

వ. అవధరింపుము.

చ. తిరుమలయందు మంచిదొక తీర్థము పాపవినాశనంబనం
బరఁగెడుఁ దానినుండి కడుభక్తిని దీర్థపుటింటి నిత్యముం
తిరుమలనంబియే దనకుఁ దెచ్చుట కష్టముగాఁదలంచి శ్రీ
హరి యొకవింత సేసె నొకయామడ పట్టుట రాకపోకలన్.

ఉ. వేఁటకుఁబోయి రాచసుతువేషము బూని మృగంబుకూటువన్
దాఁటి నిశాతబాణహతిఁ దాప్పుచు మిక్కిలిసొమ్మసిల్లి యా
పూఁటకు విశ్రమించి తరుమూలమునం దలనిండు కుంభమున్
మాఁటుక మంత్రరత్నమును బల్కుచు వచ్చెడు పూర్ణు గాయుచున్.

క. అలసి దగగొంటి తాతా । జల మిమ్మని వేఁడ స్వామిస్నానంబునకై
జల మియ్యదివ్యజన ద । న్యుల కని చనుమండ వెంట నోపిక చనుచున్.

గీ. వేఁడి బహుభంగులను వేఁడి వేఁడిఁ వేఁడి । పూర్ణుఁ డియ్యకొనమిఁ బోనిపోనియానము
వెనుకఁ జప్పుడు సేయక చనుచు వింట । శరముసంధించి బిందెకుఁ దూఱనొనర్చె.

ఉ. అంజలిపట్టి తజ్జలము లానిరి గ్రోలుకొలంది బిందెలో
నం జలమేగి చుల్కనయినం గడు నబ్రము కెంది వెన్కకై
పుం జనుబాలుఁ గాంచి తొలుపుచ్చితె యియ్యపచార మేటికై
యంజనశైల నాధుఁడెడ నక్కట చేసితివయ్య బాలకా.

ఉ. ఆమడదూరమేగి జల మయ్యెడనించి ధరించి తెంచి యీ
యామడ వోవునప్పటికి నక్కట కాలము మించి పోవదే
స్వామికి దీర్ఘమాసుకొనఁ జక్కనిక్కార్య మొనర్చినాఁడవే
యామము దాఁటె ప్రొద్దునిక నయ్యెడ కెప్పుడువోయి వచ్చెదన్.

*వ. అని విచారించు శ్రీశైలపూర్ణునకు బాలస్వరూపుండగు శ్రీ వేంకటేశ్వరుం
డిట్లనియె.

*సీ. దగఁగాని యెల్లోర్పెల్లితిని తప్పయినన్ క్షమియించి తాత నా
దెగడకు దాఁపునందుఁ గనఁబించెద నీరము రమ్మటంచుఁ దె
చ్చ్చగమున నూఱు చెమ్మటలు నంటెఁ జూచిన నాతఁ డాపుటం
బోగి నటువట్టి రొంతికను బొట్టులు బొట్టులుగార నిట్లనెన్.

*ఉ. ఎన్నఁడు నింజ చేప్పు ఘట మీ సలిలంబటు బొట్లు బొట్లు గా
ర్చెన్నఁ దివాలిమాట లిట హూధిగ నమ్మక మంకు చేష్టలన్
వెన్నని గలిసేతఁ దగవే తిరుమంజనకాల మధ్యమో
నన్ను నికేమి సేతు వని హా రెకు నొచ్చుకొనంగ బాలుఁడున్.

*గీ. పుస్సుమోమున జేటునవ్వు మొలకలెత్త | తాత బాలకుపై దయవలపవలయు
గాకయలుగవచ్చునెయనుగ్రహము విడచి | చూడుమిన్నియు దెస్సూలిచ్చెయుదక సనుమ.

*చ. తగిగాని మాపునంపలరు ధన్యవ నాఁడి శరంబుమూన్పుపై
గుఱికొని కర్ణచుంబనము గూడిచి ఝుంకృతి సేసి వీకనై
నణిముఖి నేము బూయిధగ మస్త బలిష్ఠము నిష్ఠురంబునై
కలికి తాఁటివోయి శిలతటంబున నిగ్గర వెంటుపుట్టెన్.

*గీ. తాత యాతాళగంగ యీ ధారజలము | వీని నిత్యమ్ము మాకిఁక దివ్యతీర్థ
నతఁడు చూడ దిరోహితుఁడయిన మదిని | వేంకటేశ్వరుగా నమ్మి విశ్వసించె.

*క. అతనికి నాఁడు నా బాల్యుని | పితామహ పితామహుండని పేర్కుప్రసిద్ధిం
బతని కులస్థు నిపటికి ప్రసిద్ధిన మొసఁగుదురు వారికి రహి తత్పలములన్.

*వ. అంత నొకనాఁడు.

*సీ. పరిమ తపోపమానమున భాసిలు గోష్ఠిని ప్రెంకి సంయమీ
శ్వరుగని సాత్త్వికుండొకఁడు వైష్ణవ లక్షణ మాన తిమ్మనన్
దిరుమల నంటిఁ గాంచినను చెల్వెదుఁ బొమ్మన నంజనాద్రి సం
బరమునఁ జేరి నలిబిగని వైష్ణవ లక్షణ మానతిమ్మనెన్.

*చ. పలుకుల నాదరింపు మను భాగవతుం దన మందిరంబునం
దలయక నుండఁ జేసి వారియాగ మొనర్చి కరంబు బ్రాహ్మణా
దుల నముపం క్తి భక్తిమిడి తోయము వ్రాత నియ్యాపోశన
మ్మిడి నతఁ డారగింపఁ గని మెచ్చి ప్రహృష్టుఁడై చనెన్.

*గీ. అంత సద్వ్యాపకుల పంక్తి నాముదిన | మిడిన వరిశయమున పార్శ్వపడకతినిరో
బ్రహ్మవేత్తల పంక్తి మాన్పదిన మొంగి | యారగించెను నంబియు వరనిపజ్ఞ.

*క. పరమసాత్త్వికమునక | బ్బురపడు పూర్ణార్య వేడబో నెంచియనుక్
సరిమిని సైంధవఘనబక | చరణా యుధరీతి నుండఁ జను నీ పగిదిన్.

*చ. అనఁ గడు సందియంపడుచు నార్య వసింగొని రంగధామమున్
జొని యతిచంద్ర నీపలుకు చొప్పున శ్రీ వృషశైల పూర్ణ వేఁ
డిశ నతఁ డేమి యుం దెలుపఁడే యనికుందిన నచ్చటేమి చే
సెనొ యవిదెల్పమంచు నవి చెప్పిన నయ్యతి బల్కె నొయ్యనన్.

*సీ. వరకృపా రస పూర్ణ వాఙ్మనఃకాయుఁడై సైంధవ మట్లుండు సాత్త్వికుండు
ఒకదివ్య దేశమందుండి యుజ్జీవించు సరసిని బకమట్లు సజ్జనుండు.
పారతమార్థిక సంగ్రహం బొనరించుఁ జరణాయుధమునట్లు సత్త్వముండు
దురభిమానాత్యంత దూరస్థితిని జెందు వసుధ నీ పోలికవైష్ణవుండు
ఐయన శ్రీ శైలపూర్ణభావంబు లివియ | యీయముదారార్థములనెల్ల దెలుగనగుర
టంచు శిష్యసంఘంబున కానతిచ్చె | సంయమీశ్వరుఁ డందఱు సంతసింప.

*వ. మఱియొక దినంబున.

*క. శ్రీరంగనాయకోత్సవ | ప్రారంభమునందు మందిరాంగణభూమిం
గూరేశుఁడు సమ్మార్జన | మారంభము సేసె జలము లటఁ జల్లు తఱిన్.

*సీ. చలువ మడుంగు దువ్వలువలు ధరియించి బిల్లగోచి సొగసు మీఱఁ దీర్చి
స్ఫుటముగా ధవళోర్ధ్వపుండ్రము ల్రచియించి నీలకుండలములు నీటుదీర్చి
మల్లెపూసరములు పిల్లసిగం జుట్టి చలువచందనము జొబ్బిలంగ నలఁది
తనవల్లెవాటు కాటిని తిరుముడిగట్టి తుణి బాహుమూలంబు తొరఁగ వెలది
వైష్ణవకుమారుఁ డొక్కఁడా మార్గవీథి | నరుగుచుండఁగ నతనిపై ననిలగతిని
నీటిబిందులు చిందినఁ గూరపతిని | పరుషములు పల్కి యలుకపై తరలిచనిరి.

*తే. భాగవతాపచార నిరుపంబునఁ గూరిత నాచు దీనతన్
రోగనిపీడితుండయి గురుం భజియింపఁ గూరనాథుడుం
బాఁగఁగ వైష్ణవుండు దివసంబులకున్ యమఁజేర ధర్మరా
జేగురు మాడుదూత లిటు లేమఱుపాటున దెప్పి రంచనెన్.

*ఉ. ఆవ్వరు వైష్ణవుం[illegible] కప్ప డతిత్వర వచ్చునంతలోఁ
దన.శమ దగ్ధఘాట గని దగ్గఱ. [illegible]

గాని పరికించి దేవళము చూచుచు నేచి జలంబు ఘోత్రయుగ్మ,
గొనక త్యజించి సంయమియు గూరపతి ప్రముఖాళి గొల్వఁగన్.

క. అరుదేరఁ గూరనాథుని । చరణాబ్జములందు వ్రాలి చనక వసింపన్
మరలించుక చనియును దన । చరణంబులు పీడికున్న సందియపడు మున్.

క. అతివిస్మయమున వాతఁడు । యతిపతి సిదియే మటన్న నపరాధము నో
ర్చితి మని ముమ్మారిప నీ । పతగము మిసుమిసుచు నమిట వడినరిగెనటోన్

వ. తోడన పక్షిరూపంబు బాసి దివ్యసుందర విగ్రహుండై దేదీప్యమాన విమానంబున మింట నిలిచి కూరనాథా యీపంటు విశ్వసుండగు రామానుజుండు నాదురవస్థం దెలిసికొనె. వీరి యుడు ఘోరాపచారి వెంబడించి నరిగంబు జేంచిన యుమ్ముడు నన్ను గూర్చి నీవు పరమభాగవతోత్తమునియెడ నపచారివయితివి గాన నిద శ్రీహరి సహింపఁడు. తిర్యగ్జంతువు వై కుటుంబ క్లేశమ్ము గాన నీవతని శరణొందుమని బుచ్చిన మరలి వచ్చి మిమ్ము శరణంబు వేడి యపచారనివృత్తి గాంచి పరమపదంబున కేగుచుంటి నని మాత్రకుం జనెను. (కావున శాస్త్రనిషిద్ధంబు భాగవతాపచారంబొనరింప వలదు.) వ. మఱియొక దినంబున.

శా. శ్రీరంగామృత సత్ప్రవాహ మనఁ దని సింగాంచి సంగీత
స్వారస్యంబు నతిక్రమించి ఘనవేదార్థాది వోలాడి వి
స్తార శ్రీల మదాన్వితుండయి కలౌఘప్రాప్త పీఠామృతం
గానాంబుల గీతముల్ చెలఁగ నూయాయాఁగ భూదేవుఁడున్.

గీ. ఒక్కదినమున లక్ష్మణయోగిచంద్రుఁ । డమ్మహాపీఠ నడుగుచు నరిగెఁగాని
తివిరి యీపటువేదికు సాత్త్వికుని జేయు । మనుచు బంపెను కూరేశమునివరేణ్యుఁడు.

క. వినిగురువానతి వెలకి । తనిఁ దమి భవసంధ్యమదాన్వితు ననుగ నే
నానతిం పవ నని ప్రశ్నించెడి । జనుచుండెను నిత్య మద్విజనిలయమునకున్.

సీ. భూతిగూఢింతి నహిమ్నంబోలె స్వరూపముఁ దెలుపక మాటిఁటఁ దక్కగిమన్న
గానైకలోలుఁడై కరము నేకించు వాద్విజుని వీక్షించి యాదట్నమూర్తి
తనకు గ్రీష్మ బెల్లుప్పఁ దలఁచి పతాకాదివస్త్రావహిద్దాంబులను మహత్వ
కాండక్రియలందుఁ గాలమానములందు స్వరకల్పనలను మూర్ఛనములందుఁ
జాలశంకింప వినివా [illegible] । నుత్తరముఁ జెప్పఁజాలకయుండె. ప్రశ్నింప
సన్నుతింపఁగ మిగుల నాసక్తిఁ జిత్తుఁడు । ధరణిలో వాదమునను భ్రోత్రియుఁడు.

గీ. ఓయతీశ్వర తప్పదని శాస్త్రపూర్వకుండ । ధారణములను బ్రహ్మకుఁ దగని పగుణ
గానిరూపణమ్మును మీరలాని జేతు । రదియుఁ జెల్పెఁడు. మకు పేరార్ధసదతి.

వ. నాపుకు కూరసాధుం డిట్లనియె.

శ్రుతి॥ పవిత్రం తే వితతం బ్రాహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వతః
అతప్తతనూర్నతదామో అశ్నుతే శ్రుతాస ఇద్వహంతస్తత్సమాశత॥
దేవసాయే వినూతేన బాహునా సుదర్శనేన
ప్రయాతమానవో లోకో సృష్టిం వితన్వతి బ్రాహ్మణాః స్వర్యన్వహాన్ని।
అగ్నినా తైతప్తం ద్విభుజే ధారయ న్నూర్ధ్వపుండ్ర మాలిఖేత్।
న్యాత్మస్వికేశం భవతి వపునరాగ మనమేతి
బ్రహ్మణస్సాయుజ్యగ్ం సలోకతా మాప్నోతి॥

ఘోషురాసాక్షానంబుగా నాలకింపుము. శ్రుతంవలన జననసముద్రంబు దాటఁ గోరువారు లోవిష్ణు పవిత్రంబు లగుశంఖచక్రంబులు బాహుమూలంబుల ధరియింతురు. మిగిలినవా రంగంబులఁ దానకపురాణలింగంబుల నర్చింతురనియును, సామశ్రుతి వలనఁ

శ్రుతి॥ పవిత్ర మిత్యగ్ని॥ అగ్నిర్దైవ సహస్రారః॥ సహస్రారో నేమిః
నేమినాలప్తతనుః బ్రాహ్మణస్సాయుజ్యగ్ం సాలోక్యమాప్నోతి॥

చక్రతిప్తశరీరులు పరబ్రహ్మసాయుజ్యంబును సలోకత్వంబును బొందుదురనియును అథర్వశ్రుతివలనఁ

శ్రుతి॥ చక్రం బిభర్తి వపుషాభితప్తం బలం దేవానామమితస్య విష్ణోః।
స ఏతి నాకం దురితా వినూయ ప్రయాంతి యద్వ్యతయో వీతరాగాః
విష్ణుర్యాను విక్రమస్య చిహ్నైరంకితా లోకే సుభగా భవామః
విష్ణోస్తత్ పరమం పదం యే గచ్ఛంతి లాంఛితాః
చక్రతాపాయా గ్నౌ ప్రతిష్ఠ్య బ్రాహ్మణస్య దక్షిణే బాహావ్ధారయేత్।
శంఖము పవిత్రం। యంపాంచ జన్యమాదాయా గ్నౌ ప్రతేష్ప
బ్రాహ్మణ స్యోత్తర బాహౌ ధారయేత్।

చక్రాదిలాంఛితాంగులు లోకంబుల శుభగులై విష్ణుపరమపదంబుఁ బొందుదురనియును,

శ్రుతి॥ నిశక్షేపసువర్ణ మభిద్యమానం మర్త్య బాహుమదధత్స్వదర్శనం
విష్ణోరిదం భూరిత దభూరితేజః ప్రపశ్యతి దివానక్తం భయస్తజహాసః
బాహుబుచే ప్రుష్కలసంహితా యాం ప్రతే విష్ణోరబ్జ చక్రే పవిత్రే జనాన్మంబోధిం
తర్తవేదక్షణే వ్రామూలే బాహోర్దధతే న్యేపురాణలింగా న్యగేతావకాన్యర్షయంతి॥

ఇత్యాదిశ్రుతివాక్యంబువలన సుదర్శనంబు బాహుమూలంబున ధరించవలెనియు

శ్లో॥ వినాయజ్ఞో పవీతేన వినాచక్రస్య ధారణాత్
వినాన్యమేన వైష్ణపశ్చండాలస్య మవాప్నుయాత్॥

శ్రుత్యాది పారాశర సంహితవలన యజ్ఞోపవీతం బెట్లు బ్రాహ్మణులకు విశేషించి శంఖ చక్రంబులు ధరించకున్న ఫలంబాలత్వ మొందుననియు.

శ్లో॥ బ్రాహ్మణైః క్షత్రియై ర్వైశ్యైః శూద్రైశ్చ కృతలక్షణైః
అర్చనీయశ్చ వై శ్చ నిత్యముద్దిశ్య కర్మసు॥

అని మహాభారతమందు భీష్మపర్వంబు వలన బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు చక్రాంకితులై తమతమ కర్మంబులు విడిచినను వారలచేత జగదీశ్వరుండ ర్చనీయుండును వందనీయుం డనియును;

శ్లో॥ అష్టాక్షర విదస్సర్వే తప్తచక్రాంకితాస్తథా
సేవకా వాసుదేవస్యత దైవ నటవర్తకాః
అన్యేచవైష్ణవాస్తత్రసర్వే చక్రేణ లాంఛితాః

అనులింగ పురాణంబువలన తప్త చక్రాంకితు లష్టాక్షరీవిదులు నగు వైష్ణవు లందఱు వాసుదేవ సేవకులనియును,

శ్లో॥ యేషాం చక్రాంకితం గాత్రం శూద్రేష్వపి చదృశ్యతే
తేనైస్సర్గస్య సేత్రానో బ్రాహ్మణా భువి దుర్లభాః॥

అను నారదీయ పురాణంబు వలనఁ జక్రాంకిత శరీరులగు శూద్రులును జక్రాంకితవిహీనులు బ్రాహ్మణులను దుర్లభం బగుపదంబు బొందుదు రనియును,

శ్లో॥ అనగ్నిధారిణో విప్రాఃసర్వ కర్మ సుగర్హితాః
అవైష్ణవత్వ మాపన్నా నరకం యాంతి నిశ్చయమ్॥
చక్రచిహ్నాది రహితంబ్రాహ్మణం కలుషాన్వితం।
అవైష్ణవంతు తందూరాత్త్యజ పాక మువసంత్యజేత్॥

అనుహారీతస్మృతివలనఁ జక్రాంకితులు గాక వైష్ణవత్వము నొందనివారు సర్వకర్మగర్హితులై నరకప్రాప్తి నొందుదురు చక్రచిహ్నంబులు లేని కలుషాన్వితుఁ బ్రాహ్మణుని దూరంబుగాఁ బరిత్యజింప వలయు ననియు,

శ్లో॥ సర్వాపాప్తర్శ నాద్దానాద్య జనాద్వందనాదపి
చక్రాంకితస్య విప్రస్య విష్ణుసాయుజ్య మాప్నుయాత్॥
తథైవచక్ర హీనస్య పూజనా ద్వందనాదపి
వైష్ణవో నిరయం యాతి యావదా భూతసంప్లవమ్॥
అచక్రధారిణో విప్ర శ్రుతిస్మృతి సమన్వితః
శ్వశేచ్ఛం డాల భాండస్థం తద్ఘృత మమృతంయథా॥

[illegible]

అని [illegible] చక్రాంకితుం డగు విష్ణుని వద్దంది వానితో సల్లాపంబు సల్పుటచే విష్ణుసాయుజ్యంబు గాంచు. వైష్ణవుండు చక్రహీనుఁ డై యుండిన నమస్కరించినఁ బ్రత్యవాయంబగు [illegible] బడియుండు. శ్రుతిస్మృతి సమన్వితుండై చక్రాంకధరహితుండగు వానిచేఁ [illegible] చేయఁబడు కర్మంబులు నిష్ఫలంబులు గావలయునని యు,

శ్లో॥ శ్రీకృష్ణ చక్రాంక విహీనగాత్రం శ్మశానతుల్యం ప్రవదంతి సంతః।
దృష్ట్వా నరస్తం నృపతేన వాపాస్నాత్వా సమర్చ్యేద్ధరి మంగళాత్మకమ్॥
చక్రచిహ్నవిహీనంతు యశ్శ్రాద్ధే భోజయిష్యతి
వృథాంభవతి తచ్ఛ్రాద్ధం నిరాశాః పితరోగతాః॥

అను హారీత యోక్త ప్రకారంబు వలన శంఖచక్రాది చిహ్నంబులు లేని శరీరము శ్మశానతుల్యం బగుటచే నట్టివారిఁ జూచిన స్త్రీపురుషులు సచేల స్నానమాచరింపవలయు, శ్రాద్ధకర్మయందు చక్రాది చిహ్నంబులు లేని విప్రుని భుజియింపఁ జేసిన యా శ్రాద్ధంబు వ్యర్థంబు. నిరాశచే పితృదేవతలేగుదురనియును,

శ్లో॥ అచక్రధారిణం విప్రం యశ్శ్రాద్ధే భోజయిష్యతి
రేతోమూత్ర పురీషాణి పితృభ్యస్స ప్రయచ్ఛతి
తస్మాత్సర్వప్రయత్నేన తప్తం వైష్ణవ యోగ్యతః
ఇత్యాది శ్రుతిభిః ప్రోక్తం విష్ణోశ్చక్రస్య ధారణం
తస్మాచ్చక్రాది సంస్కారః కర్తవ్యో విప్రసత్తమ
చక్రలాంఛనహీనేన కృతం కర్మచ నిష్ఫలం
ఆచార్యోపిధ వక్యాణ్యా చక్రప్రుంగ్రావ [illegible]
పురతోగ్నిం ప్రతిష్ఠాప్య స్వగృహోక్త విధానతః॥

అను హారీత స్మృతి వలనఁ జక్రాది భగవచ్చిహ్నంబులు లేని విప్రుని శ్రాద్ధకర్మంబునందు భుజియింపఁ జేయువాఁడు పితృదేవతలకు రేతో మూత్ర పురీషాదుల [illegible] ననియును, మఱియు,

పద్మపురాణము. శ్లో॥ విష్ణుచక్రాంకితో విప్రో యస్మిన్ దేశే వసేత్సుఖం
తద్దేశో ముక్తిదః పుణ్యో వైష్ణవానాం మహః ప్రియః॥

చక్రాంకితుఁడు నివసించు భూమియే దివ్యదేశంబు, వానితో [illegible] యాత్రయుండి యుం [illegible] ఇహపరసాధనంబు [illegible]

[illegible] శ్లో॥ [illegible]
[illegible]

నివసంతి మహాత్మానో యత్ర చక్రాంకితా ద్విజాః।
దేవా దేవర్షయో నిత్యం తద్దేశం పర్యుపాసతే.

శంఖచక్రచిహ్నంబులు ధరియించుటవలన వేయియశ్వమేధంబులయు నూఱువాజపేయంబులయు ఫలము కలుగుచున్నది. చక్రాంకితు లేకాంతముగ నుండుచోట దేవతలు దేవమునులు నిత్యము ననుసరించియుందురు.

భవిష్యత్పురాణము. శ్లో॥ యోనరో మమభక్తస్తు దివ్యచిహ్నాని ధారయేత్
శ్వపచో వా పశుఘ్నో వా మమలోకం సగచ్ఛతి.

నీచుండేని శ్వపచుండేని గోహంతకుండేని మద్దివ్యచిహ్నంబు దాల్చువాఁ గల్మషరహితుండై మామకపదవిం బొందు.

హారివంశము. శ్లో॥ సర్వభూతసమాయుక్తం వైష్ణవద్వేషి యో నరః
స చండాలో మహాపాపీ రౌరవం నరకం వ్రజేత్.

వైష్ణవద్వేషి చండాలుండును మహాపాతకుండు నయి రౌరవనరకంబు నొందు.

పారాశర్యస్మృతి. శ్లో॥ శంఖచక్రోర్ధ్వపుండ్రాది రహితం బ్రాహ్మణాధమః
స జీవన్నేవ చండాలః సర్వకర్మబహిష్కృతః.

శంఖచక్రోర్ధ్వపుండ్రములు లేని విప్రుండు జీవితచండాలుండు, సర్వకర్మనిషిద్ధుండు.

శ్లో॥ కృష్ణాయుధాంకితో మర్త్యో యత్ర యత్రావతిష్ఠతి
స్మశానమపి తత్తీర్థం కింపునః పుణ్యభూమయః.

శంఖచక్రాంకితుఁడు స్మశానభూమి వసించినను అది పుణ్యక్షేత్రమగుటఁ బుణ్యక్షేత్రము చెప్పనేల.

శ్లో॥ చక్రాంకితభుజం దృష్ట్వా యస్తు తన్నాభివాదయేత్
తిర్యగ్యోనిశతం ప్రాప్య విష్ఠాయాం జాయతే క్రిమిః.

చక్రధారణభుజంబులం జూచి నిందించువాఁడు నూఱుజన్మంబులు తిర్యగ్యోనియందు జన్మించి మలమండలికీటజన్మ మెత్తు.

హారీతస్మృతి. శ్లో॥ చక్రాంకితస్య విప్రస్య పాదప్రక్షాళితం జలం
పీత్వా పాతకసాహస్రైర్ముచ్యతే నాత్ర సంశయః
చక్రాంకితభుజం విప్రం యో భూమ్యామభివాదయేత్
లలాటే పాంసుసంఖ్యాతే విష్ణులోకే మహీయతే.

పతితుండయిన చక్రాంకితుని పాదప్రక్షాళితజలంబు గ్రోలినమనుజుండు ముక్తుండగును. చక్రాంకితునకు భూమిసోఁకి దండంబిడువాని ఫాలంబంటిన భూరేణువు లెన్నియో యన్ని వేలయేండ్లతఁడు పుణ్యలోకప్రాప్తుండగు ననియు శ్లాఘించుచున్నవి. కావున దప్తచక్రాంకనం బెల్లెడ శ్రుతిస్మృతి ఇతిహాసపురాణాది సకలశాస్త్రంబుల ప్రసిద్ధంబని మఱలనిట్లనియె,

సీ. మోహింపుమీ వధర్వోపనిషత్తున యాత్మహితార్థమై హరిపదాబ్జ
తిని మధ్యమున రొండుదనర సితోర్ధ్వపుండ్రము ధరించిన యట్టి సుమతులెల్ల
పుణ్యమూర్తు లవాప్తమోక్షులు మాధవప్రియు లూర్ధ్వపుండ్రధారి యగుదేహి
సర్వరక్షకుఁ బరసాంఖ్య యోగాభిగమ్యుని శ్రియఃపతిఁ జేరియుండు సతము
బహుళసంసార పాశముల్ బాసి ముక్తిఁ । బొందుననియు నాత్మజ్ఞేయ యనుజుఁ డుదిత పుం
దాటలకునైన కప్పంబు కట్టబోట్టు । బెట్టఁదగ నూర్ధ్వపుండ్రము బెట్టవలయు.

వ. ఇందుకుఁ శ్రుతి ప్రమాణంబులు.

శ్రుతి॥ హ్యతోర్ధ్వపుండ్రః కృతచక్రధారీ। విష్ణుం పరం ధ్యాయతే యో మహాత్మా।
స్వరేణమంత్రేణ సదా హృది స్థితం పరాత్పరం యన్మహతో మహాంతం॥

అను కఠవల్లియును.

శ్రుతి॥ ధృత్వోర్ధ్వ పుండ్రం పరమే శితారం నారాయణం సాంఖ్య యోగాధిగమ్యం।
జ్ఞాత్వా విముచ్యేత నరాస్సమస్తైస్సంసారపాశైరిహ చైవ విష్ణుమ్॥

ఇత్యాది మహోపనిషదుక్త ప్రపంచంబును,

శ్రుతి॥ హరేః పదాకృతిమాత్మనో హితాయ। మధ్యేచ్ఛిద్రమూర్ధ్వపుండ్రం యో ధారయతి
సపరస్య ప్రియో భవతి। సపుణ్యవాన్ భవతి। సముక్తిమాన్ భవతి॥

అను అధర్వణవేదంబును,

శ్రుతి॥ కిం పవిత్రాణాం పవిత్రం। కేనవా కర్మాణి సఫలాని।
కిం ముక్తిరక్షి హామర్త్యానాం। కేనమకారణే నామ్యుతత్వమేతి।
సహోవాచ। సాధుతేమ యోగ్యశ్రుణు భోపవిత్రం।
సులభం సుకరం యద్విష్ణుక్షేత్రం। తత్రమృత్స్నాం గృహీత్వా తామూర్ధ్వతాం దీప్యద్ధంకత్।
అమృతమ్మేతేన మృత్స్నా భవతి। తాం శుద్ధజలేన ప్రణవే నధర్ష యేత్।
దేవపితృకర్మాణ్యారభమాణః। తయానిత్య మూర్ధ్వపుండ్రం బిభృయాత్।
మన్త్రైః కేశవాదీనాం చైత గృహీతం కర్మవిఫలం తన్నిగ్రహిష్ణు యుః।
తదేవమక్షయ్యం భవతి। నాసాది కేశాంత మూర్ధ్వపుండ్రం విష్ణోస్సన్నిధిస్య
పదస్యాకృతి। ఏకాంగుళం హాసరో రక్షమూలం తమత్యన్తం చర్మ శాస్త్రోక్తాదైవ వా॥

ఇత్యాది కాత్యాయనోపనిషద్వాక్యంబును; మఱియు స్మృత్యాదిక ప్రమాణంబులు వినుము.

శ్లో॥ స్త్రీపుండ్రం ద్వయైః శైవ గోర్యం పట్టాకారం తథైవచ।
న చాన్యదేవతాభక్తా రాపద్యపి కదాచన।
బ్రాహ్మణానామూర్ధ్వ పుండ్రస్స్యాత్ క్షత్రియస్యార్ధ చంద్రకం।
వైశ్యస్య వర్తులాకారం శూద్రస్య త్రిపుండ్రకం॥

ఊర్ధ్వపుండ్రం తు శూద్రాణాం నాశనీయం కదాచన।
ధారయేత్ క్షత్రియో వాపి విష్ణుభక్తో భవేద్యది॥

అను బ్రహ్మాండోక్త ప్రకారంబున.

గీ. బ్రాహ్మణులు నూర్ధ్వపుండ్రంబు రాజులర్థ । చంద్రునాకృతిగను వైశ్యజాతివ ర్తు
లముగ వాలవజాతి యష్టముగ నుదుట । బెట్టవలయు నిరంతర ప్రీతితోడ॥

క. తీసుకు దాటలేనం । గతిచెడంగ త్రిపుండ్రధారి కాఁగూడదు సూ
ష్మతి నట్లు సేయుఁ గనుగొన । ప్రతి జెండెడి నతడు నిగడితంబయ్యె ధ్రువిక.

శ్లో॥ ఊర్ధ్వపుండ్రస్య మాహాత్మ్యం వక్ష్యామి శుభదర్శనే
ధారణాదేవ ముచ్యేత భవబంధాద్వి మూఢధీః॥
ఏకాంతినో మహాభాగాస్సర్వే మమ హితే రతాః
సాంతరాళం ప్రకుర్వీత ఊర్ధ్వపుండ్రం పదాకృతి॥

ఇత్యాది పద్మపురాణంబు వలన, శివుండు పార్వతితో యూర్ధ్వపుండ్రంబులు భగవత్ప
దాకృతులుగా ధరింపవలయు నట్టి యూర్ధ్వపుండ్రంబులు ధరించుటకు.

శ్లో॥ శ్రుతిస్మృత్యుక్త మార్గ ప్రోక్తాపి తా వైరాగ్యకారిణీ
రక్షావక్ష కరీ ప్రోక్తా॥ ....

ఇత్యాది వాక్యంబున ముక్తిపదంబగు శ్రుతిస్మృత్యుక్త సంప్రోక్తవలయు.

గీ. మహితాత్ముల సీపయోజాక్షి మాలికలు గ । కంబులన్ శంఖచక్రచిహ్నంబులుంచు
బాహులన్ నదుటనూర్ధ్వపుండ్రముల నుదుట । విమలమగు వైష్ణవులు పొందుదురు ఖిలజగతి॥

శ్లో॥ పద్మనేత్రైవ మంత్రేణ ముద్రాభి మామనుస్మరన్ (అను॥ 1,26)
లలాటే ధారయేన్నిత్యం విష్ణుపాయుధ్యా మాప్నుయాత్॥
యో న ధారయతే మర్త్యో మామకం చిహ్నమీదృశం
తిర్యగ్జాయి ప్రరాత్మానం మదీయాజ్ఞాతిలంఘినమ్।
వ్యాళంస్పృష్ట్వా యథాలోకే దష్టురాభయ సంయుతాః।
యూర్ధ్వపుండ్రాంకితం దృష్ట్వా మృత్యుర్యమకింకరాః॥
ఊర్ధ్వపుండ్రసంయుక్తో మ్రియతే యస్తు మానవః।
చండాలోపి విశుద్ధాత్మా విష్ణులోకే మహీయతే।
శోభనార్ధపుండ్రస్య ధారణాదపి మానవః
దేవాశ్చ పాపసంఘాశ్చైత్య వ్యాసే నాత్రసంశయః

ఇత్యాది బ్రహ్మపురాణోక్తప్రకారంబున నన్నిస్మరించుచు ద్వాదశోర్ధ్వపుండ్రంబు
లు ధరించు వారు ముక్తియుక్తులం కొందు. ఊర్ధ్వపుండ్రధారులగని యమభటులు

భయంబు జెందుదురు. వరాహపురాణమున నూర్ధ్వపుండ్రంబులు ధరించి మృతుండయ్యెనేని వాడు విష్ణులోకంబున సుఖించు. కేవలోర్ధ్వపుండ్ర ధారణంబు వలనను పాపంబులు దొలగి విముక్తుండగు.

శ్లో॥ చతురంగుళమూర్ధ్వాగ్రం ద్వ్యంగుళం విస్తృతం తథా
ద్విజః పుండ్రం మృదా కుర్యాత్ సాంతరాళం తు ధారయేత్ ॥

అనుసాంఖ్యపురాణంబుబట్టి బ్రాహ్మణుండు చతురంగుళ ప్రమాణోర్ధ్వాగ్రంబును ద్వ్యంగుళ విస్తృతంబును నవక్రంబును సుందరంబగునట్లు శ్వేతమృత్తికచే సాంతరాళపుండ్రంబు ధరింపవలయు.

శ్లో॥ చతురంగుళమూర్ధ్వాగ్రం ద్వ్యంగుళం విస్తృతం తథా
మృదా పుండ్రం ద్విజః కుర్యాత్ సాంతరాళం మనోహరం ।
ద్వ్యంగుళం త్ర్యంగుళం వాపి మధ్యేచ్ఛిద్రం ప్రకల్పయేత్
ద్వ్యంగుళం పార్శ్వమేకం స్యాదూర్ధ్వపుండ్రస్య లక్షణమ్ ॥

అనుహారీతస్మృతి ప్రకారంబున చతురంగుళములపొడవును, పార్శ్వంబులయందంగుళద్వయమాత్రంబు వెడల్పును, ద్వ్యంగుళ త్ర్యంగుళపరిమాణంబైన యంతరాళంబును గలుగునట్లుగా మనోహరంబగు పుండ్రంబు శ్వేతమృత్తికచే విప్రుండు ధరింపవలయు.

శ్లో॥ ఆచమ్య ధారయేత్ పుండ్రాణి మృదా శుభ్రేణ పూర్వవత్
నాసికామూలమారభ్య కేశాంతం పరికల్పయేత్ ।
హరిద్రేణ చూర్ణేన కుంకుమేనాథవా తథా
ఊర్ధ్వపుండ్రస్య మధ్యే తు లక్ష్మీస్థానం ప్రకల్పయేత్ ॥

అనుధారద్వాజసంహితవలన బ్రాహ్మణుం డాచమనం బొనర్చి నాసాదికేశపర్యంతము ఫాలస్థలంబున ధవళోర్ధ్వ పుండ్రంబును ధరించి తదంతరాళంబున లక్ష్మీస్వరూపం బగు శ్రీచూర్ణరేఖ ధరింపవలయు.

శ్లో॥ తతో దివ్యంచ హారిద్రం సమ్యాదతులసీదళం
కుంకుమేన ధారయేచ్చూర్ణం పుండ్రేషు ద్వాదశేషు చ ।
ఊర్ధ్వపుండ్రస్య మధ్యే తు దివ్యచూర్ణంచ ధారయేత్
శ్రీకరం విజయం పుణ్యం సర్వదోషప్రణాశనం ॥
ఊర్ధ్వపుండ్రస్య మధ్యే తు రజనీచూర్ణముత్తమం
లక్ష్మీరూపధర స్నిగ్ధ్యముస్య ద్రవ్యం సధారయేత్ ॥
విష్ణురూపేణ సంస్పృష్టం తచ్చూర్ణం శిరసా వహేత్
తస్యాశుభాని సర్వాణి పుణ్యమాప్నోతి మానవః ॥

అను యత్రిస్మృతివలన కుమారుండు ధవళచ్ఛిద్రోర్ధ్వ పుండ్రంబులయందు దివ్యంబు శ్రీకరంబు విజయావహంబు బుణ్యప్రదంబు సర్వదోష ప్రణాశనంబు లక్ష్మీస్వరూపంబు నగు హారిద్రా చూర్ణంబు ధరింపవలయు. నితరద్రవ్యంబు ధరింపఁ గూడదు। అట్లు ధరించిన సమస్త శుభంబులు నశించి పుణ్యాత్ముండగు.

శ్లో॥ ఊర్ధ్వపుండ్రమను దాధాముపద్మాసనం సౌమ్యమేవచ
తథలంకరణా వాహాం హారిద్రాం ధారయేచ్ఛ్రియం॥
విలోక్యదర్పణం విద్వానూర్ధ్వపుండ్రం మనోహరం
శుభ్యాంగుళి మాకాంక్ష్య హారిద్రా చూర్ణసంయుతం॥

అను సనత్కుమార సంహిత వలన విద్వాంసుడు దర్పణం బవలోకించుచు శ్రీ చూర్ణశోభాలంకృతంబు లగు ధవళచ్ఛిద్రోర్ధ్వ పుండ్రంబులు ధరియింపవలయు,

శ్లో॥ యోనివా చోర్ధ్వపుండ్రేణ యత్కుర్యాత్కర్మ వైదికం
నిష్ఫలం తస్యతత్కర్మ భస్మన్యేవ హుతిర్యథా॥

అను మత్స్యపురాణంబువలన, నూర్ధ్వపుండ్రంబు ధరింపక వైదికకర్మం బాచరించిన నది భస్మాహుతి యట్లు నిరర్థకంబు.

శ్లో॥ ఊర్ధ్వపుండ్ర విహీనస్తు సంధ్యాకర్మ సమాచరేత్
తత్సర్వం రాక్షసైర్నీతం నరకంచ సగచ్ఛతి।
నిత్యం నైమిత్తికం కామ్యం త్రివిధం శుభబోధతః।
ఊర్ధ్వపుండ్ర విహీనస్య సర్వంతి నిష్ఫలం భవేత్॥.

అను హారీతస్మృతి క్రమంబున నూర్ధ్వపుండ్ర రహితుండై సంధ్యావందనాది కర్మంబులాచరించిన తత్కర్మం బంతయు రాక్షసు లపహరింతురు. వాఁడును దుర్గతింపఁ బడును.

సీ. విమలబుద్ధులు మాని విను సమబుద్ధినై యాశ్వర సంహిత శశ్వదభ్య
దాంగపరిమృష్ట, మగుచూర్ణమును వలఁ దాల్చిన నశ్వమేధ ఫలంబు
గని దేహ విష్ణులోకము జెందు నూర్ధ్వపుండ్రాంత రాళమున సిరికిస్థానమి
పట్టందుఁ బనవు జొప్పడఁ గ్రాలు శ్రీ చూర్ణరేఖను శ్రీని ధరింప వలయు
ననిపరాశరస్మృతియందు బ్రహ్మ। చారియతులొక్కొకటి గృహస్థవానపుల
మూఁడు మూఁడేసియుపవీతములుధరింపఁ। దగు నజనవండనూలుఁ దాల్పనటావు.

క. మొలత్రాడు గోచి రెండగు। తెలివలువలు నుంగరములు దీపింప గృహ
స్థులు దాల్చవలయు ననుచును। వెలయించెను మీరలివియు విన్నవియోగదా.

వ. కావున నేయ్యాతుము నిందితమునగు విభూతిపుండ్రములు నొల్లలదకించి రుద్రాక్షమాలలు కంఠమున దాల్చుట నీవంటి బ్రాహ్మణునకు దగదని తెలియవే.

శ్లో॥ శివాశ్రిత మయుగ్రనిర్మాల్యం । లింగమాభిన ధారయేత్.

రంబును, కురంగపురంబును భ్రమరపురంబును ననియెడి పదమూడుదివ్యదేశంబులు
కేరళదేశంబునందును, ఘటికాచలంబనియెడి దివ్యదేశంబు తొండీరదేశంబునను, నృసిం
హాచలంబను దివ్యదేశం బుత్తరదిశను, శఠారాతియోగిచేత బ్రస్తుతింపఁబడి ప్రసిద్ధం
బులయ్యె నివ్విధంబున.

గీ. నిగమశిఖరతత్త్వముఁ దగుపాశురముల । దొనరఁగ శతత్రయబంధములను మధుర
కవిరూపక శ్రీశఠారి । యలరఁ జదువఁ జేకొనె నుతించి.

సీ. అరయఁగఁ బరతత్త్వ మర్ధపంచకము విశదజ్ఞాన మనసంగమంబు వెలయు
సత్త్వసంగంబు మాన్యమై నిరువది కోటులు క్రియను
కొనియాడఁదగు శరణాగతు లావనరసముల విశ్రుతము దివ్య

లేకవిష్ణుధ్యాన మేకరీతి నాచరించుచును తల్లిదండ్రుల కనుకనూన
కృతమాదండ మెలుఁగు వర్ధిలఁగఁ జేసి। చనదువంశంబు నాచంద్రతారకముగ
భువిఁ బ్రతిష్ఠించి తనరారి భూరిభక్త। వృత్తి వేంచేసె నిత్యవిభూతి కెలమి.

వ. అమ్మహానుభావుండు జననంబు మొదలుకొని ముప్పదియైదుసంవత్సరంబులు చింతా మూలఁబునఁ బద్మాసనుండై యుల్లసిల్లి కారిమాఱన్, మాఱన్ శఠకోపన్, పరాంకుశర్, వేదమ్తమిళ్ శెయ్ద పెరుమాళ్, తిరువాయ్మొళిప్పెరుమాళ్ ఉదయభాస్కరర్, తిరునావీఱుడైయపిరాన్, కురుకేశర్, కురుగైప్పిరాన్, తిరుక్కురుకూర్ నంబి, తెన్నరంగన్ పొన్నడి, వకుళాభరణర్, అరుళ్ మాఱ ననుతిరునామంబులను బ్రసిద్ధుండై యిట్లు వైకుంఠంబునకు వేంచేసిన గురుభక్తిపరుం డగుమధురకవియోగీంద్రుండు పంచమోపాయనిష్ఠు లగు వైష్ణవశ్రేష్ఠుల కవశ్యంబు ననుసంధేయంబుగాఁ దనదుభావమేఁ బది గాథల కణ్ణినుణ్ శిఱుత్తాంబు అను ద్రవిడ నామంబునం బ్రసిద్ధం బగు నొక ప్రబంధంబు రచియించి శ్రీపరాంకుశవిశ్లేషాసహిష్ణుం డగుటఁ దదాకృతి నొక్కయర్చావిగ్రహంబు రచియింపంజేసి.

మ. జనముల్ దన్ననుయాడ నత్కృపతిదర్చావిగ్రహం బొక్కనా
వాని రాజంబున నుంచి భవ్యబహువాద్యప్రావ్యనాదముల్
బ్రేఁకులిస్సావనము లొప్ప నభ్యుదయమహాపస్థాయి దేశంబులం
దని తంబుం జరియించె విష్ణుమతసిద్ధాంతంబు వర్ధిల్లఁగన్.

చ. వినుము దృఢంబుగా ధరణి విష్ణుమతంబు ప్రకాశితంబు జే
సిన శఠవైరి మున్ను వరిఁ జెల్వమునుం గనుపట్టెఁ దింత్రిణీ
ఘనతరుమూలసీమ సుపకారకరుం డయి నాఁటనుండి భ
క్తనతులు విస్తరిల్లఁ గురుకానగరిం బహువైభవంబునన్.

వ. పూర్వప్రకారంబున నిప్పటికి బద్మాసనంబున వకుళభూషణుండు విరాజమానుండై యుండు.

చ. జగతి శఠారిపాదజలజ స్ఫుటభక్తిఁ దనర్చువారు భూ
గగనములం దసాధ్యము లొకాదికదైవము లేక తత్త్వబం
ధ గరితమూర్తినిష్ఠ లయి తప్పక యాత్రకొటి ముక్తిఁ జే
ర్పఁగను సమస్తలీవిధ చిరంబుగ నీమది నిర్వహింతురూ.

వ. అని భట్టార్యుండు శఠకోపచరిత్రం బెఱింగించె నమ్మహానుభావు ప్రభావం బది భావనీయంబు.

ఉ. విశదము గాఁ బ్రబంధముల వేదపురార్థము లానతిచ్చి న
ర్వజనుల ఖిలం బరముపై కళ ధర్మము తెల్పుచుండె శ్రీ

కె కరణయు గృపయున్న యనంతరసంపద నైన శ్రీపరాం
కుశు వడక్త భక్తి దలరాం బెను గావుర చూడ చెప్పఁడున్.

వ. తదనంతరంబ భట్టాచార్యుం డిట్లిందు నట్లఖిల దేశంబుల మధురకవీంద్రుం డను మహో
త్సవం బెసఁగ శఠారియర్చావిగ్రహంబు గొని సంచరించుచున్నయంబున.

సీ. పాండ్యదేశమునఁ గొప్పదు మధురాపురి ద్రవిడభాషా సముదారసుకవి
హస్తగృహీత పాదాంబుజాలుడు మకుటాభ్యలంకృతకీర్తు లైనమాఁడు
మార్గకవిగ్రామణులు గొల్వ శంఖపీఠంబున వెలిగెడికఁబుఁ డవెడి
కవిరాజాచారు లొక్కఁకడ నవ్యాద్యధ్యాను ల్వాని డగ్గతి మార్గగోలఁడి
నఖిలవందిత పాద మన్నాగ్రసీమ | దేవ కవిసింహ హరిపాదధీరగుణవ
రాంకుశకశారి జయజయ యనెడిజనుల | వాక్యములవైఖరిఁ జాలవార లలిగి.

ఉ. అడ్డమువోయి కంబకవి హాగడ మిట్లొవరించి మీర లీ
వొడ్డకవీంద్రు నింతవినుతు ల్గనసేయుచుఁ డంచుఁ బల్కినన్.
గడ్డముఁ బట్టిపామ్మనుట గావని శ్రీశఠవైరిమ్ముఁ డ
య్యడ్డము నిచ్చువారి నవుడావర మొప్పఁగఁ జూచియిట్లనున్

గీ. ఎవరియతిశయంబు లిచ్చటఁ దెలియు న | శక్య మట్టుగాన జగడ మేల
శంఖపీఠ మవని సారతరం బని | రవియు మీరలొప్పి నదియె వినుఁడు.

వ. శ్రీపరాంకుశరచితం బగుపద్యం బొక్కటి యాకుపై వ్రాసియిచ్చెద నయ్యాకుఁ
గొంచబోయి మీకంబకవి గనుబరిచి శంఖపీఠంబున కనుచుండుసామాన్య కవిత్వం బ
ద్భుతంబు ధరించదనుట లోకప్రసిద్ధంబు గావున నివ్వివాదం బచ్చటదీరిపోయెడి న
ని వారల నొడంబరచి యట్లు కిణ్ణకొకళలైర యనెడి పద్యంబు పత్రికపై వ్రాసి
వారలకిచ్చుటయు.

కం. వారది గొని కంబకవిం | జేర నరిగి యవ్విధంబు చెప్పిన నతఁడుం
బారక్షాఁ జగుటఁ బత్రిక | దూరముగా నునిచి కవులతో నధదీర్చెన్.

వ. ఇట్లు శంఖపీఠంబున కభిముఖంబుగా నధదీర్చి కూర్చున్నయెడ నప్పీఠంబు వార
లకంనఁ దొలఁగఁ ద్రోయుచు నప్పత్రిక నదశిరంబున నునుచుకొనినం జూచి
యంత నత్యంతాద్భుతంబునం జెంది రయ్యవసరంబున.

ఉ. కంబకవీంద్రుఁ డింతి దొలంగ సురిచాపురి చేసి మృదుమా
ఇంబున నల్లవిల్లిగుడురాజ శఠారిఁ గాంచి భక్తిభా
వంబున మ్రొక్కుడుం ద్రవిడ[illegible] ప్రబో
దంబున [illegible] ప్రబంధం [illegible].

గీ. మఱియు శతనిశిష్యవరులఁ గొందఱు దమ | బుద్ధికొలఁది పద్యములను శ్రీప
రాంకుశుని నుతించి రప్పటియుత్సవ | మఖిలజనుల కొనఁగు నబ్బురంబు.

వ. ఇవ్విధంబునఁ బరాంకుశశిష్యుం డగుమధురకవి యయ్యైదేశంబులలో పట్టణంబుల గ్రామంబుల నూళ్ళపల్లెలను శ్రీపరాంకుశాచార్య విగ్రహసమంచితాందోళికాపురస్సరంబుగాఁ దగు వైభవంబుతోఁ దిరిగితిరిగి సహస్రగీతిపఠనాపరుఁడై యందఱు వైష్ణవసిద్ధాంతంబునం బ్రవర్తిల్లుచుండం జేసి మఱలి కురుకాపురంబు బ్రవేశించి యనేకశిష్యజనంబులకు సహస్రగీతి ప్రముఖంబుల నుపదేశింపుచుఁ బరాంకుశ చరణంబు దక్క నన్యం బెఱుంగక కొంతకాలంబునకు వైకుంఠసాలోక్యంబు గాంచె నని చెప్పి వెండియు నిట్లనియె.

సీ. పరమాణుకారణవాది, తర్కవ్యాఖ్యానకారికి నెందు మోక్షంబు లేదు
స్ఫోటశబ్ద బ్రహ్మసూచకంబగు శబ్దశాస్త్రంబుఁ జదువ మోక్షంబు లేదు
కర్మకారణ వాదకరపూర్వమీమాంస చదివిన దాన మోక్షంబు లేదు
ప్రకృతికారణవాద పరయోగసాంఖ్య శాస్త్రంబు బఠింప మోక్షంబు లేదు
మఱిని దేహాభిమానము వదలి విమల | మతి లనన్యవైష్ణవాభిమానితుఁ దగుచును
శఠరిపుకృత ప్రబంధ సత్సంప్రదాయ | మెఱిఁగి కలకాల మొకరీతి జరుపవన్న.

ఉ. వారలఁ బుత్రులం మనుపద్రవ్యము లేమి తదర్థమై గృహా
గార బహిర్విశుద్ధి కలకాచిగసుం గరణత్రయంబు తృ
ష్ణారతి నొందనిచ్చుట నిజంబు నిరర్థక మీవెఱుంగు దె
వ్వారికి రక్షకుండు శ్రుతివంద్యుఁడు శ్రీపతి గాఁడె యెచ్చటన్.

మ. పరివారంబు కళత్రపుత్రులును దాభావించి పోషించ కు
న్న రహిం ద్రుంగెద రంచు నాత్మహితకృన్మాన్యాంఘ్రి కైంకర్య మా
దర భారంబున నేయఁ దీఱక సమస్తక్షుద్రకృత్యంబులం
దిరుగం జాలుదు మూఢు లావపడి ధాత్రిం నిత్యతాభ్రాంతిచేన్.

శా. ఆచార్యుండె పరాత్పరుం డని రహస్యార్థపారీణుఁడై
నీచుం డజ్ఞుఁడు వెఱ్ఱివాఁ డని జనుల్ నిందింప శాస్త్రోక్తియు
ప్రాచుర్యంబు గణించి సద్గురుపదాబ్జధ్యాననిష్ఠ న్మనుల్
కాంచంబుల్పమమంచుఁ జూచుమహిత క్షేత్రేశ్వుఁ గీర్తించెదన్. ... ...

క. గరుడరథభుజగశయ్యా | విరతశయన సత్సరోముని ప్రముఖవచః
పరిశీల తనుమహోన్నత | చరిత్ర లక్ష్మీకళత్ర సారసనేత్రా.

వసంతతిలకము... ఆచార్యతత్పర హృదాయతనాయతీంద్ర
వాచాస్ఫుటోగ్రకు మతాపహృయతాత్మతత్వా
ఆచార్యభక్తహితదాయక దుష్టశూద్రు
జ్ఞ్నచా త్రివారక నిరాకృత క్షుద్రముఖ్యా ... ...

గద్య. ఇది శ్రీ మద్వాధూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య
కృపాపాత్రాత్రేయసగోత్రి వంగిపురి సీతారామ
విరచితంబైన యాచార్య రత్నహారంబున
దివ్యసూరిప్రభవయందు సర్వంబును
చతుర్థతరంగము.

ఆచార్యరత్నహారము.

పూర్వాచార్యప్రభ.—ప్రథమతరంగము.



క. శ్రీశవిధీశప్రముఖా । ధీశ జగద్రక్షణార్థ దివ్యజనిజను
ర్నాశరహిత పురుషోత్తమ । కేశవనగరీ నివాస కేశవదేవా.

వ. అవధరింపు మట్లు శ్రీపరాంకుశయోగీంద్రుం గొనియాడి మాధవదాసునకు శ్రీపరాశరభట్టార్యుం డిట్లనియె.

సీ. కొంతకాలమునకుఁ గుతలంబున సహస్రగీతి ప్రబంధంబు భీతిపఠన
పాఠనంబులు లేక పరువడి నుత్సన్నమైన నాథమునీంద్రుఁ డవతరించి
శ్రీపరాంకుశు భక్తి సేవించి తచ్ఛిష్యుఁడై తత్ప్రబంధ మత్యంతకరుణ
వడసి నానాదేశవాసిజనంబుల కతికృప నదియెల్ల నరసి చెప్పి
వైష్ణవమతంబు చాల నిర్వాహకంబు । చేసె నదియాదిగా నవిచ్ఛిన్న మగుచు
వైష్ణవమతంబు వర్ధిల్లె వసుధ నింక । దనరు నదివిను మాచంద్రతారకముగ.

ఉ. భూరిగతిం బురాణములఁ బూర్వగురూత్తమసూక్తులం స్ఫుటో
దీరితమైన లక్ష్మణమునీంద్ర దశావధి దివ్యసూరిగో
దారమణీ శఠారి చరితం బతి సంగ్రహ మొప్పనీకు నే
నేరిచినట్లు చెప్పితి ననింద్యుల కీర్తి వెలిగింపు మిక్కథల్.

గీ. అనిన యాచార్యునకు నిట్టులనియె శిష్యుఁ । డాదరంబున రామానుజాదిదివ్య
సూరిచరితము ప్రస్ఫుటస్ఫూర్తిఁ దెలిపి । తింక నేదినిఁ దగువారి కొసకసేతు.

వ. అని ప్రశ్నపరుండై వెండియు నిట్లనియె.

మ. సకల క్షోణిసహస్రగీతిఁ గతముత్సన్నంబుగా శ్రీశఠా
రికి శిష్యుండయి నాథయోగి యదిధాత్రిం వర్ధిలంజేసె యె
ట్లు కలిం ముందు శఠారి పుట్టె నటయేమేఁడుల్ మూడు వేవేగఁ బు
ట్టుక గాంచెం భువి నాథుఁ డెట్లుమరి యుండుం వీరికేకస్థితుల్.

క. విన వేడుకగల దతికృప । మును కొని వినుపింపు మఖిలపూర్వాచార్యా
న్వినవచరిత్రము శిష్యుం । డను విసువక తెలియఁజెప్పుటయు తగవనఘా.

నాథమునుల ప్రభావము.

సీ. అనిన భట్టార్యుఁ డిట్లనియె నీసందియ మెల్ల బాయఁగ విశదముగఁ జేతు
వినుమధి తుండీరవిషయంబునకుఁ జోళదేశంబునకు మధ్యదేశమగుట
మధ్యదేశమను నామంబునం దగుదేశమున భూరిసంపద బొలుచు వీర
నారాయణపురంబునం ద్విజుండైన యీశ్వరభట్టునకుం గలి నరయ మూఁడు
వేలయిన్నూట యిరువదినాలుగేళ్ళ | జనిన శోభకృద్వత్సరమున జ్యేష్ఠ
పూర్ణిమామిత్ర నక్షత్రమున కుమారు | డనయమయ్యె నెఱింగి విద్యలు చెలఁగ.

వ. అప్పుత్త్రునకుఁ దాతనామ్యం బగు ద్విరదవక్త్రవంశంబున విఖ్యాతయిందిచి యథోచి
తంబుగా దండ్రివలన జాతకర్మాదిసంస్కారంబులం గావించి సర్వశాస్త్రవిశారదుం
డును దివ్యతేజోవంతుండును జ్ఞానసంపన్నుండును విష్ణుభక్తిపరాయణుండును స్వకీ
య పాండిత్యనిర్జితాఖిల విద్వన్మండలుండును నగు నాథముని దనపత్నియుం దీశ్వర
ముని యను పుత్త్రుం బడసి యనేకకాలంబు వీరనారాయణపురంబున శ్రీరాజగో
పాలదేవునకుఁ గైంకర్యంబు సేయుచు నొక్కనాఁడు.

క. సకుటుంబముగాఁ జని దా | సకలక్షేత్రాన్మకేసనతతిఁ గనఁ
ద్పుకుఁ దగుచు రాజగోపా | లకుఁ బావనతఁ గాంచి సంపగింపఁ జనియెన్.

చ. స్థిరమతి భూమిలో సకలదేశములం దగు దివ్యదేశముల్
వెఱన కుటుంబయుక్తుఁడయి వారక జూచి భజించి వెండియుం
బురికి మరలెం దెల్లులు నమోయని మ్రొక్కఁగఁ గొన్నియేండ్లు శ
ర్వరగుణశాలి యర్తన మహాత్మ్యనసాధికమెంబు వైష్ణవా.

వ ఇట్లువచ్చి శ్రీరాజగోపాలదేవునకుఁ బ్రణమిల్లి తత్సన్నిధానంబునఁ గుటుంబము
కు జీవనంబు జరుపుచుఁ దనగృహంబున సుఖంబుండుసంత నొక్కసమయంబున.

సీ. పశ్చిమదిక్కునుండి వైష్ణవుల్ గొందఱు పనివచ్చి రాజగోపాలసన్ని
ధిని శ్రీసహస్రగీతిం బడిగాథల విన్నవించిరి విస్మయుపడి
యవశిష్టగాథల నడిగి వారెందు లేవని చెప్ప నాథార్యుఁ డవియు వ్రాసి
తెచ్చినవాఁడై దగుగార్దపాణి దేవుని సమీపమునకుఁ జని మునమున
జేసి యష్టాంగయోగము జేతఁ బ్రీతుఁ | జేయు నాతఁడు గాన్పించి దాయఁజనిన
హాస్రగీతి శఠారి వద్దుంగనియెదు | రేగఁ గురుకాపురంబున కేగుమనిన.

వ. నాథయోగీంద్రుండును మహాప్రసాదం బని యాజ్ఞగొని కురుకాపురంబునకుం జని
రిపూసఖుం డయిన యాదినారాయణదేవునకుఁ బ్రణమిల్లి యింటాతనుమూలంబునను
బ్రసిల్లు శ్రీపరాంకుశయోగీంద్రుం గాంచి.

గీ. వందనంబు సేసి పరభక్తి నచట వ | సించి మధురకవికి శిష్యుఁ డగుచు
గండుఁ దనరు శ్రీపరాంకుశదాసాఖ్యు | నొకనిఁ గాంచి యోగి పలికె నిట్లు.

క. భాగవతోత్తమ శఠజి | ద్యోగీశ్వరమూర్తి జదివియున్న మహాత్మం
బేగము గనవచ్చితిఁ గృప | చేఁ గాదన కతని నెఱుఁగఁ జెప్పుమి సాధూ.

గీ. లేకయున్న దయ దలిర్పఁగఁ బత్న్యాత్మి | కలితశోకమైన గరుణ నొసఁగు
మనిన నాథయోగి కనియెఁ బరాంకుశ | దాసుఁ డాదర ప్రధానమూర్తి.

సీ. శఠవైరి సూక్తులు చదివినవారలిఖ్యవిలేరు తత్ప్రతికములును లేవు
దీనికిఁ గారణ మేనెఱిఁగించెద నిగమార్థమంత యొప్పఁగ సహస్ర
గీతి శఠారియోగి రచించె నది పఠించినవార లపుడ ముక్తిని భజింప
వగచును నది చదువఁగఁ జదివించఁగ నందఱు భీతిల నపుడు గొంద
ఱట్టి పుస్తకమయ్యేరో యింటనున్న | నెఱుఁగ కెవ్వరైన జదువుదు రిట్లు చన్న
రనుచు సూత్రము దీసియయ్యాకులెల్లఁ | బాఱవైచిరి వడిఁ దామ్రపర్ణినీట.

చ. అపుడొకయాకుమాత్రము రయంబున నొడ్డుకు మళ్ళి చేర భీ
తిపడిరి కొందఱచ్చ నది దెచ్చి పఠించిరి కొంద ఱేమనీ
కిపు డుపదేశమిత్తు నవియొంటి కరుం బది రెండు వేల మా
ర్గ మగతిసంశయుండవయి యాదరమొప్ప జపింపు మిచ్చటన్.

వ. ఇట్లు పరాంకుశ యోగీంద్రుఁడు నభిముఖంబుగా జపించిన నమ్మహానుభావుండు సా
క్షాత్కారంబు నొంది సమస్త ప్రబంధంబులును సమగ్రంబుగా నీకుపదేశించు నని
యానతిచ్చి తదనుకరంబున శార్ఙ్గపాణి విషయంబు లగుతద్దశ గాథల నశైన్నవుం
డు నాథముని కుపదేశం బాచరించిన.

ఉ. ధీరుఁడు నాథయోగి తదుదీరితరీతి శఠారి ముందఱం
గౌరవ మొప్ప దివ్యదశగాథలు భక్తి జపించు నంత నిం
పారఁగ నాథయోగికి శఠారి కృపామతి దివ్యదృష్టి పెం
పారఁ బొసంగి ప్రేమ దలియం వివరించె విశిష్ట సూక్తులన్.

గీ. అటు సహస్రగీతి యాదిగా దివ్యప్ర | బంధములు రహస్యవాక్యములును
వేదవేద్యమైన విష్ణుసిద్ధాంత ము | ఖ్యాంగయోగ మెఱుఁగ నానతిచ్చె.

వ. మఱియు భవిష్యదాచార్యవిగ్రహం బొకటియు నత్యాదరంబున నొసంగి యున్నా
సహస్రగీత పఠించిన యుత్తరక్షణంబున మోక్షంబు బొందుటఁ దత్ప్రబంధంబున ని
ర్బంధింపంబడె నట్టి నట్టివారలు పఠింపమి నుత్సన్నంబయ్యె నని యప్పుడది దొలఁ
గించి యూహించి పతుశ్లో భరణుం డదిపఠించిన వారికి దేహావసానంబున మోక్షంబు

గలుగుట వేఱొండు సూత్రిచే నందు రచియించి తత్ప్రకారంబున నుపదేశించినఁ గృతార్థుండై నాథయోగి యచ్చటఁ గొంతకాలంబు తత్పర నతత్పరుండైయుండెనని చెప్పిన భట్టార్యునకు మాధవధాముం డిట్లనియె.

సీ. ఆర్య భవిష్యదాచార్య విగ్రహము పరాంకుశయోగి నాథార్యునకు నొ
సంగెనంటిరి భవిష్యద్గురు విగ్రహమ్మెగతి నొసఁగె నాకెఱుఁగఁ జెప్పు
మనుడు భట్టార్యుఁడిట్లనె రహస్యం బిది చెప్పఁగఁ దగదైనఁ జెప్పెద విను
నాథయోగి సహస్రగాథలు పఠియించి శఠవైరి యాచార్యకలగి యిందు
జూడఁగ భవిష్యదవతార సూచక మొక । గాథ దాని యర్థము కరుణఁ జెప్పు
మనిన శఠరిపుఁ డొకశిల్పకునకుఁ గలను । గానుపించుచు నొక్కవిగ్రహము చూపి.

క. బహుకౌశలమున నావి । గ్రహము పగిది యొకటి రచనగావించి దయా
విహితమతి నాథయోగికి । రహస్యముగ నిమ్ము శిల్పరచనాచతురా.

గీ. అని యదృశ్యుఁడైన నాతఁడు మేల్కాంచి । విస్మయంబు జెంది వేగ కలను
గన్న విగ్రహంబు కైవడి నొకవిగ్ర । హంబు రచన చేసి యతిరయమున.

వ. నాథమునికిఁ గానుపించి శఠారిపనుపున నంగావించితినని యర్పించి చనియె నదియమ్మహానుభావునివలన బుండరీకాక్షుండు వడసె నప్పుణ్యాత్మునివలన రామమిశ్రుండు వడసె నియె నాశిష్యవత్సలుఁడు యామునునకొసంగె నమ్మోగివరు వలన బడసి గోష్ఠిపూర్ణుండు శ్రీనామధేయంబున దగు రీనకూతునకు వత్సలుండై యొసంగె నగ్గోష్ఠిపూర్ణుసన్నిధిని శ్రీమద్రామానుజాంఘ్రి మంత్రగ్రహణంబు చేసినయుత్తరక్షణంబున నవ్విగ్రహం బదృశ్యంబయ్యె నని మఱియు నిట్లనియె.

క. హారితమునీంద్రుసితో శ్రీ । హారి యొకలితిఁ బలికెఁ గరియుగాది మహాత్మం
ధర శేషఫణీంద్రుం డవ । తరించు నీగోత్రమునఁ బ్రభాముం డగుచున్.

గీ. పొనుగుపడిన యర్థముల ప్రస్ఫుటంబుగా । దెలియఁ బ్రహ్మసూత్రములకు భాష్య
రచన చేసి శిష్యరాజి యగ్గింపనై । వ్రనమతంబు పెంపెసంగఁ జేయు.

క. అని తెలియఁ జెప్పె మఱియును । వినుమొక్కరహస్య మింక వివరింతు యతీం
ద్రుని సాక్షాచ్ఛేషుఁడనుట । కనుమానము వలదు నిక్కమని నమ్మి మెలఁగ్.

వ. కావున శఠారిప్రముఖులందఱు తత్సంబంధంబు గలిగియుండిరి. నీకిదియంతయు మున్నె విస్తరించి వివరింపంబడియె ననిన నస్మత్వ్యతి సంతోషించి యనంతరవృత్తాంతం బెఱింగింపుమనుటయు భట్టార్యుండిట్లనియె నట్లు శఠారిప్రముఖులవలన సమధిగతాఖిలరహస్యుండై నాథయోగీంద్రుండు.

సీ. కొంతకాలమునకు గురుఁడగు శఠవైరిచే ననుజ్ఞాతుఁడై శీఘ్రగమన
మున వచ్చి శార్ఙ్గపాణిని గాంచి సేవించి యపుడు పర్యాప్తామృతాఖ్యనిత్య
సూరాఖ్యయును భక్తి జొప్పడ నద్దేవుఁ బ్రార్థించి వీరనారాయణపురి
కేగి ముందుగ బ్రియ మెసఁగ శ్రీరాజగోపాలదేవుని సమీపంబు జేరి
మ్రొక్కి తదనుజ్ఞ తనగృహమున ననేక । శిష్యసంఘంబులకు శఠజిద్విశిష్ట
సూక్త్యుపదేశ మొనరింపుచుండె విమల । యశము హరిదంతరమ్ముల నావరింప.

చ. ఇటు శఠవైరిసూక్తి వెలయింపుచు నాథమునీంద్రుఁ డందరా
డటఁ బను జేర శిష్యులయి ధన్యపదస్థితి నొందుచుండ నం
తటఁ బనభాగినేయుల మనంబున నిద్దర దేవగాన ము
త్కటగతిఁ బాడువారిఁ గని గాథలనన్నిటిఁ జెప్పి వారికిన్.

వ. ఇట్లు వారిచేతఁ దత్ప్రబంధంబులన్నియుఁ బాఠంబు సేయించి మున్ను వేదవ్యా
సుండును వేదంబులను బోలె నగ్గాథలకు దాత్తానుదాత్త స్వరకల్పనంబు గా
వించి తత్ప్రకారంబున రాజగోపాలదేవుసన్నిధిని దదుత్సవంబులందు నిరువురు మేన
ల్లురచే దేవగానసమంచితంబుగా నవి పాడించుచుండె నంత.

సీ. ఆమ్మహాత్మునకు మేనల్లుఁడు వెస్క ముందర నిర్ఘుఁ దగువాఁడు పరమదేవ
గానుఁడై దగఁ గురుకానాథ పుండరీకాక్షాఖ్యులిరువురు వరయఁ గృష్ణ
లక్ష్మీముఖులు నిరంతర దాస్యులు తొమ్మండుగురు గూడ దుర్జయు లురు
వానప్రస్థులను శౌనక ముఖ్యశిష్యులకు విశేషార్థములఁ గృపనుప
దేశ మొనరించి యష్టాంగ దివ్యయోగ । ధారణము మాని తాన్యాయ తత్త్వశాస్త్ర
ము దగ యోగరహస్యము పురుషనిర్ణ । యంబనెడిగ్రంథములమూటి నటరచించె.

వ. ఇవ్విధంబున రచియించి శిష్యులకు వానిం దెల్లంబుగా నెఱిఁగించి.

క. కురుకానాథునకును యో । గరహస్యము లెల్లఁ దెలిపి కమలాక్షుని న
త్వర నీకునది యొసంగెం । తు రమ్మని నతండు గడు నతుండయి పల్కెన్.

గీ. అంగము చాలంగునప్పు డష్టాంగయోగ । సదుపదేశము గాంతు నట్లు దయసేయు
మనినఁ గను లెన్న యనుచు సహస్రగీతిఁ । దగువిశేషార్థమంత యాతనికిఁ జెప్పె.

క. తనయుండగు నీశ్వరమునిఁ । గని నీకుఁ గుమారుఁ డొకఁడు గలిగెడివాని నా
తని కీవు యామునాఖ్యం । దను పేరిడు మనుచుఁ దెలియ నాతని యిచ్చెన్.

వ. ఇట్లానతిచ్చి కురుకానాథ పుండరీకాక్షు లనియెడి శిష్యుల నిద్దరిం జేరి యీశ్వర
మునికి నాయునకాశేషం దుదయించెడి మీకు నే నుపదేశించిన యష్టాంగయోగ రహ
స్యంబులను ప్రసన్నని దర్శన నిర్వాహకంబు లయిన సమస్త రహస్యార్థంబులును మ

త్పాత్రుండగు నతనికి నతిశయాదరంబున నెఱింగించి మద్భావంబువలన సద్భావు
దర్శన స్థాపకత్వంబునందు సమర్థుం జేయుం డని నియోగించి.

సీ. తా యోగధారణ తత్పరుండై కొంతవడి కడిమాని యున్నాడను దనదు
సుత యిద్దరిప్పుడిచ్చో ఖడ్గ తూణీర ధనురాది సకలసాధన సమేతు
లుదితపూర్ణేందు సముజ్జ్వల ముఖులు రాజకుమారు లొక్క బాలికయుఁ దాము
వచ్చి నాథమునీంద్రుఁ డెచ్చట నున్నాఁ డటంచు నన్నడిగి యనంతరంబ
ముఖ్య రీతిఁ దోవ నెచటికో పోయిరనుచు । జెప్ప శ్రీరామలక్ష్మణ సీతలనుచు
వారిఁగనువేడ్క నాత్రోవ వడివడిఁ జనె । నాథయోగి ప్రభావ మెన్నంగఁ దరమె.

చ. చనిచని త్రోవ వచ్చు జనసంతతులం గని మువ్వురిందు న
య్యనఁ జనిరిప్డు చూచితిరె యంచుఁ గడుం బెలు వారు చూడలే
దనవిని యుస్సురంచును దదర్పిత చేతనుఁడై మునీంద్రుఁ డిం
పున నొకచో నొడల్ విడిచి పోయెఁ జెలంగి త్రిపాద్విభూతికిన్.

వ. ఇవ్విధంబున మున్నూట ముప్పది సంవత్సరంబులు జీవించి ధాతసంవత్సర మాఘమాస బహుళ పక్షంబున నేకాదశి నివ్విధంబున నాథయోగీంద్రుండు పరమ పదంబునకుఁ జేరుటయు.

చ. వడివడి నాథయోగి చను వర్త్మము తప్పక యేగియేగి యొ
క్కెడ జల జేక్షణ ప్రముఖు లెల్లను దచ్చరమాంగ మార్గతో
నడలుచుఁ జూచి రర్హగతి నయ్యెడ నీశ్వరమౌని పొక్కుచ
య్యెడ లోగి బ్రహ్మమేధ విధి యొప్ప దహించె సశిష్యుఁడై దగన్.

వ. ఇట్లు నాథయోగీంద్రు చరమ విగ్రహంబునకు బ్రహ్మమేధ సంస్కారంబు సేసి! శ్రీరనారాయణ పురంబు బ్రవేశించి నాథమునికిఁ బ్రధానశిష్యులగు పుండరీకాక్షప్రభృతులచే నాదరింపంబడి యీశ్వరముని గృహంబున నుండెనని వెండియునిట్లనియె.

గీ. జ్యేష్ఠమాస శ్రవణతార నెలమిఁ గృష్ణ । మంగళ క్షేత్రమున ద్విజమణికిఁ దనుజ
వించి నాథార్యకటనాశ్రయించినట్టి । ఘనుఁడు శ్రీకృష్ణలక్ష్మణుఁడనెడి యతిఁడు.

సీ. దివ్యసూరులు మున్ను దేహులకుఁ బ్రపత్తి ధర్మమె ముఖ్యకృత్యమని ద్రవిడ
సూక్తుల నానతిచ్చుట నప్పనికిఁ బూని శ్రీకృష్ణమంగళ క్షేత్ర నిలయుఁ
డగు విష్ణునకు నిత్యమొగిఁ బుష్పకైంకర్య మొనరింపుచుండంగ నొక్కనాడు.
నృప భటులిద్దఱు నెరి రెండు కుసుమ్కారంబులు వెంటరాఁగఁ గోవెలయెదుటికిఁ
ద్రోవవచ్చి శ్రీధరుం జూడఁ గోరి య । న్నటను జెప్ప లూన్చి చనుమ లోని
కష్టవిధమునం గృతాచ్యుత దర్శను । లగుచు మఱలివచ్చునంతలోన.

క. తనుతన పెంచిన భటు లా | డ్చిన చెప్పుల గాచుకొని విశిష్టప్రీతిం
శునకము లుండఁగ నందొక | శునక మితరచెప్పుఁ గొనఁగఁ జూచెం గడిమిన్.

గీ. అప్పు డయ్యుపానహముల సంరక్షకా | యుత్తమయిన శునక మతిరయమున
నినద మెసఁగఁ గదియ నిరుపమగతి రెంటి | కయ్యె యుద్ధ మద్భుతావహముగ.

వ. అయ్యవసరంబున రాజభటు లిరువురు గన కుక్కురద్వయంబు సమరంబు సేయుచుం
డ నందొకటి యొకదానిచే నిహతం బగుటయు వదిసహింపం జాలక మృతశునక
స్వామి యగుభటుండు.

చ. తనశునకంబు నిప్పు డిది దర్పమునం వధియించె నంచు దా
ని నముల ఖడ్గధారఁ గణింపక త్రుంపఁ దదీశుఁ డగ్గ క
త్తినిగుడఁ జేయ నిద్ద రతిధీరత నుద్గత రోషు లౌచు నా
రని పగఁ బోరి చచ్చిరి పరస్పర ఖడ్గనికృత్త దేహులై.

వ. తత్ప్రకారం బంతయుం జూచి శ్రీకృష్ణలక్ష్మీనాథార్యుండు.

ఉ. కోరి యుపానదర్థముగ కుక్కురముల్ మృతిఁ జెంద వానికై
వీరిటు ద్రుంగి రాశ్రితుల వేదన ప్రాకృతులైన నోర్వ రి
త్తీరున యుంట శ్రీహరి కతిప్రియహేతువు గాన నేను ని
త్తీరున నుందునంచు నతిధీరత నిశ్చయమొప్ప నాతఁడున్.

క. ఆఁచేతుల జానువులం | ధరఁ దిరుగుచు విష్ణుదేవ దత్తాన్నము నీ
రసముగ గోముఖముగ ప | త్వరఁ గొని జీవించెఁ గొన్నివాసరము లటన్.

గీ. అంతఁ ద్రినగరి వంపతి కలలలో | నొక్కనాటిరాత్రి యొప్పఁ బొలుక
రంము బూడఁ గృష్ణలక్ష్మీశునకు రేపు | ముక్తి నిత్తుననుచుఁ బ్రూని పలికె.

వ. అట్లానతిచ్చిన నప్పురంబునం గలవారందఱు విస్మయంబంది యుఱువాడు శేముసై
యద్దేవు సన్నిధికిం జని యుండుటయు శ్రీకృష్ణలక్ష్మీనాథార్యుండును.

ఉ. జాను చరత్వ మొప్ప హరిదక్కటికిం జనుదెంచి యుంపటుం
లై వ్రాగి వేచి మాడ హరిపాద యుగంబునఁ జేరి భక్తి కెం
పూన నదృశ్యుఁ డయ్యె సకలోత్తము శ్రీపురుషోత్తముం ఘనం
బైన ప్రపత్తిఁ జెంతిలు మహాత్ముల కెందు నసాధ్య మున్నదే.

గీ. భక్తిచే నాథయోగీంద్రు భాగినేయు | లిరువురుందురు రంగపురీశునొద్ద
దేవగాన మొనర్పుచు దివ్యమహిమ | జగతిలో నెల్ల సర్వాతిశయత మీఱ.

వ. శ్రీరంగపురంబునకు వాయుదిక్కున మూఁడుక్రోశముల దూరఁ దనరు శ్వేతగిరి యం
దు విష్ణుచిత్త వినుతుం డగుపద్మాక్షు పనుపున దివ్యస్థానంబున విభవసంప

త్సర చైత్రమాస పూర్ణిమా హస్తానక్షత్రంబునఁ బుండరీకాక్షుండు జన్మించి నాథ మునీంద్రు నాశ్రయించి యతఁడు పాండ్యదేశంబునం గురుకాపురంబునందుఁ బ ద్మనాభానంబునందున విశాఖా నక్షత్రంబునఁ గురుకానాథుఁ డుదయించి పుండరీ కాక్షు కృపచే నాథముని నాశ్రయించి పంచసంస్కారంబులు వడసి నిట్లిద్దరు నా థముని యొద్దఁ బ్రధాన శిష్యులై యుండి యాచార్యుం డట్లు పరమపదంబున కరి గిన. యనంతరంబ.

క. పుడమి నిటు పుండరీకా | క్షుఁడు వైష్ణవదర్శనంబు శోభిలఁ జేసెం
గను గురుకానాథుఁడు దగు | నెప యోగారూఢుఁడై తదేకత వెలఁగెన్.

వ. వారిలోఁ గురుకానాథుండు దేహపతన పర్యంతంబు ప్రాంగ యోగపరుండై యాచార్య పదంబు నుచింతించుచు యూట డెబ్బదియేను వత్సరంబులు జీవించెననియుఁ జెప్పుదు రిట్లనిరి.

సీ. చోళదేశమునఁ బ్రస్ఫురిత మాకావేరిదరి రంగనగరి యొద్ద బహువిబుధ
కలితమై తగు మణల్ కాళని యెడి ప్రవిదఫుఁ జేరు దనరఁ బాడఁగ మనోహ
రము విప్రదిజ్వీసుర మగు సౌగంధి కుల్యపురంబునం దొక్క యగ్రజన్మ
నకుఁ గుమువాఁశమునం బీరోద్ధృబ్ద మాఘాది పక్ష ముఖ్యర్తి సౌమ్య
వారయుక్త చతుర్దశీ వాసరమున | రామమిశ్రుఁడు జనియించి ప్రేమఁ బుండ
రీక నేత్రుని గురుగా వరించి శిష్య | పంక్తమునందు ముఖ్యుఁడై పరగె నిల్లా.

శా. ధీరుండై గురువింట నాతఁ డెపుడుం దేహాభిమానంబు వీ
డౌరంబ్బీడి సమస్త దాస్యములు నేయుంజొచ్చి బానొక్కెడ
స్నిరాడం జని వెండి పంకమున రాసేక్వని లోలాంత్మ తా
నాంఎం దమ్మని బాలపుత్రికలఁ జేవం ద్రోవి తెచ్చెం దడిన్.

వ. ఇట్లెట్టుపు రాడబిడ్డల నింటికిఁ ద్రోచి తెమ్మట చూచి పుండరీకాక్షుండు తద్వృత్తాం తంబు తన పుత్రికలవలన నెఱింగి యితండు దేహాభిమానంబు సవాసనగా వదలి యాచార్య కైంకర్య నిష్టాగరిష్ఠుండై యున్నవాఁ డని యమ్మహానుభావునకు నశే ష విశేషార్థంబులు కృపచేసి వైష్ణవదర్శనంబు నకు నీవు నిర్వాహకుండవై యుండు మని యానతియు నిట్లనియె.

క. విను విశ్వేర మూనికి నొక | తనయుం డుదయించు నీవు తదుయక దయానా
తని వైష్ణవ దర్శనమున | కనుకూలునిఁ జేయువలయు నఖిలార్థములన్.

క. యామునముని యను పేర | ధీయుతుఁడవ కొనఁగ సదుపదేశంబున ని
స్సీమిత వైష్ణవదర్శన | మీ మహి వర్ధిల్లఁజేయు మీవు నిపుణతన్.

వ. అమ్మహాచార్యుఁ డగు నాథయోగీంద్రుం డిట్లానతిచ్చి నాచార్య వాక్యంబు నెంచి

ర్చుటకు వారిఁ గాలంబు చాల దది నియమితంబయ్యె నని చెప్పి యంత.

క. గురుఁ డగు నాథ మునీశ్వరు । చరణాంబుజ చింతనంబు సలుపుచును నొసల్
దోఁగి మహాత్ముం డగు పుం । డరీక నేత్రుండు పరమధామము జెందెన్.

గీ. గురు వియోగదుఃఖ మరసి సహించి శ్రీ । రామమిశ్రముఖులు ప్రేమ గురుని
మేని కపుడు బ్రహ్మమేధ సంస్కారాదు । లాచరించి రందఱు నొనరంగ.

క. విను మంతఁ దనదు శిష్యుల । కనఘుఁడు శ్రీరామమిశ్రుఁ డఖిలార్థము లిం
పునఁ జెప్పుచు వైష్ణవ ద । ర్శన వృద్ధిం జేయుచుండె సద్గురునాజ్ఞన్.

గీ. వంగిపురి లక్ష్మణార్యాఖ్య వైష్ణవుండు । ముందు శ్రీరామ మిశ్రుల ముఖ్యభక్తి
నాశ్రయించెను పెక్కుశిష్యు లమితమందు । శిష్యపంచక మర్థిఁ బ్రసిద్ధమయ్యె.

చ. పరమతజేత సర్వహిత వైష్ణవదర్శనసేత యామునీ
శ్వరముని కాత్మజుండు వడి సంభవమొందఁగఁ గోరుచుం యతీ
శ్వరకృత భాష్య సూక్తులను సద్గుణసూక్తులు శిష్యకోటి కా
దరమున రామమిశ్రుఁడు యథావిధిఁ జెప్పుచునుండె నిత్యమున్.

ఉ. నాయక రామమిశ్రుఁ డిట్లు భాసిలె రంగపురంబునందు భా
ర్యాయుతుఁడై మహాత్ములు ప్రశంసప డీశ్వరమౌని వీరనా
రాయణ పట్టణంబునఁ గరంబమరెం విను నాథయోగి చం
ద్రాయత సూక్తి సత్కరల వాగ్ర విభూష్టచ కోరతుల్యతన్.

వ. ఇట్లు కొంతకాలంబు చనుటయు.

క. ఈశ్వరమౌనీశ్వరు ప్రాణ । యేశ్వరి గర్భంబుఁ దాల్చె శ్రీశ్వరకృపచే
శశ్వద్దురిత వ్యోదోషము । నశ్వర మొందెనని యెనగ నమదబ్ఞోత్సుకన్.

మ. ప్రతిశాఖాశిఖరాభిశోభి విబుధస్తుత్యార్థ సచ్ఛాంద్రికా
వితతాచ్ఛాదన విస్ఫురత్కలి సముద్వేలాభ్ర జంఝామరు
ద్గతి నాకాశ సమస్త భాగపర రంగస్వామి వర్ధిల్లె న
ద్భుతమే యబ్ధమువం మరుజ్జనన మొందుం సుప్రసిద్ధంబుగన్.

గీ. అణుతి నను మొంద నణువయి యధికమయిన । నధికమై యొప్పెద త్తెజ్జమంతరాత్మ
యానవఁగ నంచరార శిరస్యనహ శ్రుతి । యర్థమటఁ ప్రస్ఫుటంబుగనందరరయ.

చ. సునిశితబుద్ధి నేర్పరుప సూక్ష్మత స్థూలత దాల్చి కార్య కా
రణ సముదాయంబులం దనరు బ్రహ్మము బోలు లతాంగి మధ్యమ
ట్లనవికారి యానసుమ శాంతర దూషణ మొప్పనే విశే
షణమున కొప్పె కారణ మశాస్త్ర పరిస్ఫుట యుక్తి యుండఁగన్.

గీ. పడఁతిమోము తెల్లబడి పూర్ణిమేందు వి | భ్రమము సేయు విభుద శారనయన
వికసనంబు లొప్పె విమత మాననలిరో | జములు చాల ముణుఁగ సాగెనపుడు.

గీ. సృష్టి భూతత్త్వ మెఱ్ఱుఁడ శేష దేవ | ముల కటంమ్మన్న శ్రుతులనొప్పనటుగావఁ
గడుపులో దివ్యతేజము కాయు మొలయు | నాడ కాడకు మన్నుమింగనడరె మగువ.

వ. ఇవ్విధంబున మఱియు ననేకప్రకారంబుల నవస్థా విశేషంబు లొప్ప నప్పపలి
యుచిత క్రమంబున.

శా. క్షీరంబుల్ గొనుమంచు బ్రేమ ముగుపల్ చేవాత పాలింప సాం
పార న్నిల్వుము వ్రాలఁగూడదని వృద్ధాంగనల్ లక్షింప నె
వ్వారల్ నీవలె భీతిఁ జెందరని చెం ప్రోఫ గ్రక్షింప న
వ్వానేరత్నము నూతన ప్రసవజన్య వ్రాగ్య ...

వ. ధాత్రిస్థకర్కాటక సంక్రమణ పూర్ణిమా శుక్రవారంబున మిత్ర గ్రంబునందు శ్రీప
ద్మారాయణు సింహాసనాంశంబునఁ గుమారుం గాంచుటయు.

శా. గర్గస్పృష్ట శశాంక ధవళ మాణిక్యస్ఫురి ...
గర్భాగార చరప్ప గూ కదన ...
స్వర్గస్త్రీపము కాంబుగల్ గడలు మించ ...
ద్వర్గో ద్యత్కుమతా ప్రసంధ తమ ... ముంబు ... గ్రఁ.

వ. అప్పుడు పగువా రుచితక్రియ్యం బొనరించి బాలుఁ బోషింపుచుండ.

గీ. రామ మిత్రుఁ డీశ్వరముకిఁ బుత్రుఁ | ... ముగట విని సముత్సుకుఁడయి
వచ్చి యుచితరీతి బాలు ... | హార్త వాక్తి ... లాముమంటె.

వ. జనకాలంబునఁ జన్మాంకనంబు ... నామ ... ప్రాశ ... లోప న
యనంబు లనియీ కాలుగుకర్మంబు ... కర్మంబులనైన బ్రాహ్మ
ణునకుఁ జన్మాంకనం బవశ్యకర్తవ్యంబు గావున శ్రీరామ మిత్రుం డీశ్వరముని చె
ప్పినట్లు సముచిత ప్రకారంబున జాతకర్మంబు సేయించెనంత.

సీ. ద్వాదశదినమునఁ దనయుని శాయ ... ... ములపు తీల
సమ్మార్జన మొనర్చి సమ్మతిఁ ... మూలమంత్రము జపంబున జపించి
తలఁ గరతల ముంచి ద్వాదశాక్షరి జపించి ... పావ ...
నోకవాక్యావాద్యము మొలయించుటకుఁ బ్రక్తమగుట ... మధురబూర్వ
విధుల వరిడి ... | ... ము ... మూయ
నాఖ్య రామమిత్రునకుమ నీశ్వర | ముని పాదంగఁ బెట్టెఁ బుత్రకునకు.

వ. ఇట్లు నామకరణం బొనరించి పెంచుచు ద్వితీయాచంద్రుండునుం బోలె దినదినప్ర

వర్ధమానుం డయిన యామునాచార్యవర్యుని యథోచితకాలంబుల నన్నప్రాశనా
దికర్మంబు లాచరించి యుపనయనానంతరంబున నొక్క వేదవిదునొద్ద వేదంబుఁజ
దువ నియోగించిన.

ఉ. మొదటిదినంబునం గురుఁడు ముందుగఁ జెప్పిన వేదవాక్యముల్
చదివెను యామునుండు పలుకన్ మఱునాఁడు గురుండు వానిసాం
గోపనఁగఁ జెప్పఁ బూన నిదియేమొ యిటులొప్పునె చెప్పవేమనం
బిది పయివాక్యముం దెలుపు మింకనటన్ బడిరామునం డటన్.

క. వెలుఁగుపడి వేదవిదుఁ డ । ద్దిర చిన్నటిచదువు నేను తిరుగఁ జదుఁ
క్కలితేదా బుమబెనవపు । దెరువు విమవు మిచట నాడఁదీరదునీకున్.

మ. అని శంకించియు మున్న కోరె నిది తథ్యంబందు వాక్రుమ్మనా
తని తీ రారసి వక్త యట్లయిన వత్సా నిన్న నీకేను జె
ప్పిన వాక్యంబులు చెప్పు నావుడటు చెప్పెన్ సుస్వరం బొప్ప యా
మునుఁ డవ్వాక్యము లొప్పె యుక్ సుజను లామోదంబు నందెందఁగన్.

క. ఒకసారి చదివి మఱునా । టికిఁ దప్పక చెప్పె నది గడించిపని గదా
సకల ధరాస్థలి నిటు చే । సిన శక్యము గాదనిరి పురిం ద్విజు లెల్లన్.

ఆ. సాటిబాలు రెల్లు చదువుబాలకుఁ జూచి । నూఱుమాట్లు చెప్ప నోటరాదు
వాక్య మొకటియైన వచియిల్లు చదువు ట । బ్బుర మటంచుఁ జన్నుబోయి రంత.

మ. అట సానంద మెలర్ప యామును నుపాధ్యాయుండు గీర్తించి కౌఁ
గిట దింకారఁగఁ జేర్చిచేర్చి క్రమయుక్తిన్ నాల్గువేదంబు లొ
ప్పటఁ జెప్పం గలచిప్పలంబులనె వేదంబంతయు న్నేర్చి యు
త్కటబుద్ధిం జదివెం దదంగముల జేకొన్ యామునుం డప్పుడున్.

వ. ఇట్లు వేదవేదాంగపారగుం డగునుమానుం జూచి సంతుష్టచిత్తుండై యీశ్వరముని శా
స్త్రాభ్యాసంబునకు మహాభాష్యభట్టనియెడి యొక్కవిద్వాంసుని కప్పగింప నతని
యొద్ద యామునాచార్యుండు సమస్తశాస్త్రంబులు చదువుచుండె నంత.

శా. చోళక్ష్మాపపురోహితుండు విబుధస్తుత్యా నవద్యావిద
ద్యాలక్ష్మీజిత భూతల ప్రథిత విద్వచ్ఛ్రేష్ఠుఁ డుత్కృష్టశా
స్త్రాలంకారవిశిష్ట వైభవుఁడు నిత్యం బక్కడాచార్యుఁడన్
భూలోకంబున సుప్రసిద్ధుఁడయి యొప్పుం బ్రాజ్ఞుఁడుం డున్నతిన్.

ఆ. అతనికిఁ బుట్టిన యధికవిద్యాబంధు । లెట్టివారలయినఁ బట్టుపడక
పోవు యుక్తి నిట్ల భూతపూర్వస్థితి । నఖిలసభలఁ బూన్పఁ దగును జెలగ.

చ. అతనికి నోడి చోళభువి నందఱు పండితు లేటయేట సం
మతిపడి యప్పనంబులు క్రమంబున నిచ్చుచు నుండు రెట్టిపం
డితులును దన్ముఖంబుఁ గని డెందములన్ గలఁబొందియుండు రా
నతులయి రాజ సత్కృతజనంబుల విద్యయ జయ్య మేరికిన్

సీ. వడినట్టి యక్క యాళ్వానుచే నయ్యేటి యప్పనంబులకయి యర్థభటులు
పంపఁగాఁబడి బహుపండితులను బీడపెట్టియును గ్లాని పేదయైన
భట్టు నయ్యారి కరికట్టిన ధనమేమియును లేమిలేమి నయ్యనఘుఁ డొంటు
బల్కనేరక భయంపడి వడంకుచునున్న యామునాచార్యుఁడు పరమాదరమున
బుణము వీరమున్న గణుతించి యిచ్చిరే। యిట్టిబెట్టులాడ నేమిహేతు
వనుచు భట్టువలన నవ్విధంబంతయు। విని విషాదకోప వివశుఁడగుచు.

ఉ. కవులము మేము కేవలము గాము టకేవల తంత్రశాస్త్రవై
భవులము మేముగాము తలపన్నది పాలవతంస సత్సభా
టవిఁ జటులాపదానయుగ టన్నాలివాది మదేభగర్వగా
రవశమనక్షమోక్తి నఖరస్ఫుట సింహుల మంచు ధీరతన్.

గీ. సంస్కృతోక్తి నొక్కచక్కని యార్యపై। వ్రాసి వీఁకొసంగ వలయు ధనము
నుట్టె నాడదీనిఁ బూనిపురోహితు। నకు నొసంగ నతఁడు నమ్ముఁ డనుచు.

క. ఆపత్రిక నటు వారల। చేపట్టియుఁ గొంచుఁబోయి భటు లదిఁజూపన్
భూపతి పురోహితుం డవ। లేపంబున దానిఁ జదివి లీల వెలయఁగన్.

ఉ. చదివినదాని యర్థము పొసంగ నెఱింగి కలంగి తత్సభా
సదు లదురేమి లేకయిటు సంస్కృతవాణి లిఖించినట్టి యు
న్మదుఁ డెవఁడొకో కల్గెనఁగి మాదగు కాలము బుద్ధి మాకు నీ
సోదవున దీనఁ జూతుఁడని శోంసిపుతోడ రహస్యభాషలన్.

చ. అపుడది యంతయుం దెలిసి యద్భుతమం బటురోష మొప్ప భూ
మిపతిపురోహితుండు సభ మిన్నకయున్న బుధవ్రజంబు ను
గ్రపుగతిఁ దేఁజూచి యులుకం బొమముడిచి చెట్టునవ్వి ని
ష్కపటత దోఁప నబ్భటులఁ గన్గొని యిట్లని సాంత్వనోక్తిచేన్.

వ. ఇప్పత్రంబు.

గీ. వ్రాసినట్టివానిఁ జూచితి రానవా। తెలుఁగుదురె యటంచు నరవిఁ బలుక
పారిపోఁడు వానిఁ బట్టితెచ్చెదము రా। జాజ్ఞవేగ నొసఁగు మనిరి భటులు.

వ. అనుటయు నప్పురోహితుండు.

శా॥ ఆమ్మాటల్విని లేచి చోళనృపునభ్యాశమ్మునం జేరి ప
త్రమ్మం జూపి తలంపఁ బండితులతంత్రం బింతయుఁ౯ హానిరూ
ధమ్మై చొప్పటికిఁ బట్టితెచ్చి తగుదండం బీవు సేయింపకు
న్నమ్మా పెద్దతనంబు దక్కదని దైన్యంబొప్పఁ జెప్పెన్నడి౯.

వ. అయ్యవసరంబున.

ఉ. రాజపురోహితోక్తి మనిరాకరణ క్రమసూచకోక్తుల
వ్యాజగతిం బఠింపుచు జవంబున దాని సహింపలేక వి
రీతయుపత్రలేఖకుని నీడిచి తెండని రాజు చెప్పినన్
లోజాడు నబ్బటుల్ చని రనూనగరుత్మగవేగ మొప్పఁగ౯.

గీ. అని మహాభాష్యభట్టుని సన్నిధాన | వర్తియగు యామునునిఁ జూచి పడిగ లెమ్మి
నిమ్నఁ జోళ నృపాలుసన్నిధికి గొని చ | నంగ నిటవచ్చితిమి రమ్మనావుడప్పుడు

చ. వినుఁడనంబు దోఁప నిటువిల్వఁ బురోహితుఁడేప కింకచే
నరపతి పిల్వఁబంపె ననునమ్మతి నిప్పుడె పోవనేల ను
క్కునయుని లోఁదలంచి వడిగూముడు డిట్లని వారిఁ జూచి యీ
త్తరమిదెఁ జేమి చెప్పనొగిదా యనియంపరు నిక్కజంబుగ౯.

క. మీరేలికయాజ్ఞకఁ గ్రమ్మి | ధాయకమే మాకు వేంచేనమున మముఁ గొం
పోయెడిపని వచ్చితిరటు | పోరేగుడు మీరు నృపతి యొద్దకు మరల౯.

ఉ. అనుటయు వారు మాటలాడక కావుట నేనిఫలంబు లెమ్మ ర
మ్మని చిఱుబట్టు నింక గలయంపకుఁ డైఁబడకుందు రేరయం
బున పునమేగి రాజుకడ భోజనవిప్పుఁడు తెల్పిరంచి వెం
టనె పను వెంక మద్దటభటప్రతతిం గొని యంచనుగ్రత౯.

క. అంతటితోఁ బలుకుచుఁ జను | చుండఁగ నమ్మాటలేమియును వినపట్టు
డ్డంపతి యామునుఁడుం గుఱు | దండమెలఁగె నెలయెల్లఁ దల్లడమందె౯

క. ద్రుతగతి భటులరిగి పురో | హితయుక్తుఁడై తనయి భూతలేశ్వరునకు ను
ద్ధతగోష్ఠ లగుచు నిట్లని | రతి విస్మయయుక్తి నందరాలించి విన౯.

క. ఒడయఁడుగాఁ డితఁడు మా | కొడఁబడ మియాజ్ఞ కేమరెయోచను మనుచుం
గడునీసడించె నిన్నుఁ | బ్బుడు తఁడు చావునకు జంకబోఁ డనితో చెల౯.

వ. శ్రీమహాభాష్య భట్టోపాధ్యాయుం డనేకశిష్యులతో నతనింగాచి యున్నవాఁడు మే
మిమ్మపురము యెగుట నతనిం బలాత్కారంబునఁ బట్టి తేఁజాలక దేవరకత్తెఱంగు
తెంగింప వచ్చితిమి తావకాజ్ఞోల్లంఘనం బెచ్చోట నవశ్యం బశుకంబునుం గాదె

చిఱుతఁడని యుపేక్షించితిరేని శావక గానవంబిగ నెల్లచోటులం జెల్లనేరదని యొ
త్తిపలికిన నప్పలుకు లాకలించి యబ్బటులతోఁ జోళనృపాలుం డిట్లనియె.

క. ఎవఁడు పత్రమిట్టు లెవ్వో లిఖించె వాఁ । డెన్నియేళ్లవాఁడు కొన్ని విద్య
లైన నభ్యసించెనా నిరక్షరుఁడ త । ద్వృత్తి యెద్ది వానివిధము చెపుడ.

చ. అనుటయు వారలిట్లనిరి యామునజాముఁడు వైష్ణవుం డతే
షనుకుఁడు భట్టపండితుని సన్నిధి శాస్త్రములిప్పు డభ్యసిం
చు నిగమముల్ షడంగములు ముష్ఠగవచ్చు నటంచుఁ జెప్పి రా
తను పదియేళ్ళ బాలుఁడది దప్పిన ద్వాదశ వత్సరుం డగుఙ్.

ఉ. చేరలమీఱు కన్నుఁగవ చెక్కులు నిద్దపుటద్దముల్ బొమల్
మారునివిండ్లు వక్త్రము నెలం దులకించెడి సూక్తి యుక్తులె
వ్వారి కజయ్యముల్ చిఱుతవాఁడని లక్ష్యము సేయ కిప్పుడీ
పూరక యుండఁగూడదు నృపోత్తమ యత్నమొనర్పు మిత్తఱిఙ్.

క. అని భటులు విన్నవించిన । ఘనతేజోవంతుఁ డసదుగా దీతడు వి
న్నని చులుక సేయరా దీ । తని వని కృతనిశ్చయుఁడయి ధరణీశుండుఙ్.

గీ. పల్లకిని దగువారిని బనిచె నమ్మ । హాసుభావుని దోడితెమ్మనుచు నవ్వ
డది రొమలింగి సభాసదు లద్భుతపడి । రచ్యుతాంశులుగారె ధరాధిపతులు.

వ. ఇట్లు పనిచి యబ్బాభకాంతుం డంతిపురంబునకుం జని తన యగ్రమహిషియుం దా
ను నిష్టగోష్ఠి నున్నయెడ యామునా చార్య ప్రశంస ప్రసంగసంగతం బగుటయు
రా జిట్లనియె.

సీ. ధరఁ గలపండితోత్తము లక్కి యాళ్వానుతోఁ దర్క శాస్త్రయుక్తులఁ బ్రసంగ
మొనరించి విజితులై రోడిపారిరి పిన్నపాపఁ డీతఁడు యుక్తిపాటవమున
సామాన్యపండిత జనులతోనైన వాదము సేయలేఁడు విద్వజ్జనేశ
కంఠీరవుండు లోకప్రసిద్ధుఁడగు పురోహితుఁడతు ననురూపయుక్తు
లొపఁగఁ జాలు టెట్టులొప్పు నటన్న । ఆంగి బలికె బాలుఁడని నిరాక
రింప తగఁడు యుక్తి రెంపున మీర । యుంచు నీవునంతయుంత వలదు.

క. అని మన్యక్తంబుగ నె । న్నిన నద్భుతపడుచు నిట్టిచెలితనమ్ముఁ బ
ల్కిన ఫలమేమి పురోహితుఁ । గని యెరిఁగి గెలువనతము గావలె నపుడుఙ్.

క. పతిమాట నైగొనక యం । ద్యతిత పురోహితుని గెలుచు టాశ్చర్యంబే
తొతి నవ్వులాగ జనతే । రతికాయ విద్యాని కేటుఁడని తప్పుటయుఙ్.

క. రా గౌడఁబడ నమ్మటం । బిజాలకంతుఁ బల్కు కటికని న

వ్యాజక్రియ నొప్పఁగఁ ద । ద్రాజానన మరల బలికె రహిరోషమునన్.
గీ. వాదమున బాలుఁ డోడిన వసుమతిఁ దన । దూర్చెలలు నేను సేతు నీయంగణమున
ననుచుఁ బూని ప్రతిజ్ఞ సేయఁగ నృపాలు । డావరాద్భుతములు దగననియె మరల.
క. బాలుఁడు గెలిచిన పలుకుల । కేలా నీకర్ధరాజ్య మిత్తు నిజముగా
మేలకటు గాదు నావుడు । లోలనయనయప్పుడప్పలుకుల కొడఁబడెన్.
సీ. జనపతి ననుపుడుఁ జని పగువార లాందోళిక యెక్కి రండు వడినను చు
పినయము మెలర్ప యామునుని ప్రార్థింప నప్పనికొప్పి యెక్కఁడు చతురపలదు
వలపని తోటివారలు కూకలిడ మహాభాష్యభట్టుఁడు పిన్నపాపడిట్లు
పోఁగూడదని తలంపుచునుండఁ బల్లకి నెక్కి గ్రక్కునఁ బ్రోవ నిక్కి నిక్కి
పార్శ్వములఁ జూపకులు పైపయిని జూడ । నరిగి సభయొద్దఁ బల్లకి నరసి డిగ్గి
నకిచె సభలోని కుచితయానమున బాల । సూర్యతేజుఁడు శ్రీయామునార్యుఁ డపుడు.
మ. ఉదితాదిత్య సమానతేజు శుభచర్యున్ యామునార్యున్ సభా
సము లెల్లం దవుదవ్వుగాఁ గని మహాశ్చర్యంబునం లేచి నిం
పారం జోళనృపాంతి కాసనమునం దూహించి కూర్చుండె వి
ద్యాదిక్షేం బ్రాప్తిదనివాపోత మతఁడు వ్యగ్రేపు పొంగల్ గనన్.
వ. అయ్యవసరంబున.
ఉ. యామునుఁ డప్పుడట్లు దనయానతి ప్రోయక వచ్చుట న్మదిన్
బ్రేమ పలిర్పఁ జోళధరణీ విభుఁ డాసభ కేగుదెంచి తే
జోమహితుం గుమారుఁగని చోద్యము నొంది నృపాసనంబునం
భామలు చామరంబు లిడపాడిగనుండె వివాదకాంక్షియై.
క. బాలుఁడు జయించుటకుల । తూర్మలలనుని వేడుచున్ పరమప్రీతిన్
జాలస్ఫుట రంధ్రముల న్ప । పాలునతియు దాచుచుండె వారలనటన్.
గీ. విద్యలనుమాటలేక నుద్వేలమతుల । శిష్యులగు పండితులు దనుఁ జేరి గొలువ
యక్కియాళ్వాను వచ్చె సభాంతరమున । కొదిగి సభికులు లేచి బహూకరింప.
వ. ఇట్లు వచ్చి తగునెడఁ గూర్చుండుటయు రాజపురోహితు నతనిం గాంచి నెఱింగి యా
మునాచార్యుండు చోళనృపు నుపలక్షించి యిట్లనియె.
చ. ఇతనికి మాకు వాదమిటు లిప్పుడు చెల్లెడి పక్షపాతసం
గతులు దలంగి యుక్తమధికత్వము దేర్పడఁ జెప్పునట్టి పం
డితులను నిక్కమేరిచి గణింపుము వాదము చెల్లు చోట్లని
గతి నావరింతు రెవ్వరును వాదన కీవటు సేయు మిర్మ్యాదన్.

గీ. అనిన శాస్త్రవాదమునఁ బురోహితుచేత । గెలువఁబడని పండితులు ధరిత్రి
లేరటంచు నున్నవారిలోఁ గొందఱు । చేర్పరించె నటనరేశు డేర్చి.

క. పలుమాఱు పురోహితుచేఁ । జలమున జితమగుచుఁ గడు విషాదంబున ధీ
లిబుపండితబృందము గ్రమ్మిఁ । దృఢమర బాలునకు జయముగోరుచు నుండెన్.

ఉ. రాజసభాంతరస్థలిని రాజిలు యామునమానిచంద్రుఁ డీ
రాజపురోహితుండునను గరంబెటు వాదము సేతురో కొ… తే
యోజను ముందువాక్య మెవరొప్పఁగఁ బల్కెదురో యెందు త
ద్రాజసభాస్థు లందఱుచితస్థితి మానముఁ బొంది చూడఁగన్.

వ. నిశ్శబ్దముగా నున్నయెడ రాజాజ్ఞ నవుజ్ఞాతుండై రాజపురోహితుండు యామునా
చార్యున కభిముఖంబుగా దిరిగి యిట్లనియె.

ఉ. బాలుఁడ నీవు శాస్త్రములపాటవ మేమియు లేనినిన్ను నే
గీలు జయింపఁ బూన నగరే నగరింగలపండితాగ్రణుల్
మేలమె నీవు ఘనబుధు మెచ్చితి నన్నుఁ జయింతునంచు భూ
పాలసభం బ్రమాణపడి పల్కితి నిప్పుడు చూచి యుర్వరా.

సీ. అని యాట్టహాసనిస్వనము మొప్పఁ బండితమ్మున్యవనియె లోకాయతకమైన శాస్త్ర
యుక్తిను మాటిమాటికి నీవు చెప్పిన వానికే ఖండింపవలయునట్లు
నీవు ప్రారంభింపఁగ నేరవైతేని నేనవ్వంగి యుక్తిత్రయంబు చెప్ప
దోషింపుము కిరస్తాడనంబు పణంబు వావుతు యామునుఁ డిట్లంబు
సభికులంటలు వింటిరే సరవిలోకి । కమున యుక్తుల మూఁడు పొంకమున సేమ
చెప్పెదను వాని నిపుడు మాపింపశాస్త్ర । వాదమునరింతు నభ్యులాలింపవలయు.

క. అనుచు యమ్మాట కప్పుడు । జనపతియుఁ బురోహితుండు సభికులు నల్లా
నని యనుమతుఁ దలలూచిరి । యనుమతి లేవో యామునుఁ డంతన్.

వ. పురోహితు నవలోకించి యిట్లనియె.

క. నీతల్లి వంధ్యగాదు । బ్భాతలపతి సార్వభౌముఁడు నృపభా
ర్యాతిలకంబు పతివ్రత । యీతెఱఁగున మూఁడుయుక్తు లివి తెలియు దగన్.

సీ. అనిన నిరుత్తరుఁడై నవ్వియూరకయున్న పురోహితు నుదిత మొప్ప
గనియిట్టులనియె యామునుఁడు మూఁడైదేడు శాస్త్రయుక్తుల సత్యసమ్మతమున
వాదమొనర్తుము వసనంబు సమస్తశాస్త్రములందు ప్రశస్తరీతి
బూర్వపక్షమె ముఖ్యముగ గొంతసేపు సిద్ధాంతనిర్వాహకముపై కొంత
సేపు నిర్వాణ వాచాలతేమయుక్తి । పాటవంబున యుక్తి చెప్పెట నతఁడు

తెలిసి గావున మామకసింధయంబు । దవరి గనుఁగొన శాస్త్రవాదంబు సేసె.

ఉ. యామునసమ్యగీరిత సమస్తను శాఖిల శాస్త్రయుక్తులం
దేమియునించుఁ దాబరిభవింపఁగ నించుకయైనఁ జాలక
య్యామును నమ్మతాంశభవుఁ డంచుఁ దలంచెఁ బురోహితుండు నా
నామత జేతి యామని నవల్పని గాఁ బఠికింపఁ జిత్రమే.

సీ. యుక్తి జయ మొకింగి యోగిపండితులు పురో । హితుడు మిన్నకుండు టెఱిఁగి యతఁడు
లప్పుడు చాలవిస్మయముఁ జెంది సంతోష । జలధి వీచిక రత్నసరణిఁ గరము.

ఉ. అప్పుడు పురోహితుం గనినృపాగ్రణి శాకశవైది కోక్తులం
దిప్పుడు కైన విరసుని జేసియు లేమగదా యిటన్న ధా
త్రీపయి జనించి వర్ధిలెడి శ్రీపతి యిమ్మహాసయ్య దేను ని
క్కెప్పుడమి గ్రామ్యమౌ టొప్పు నపుగాదనఁ జాలదు సే తదుక్తులన్.

సీ. అని పురోహితుండు వినతుఁడై పలుకని । ప్పుడు పొగుడయిన్నృపాలుఁ డప్పుడు
యామునార్య వారలందఱు బ్రహ్మరథస్థుఁ జేసి తెమ్మటకు విధించె.

వ. ఆసమయంబున యామునాచార్యుఁడు చోళనృపాలున కిట్లనియె.

ఉ. రోచిసిద వాకికెందుఁ బదమూనితి మిద్దర విూసధం కిరి
స్థాపన మీ వెలుంగుముగదా ముదివాడు పురోహితుండు నా
తోడఁ గుయుక్తి బోరి జితుండనటంచు వచించెఁ గాన యి
ట్లొప్పిన బ్రాహ్మణుండు పరమాఁజడ నప్పని మానితిం నృపా.

సీ. అనిన నచటివార లందఱు యామునా । చార్య పల్పులకు సంపద గని
కోరి బహువిధములఁ గొనియాడి రాధ్యనుల్ । సురలనుతి నవంబు వెరసి ప్రవలె.

వ. తదనంతరంబ రాజశాసనంబు సముత్సాహపూర్వకంబుగా నంగీకరించి పండితులంద
ఱు సముచితప్రకారంబున యామునాచార్య బ్రహ్మరథస్థుంజేసి పురవీధుల నమే
యా వైభవంబునఁ ద్రిప్పి వెంకియు సభకుం జని తగు తెలుంగున సమాసీనులై సమస్త
పండితేంద్ర పూజితుండై యామునాచార్యుండు బాలసూర్యుండునుంబోలె వెలుఁగు
ట కన్నులారం గనుంగొని రాజమహిషి భాష్పంబులు నేత్రంబులం దొలఁగనుల్వో
లావరదంబునం బొంది

సీ. యామునార్యుని వేగ నంతఃపురమునకు దప్పించి నని ప్లుతరక్షణంబు
సేయుంగఁ గనుగొని వెంచేసిన గురుచంద్ర యుని పేరెలుంగు సొంపారఁ బిలిచి
చేతులఁ బట్టి సంప్రీతిఁ గౌగిటఁ జేర్చి నగ్యుంతి భాగ్య మేమని వచింతు
నప్పటియుం దిరత్నాగతగురుఁ డనుచేసి యామునునకు వెరసి పరత

మున్న దారవాక్యమున భార్యతోఁ జేసి । నట్టి ప్రతిన దీర్ప నధికభక్తి
నృపతి యుక్తిహీనదిన పరితాపుడయి యా । మునికి నిచ్చె రాజ్యమున సగంబు.

వ. ఇట్లు ప్రతిజ్ఞాపూరణం బాచరించి బాలున కర్ధరాజ్యం బిచ్చుటకు రాజమహిషి సంతోషించె నంత యామునాచార్యుం డర్ధరాజ్యంబున కధికృతుండై తనపురంబునకుం జని సకలప్రజారంజకంబుగా రాజ్యపరిపాలనంబు సేయుచుండె.

సీ. విద్యావిరక్తుఁ డైవిభవ నిర్జితచోళనృపపురోహితుమాని మనోనా
రాభిరామానఘు యామునరాజపదస్థు సానందు నందనునిఁ గాంచి
యీశ్వరముని చంద్రుఁ డింపారఁ దగు తెఱంగునఁ జెల్వి యొనరించి యనుదినంబు
తత్కృపసత్కృతి దద్దయు నానంద జలధిఁ దేలుచుఁ దనుజనులు వొగడ
గొంతకాలము బుచ్చి వైకుంఠమునకు । ప్రాజ్ఞతనుకర్మ జనసూన చనఁగ సుతుఁడు
జనకునకు బ్రహ్మమేధసంస్కారపూర్వ । కముగ నధ్యయనాంత్యకర్మములు చేసె.

క. శాస్త్రత్యాగము నందన । ధాత్రిపకులజులు సమ్మతంబు నఁ జేలం
ధాత్రిం బాలింప్రమనుచ । క్షత్రుఁడు యామునుఁడు తత్పురిన్ విలసిల్లెన్.

వ. అంతఁ గొంతకాలం బరుగఁ దనపత్నియందుఁ గ్రమంబున వరరంగనాథును శొట్టపూర్ణుండు ననునిద్దఱుపుత్రులం గని యామునాచార్యుండు కేవలరాజభోగపరాయణుండై సుహేంద్ర విభవంబునం బ్రవర్తిల్లుచుండుటయు.

ఉ. యామునుఁ డర్ధరాజ్యవిభవాతిశయంబునఁ గ్రాలుచున్కి విని
ప్రాజ్ఞుఁడు రామమిశ్రుఁడు తగం విని గ్రామ్యసుఖైకసక్తుఁడై
సేమము దక్కఁ బోవ నడచెం గలయూపెగించి యింక నే
నామహనీయు వైష్ణవమతాంబుధిచంద్రుని జేతునంచుఁ దాన్.

ఉ. పామనికార్మిఁ బ్రస్ఫుటకృపార సవార్ధి యతండు పీఠవా
రాయణపట్టణంబునకుఁ గ్రక్కున బోయి విరాజితోన్నదీ
పాయిత చిత్రరత్నమయ బంధుర యామునిమందిరంబు కృశా
ధ్యాయుతయుక్తిచారిమను జెందితపోధికుఁ జూచె దవ్వుగన్.

మహాస్రగ్ధర. ఒకచక్కం రాజకార్యాను పరమతరపాస్త్యక్తశాకారలం జే
లోకశ్రేవం గ్రామకుత్సాప్యకు కయ కరశోద్యుక్తు లౌవారి జేఱం
డోకచోటం మాశ్చపూర్వాప్యుచిత కరజకృత్యోద్ధురౌవారి నొంటో
క్యాకచాయుం గర్తకర్త్రాగుదిత వచన ముద్యోగులౌవారిఁ జూచెన్.

మాలిని. వమునవర కుసంగం వచ్చి లోచూప్ప చంచి
న్నకుల హాయరతే ధోదంవిశాంతోల్ కాయుల్

పౌరజనులు గణింపఁగ వీధులం బిండియుండఁగన్,
మరలి తనకు తత్సముద్ధతమూర్తికిన్ నమించెన్.

లయగ్రాహి. ప్వాతబహిరంగణ విసారితటి దాభతర వారిరుచి మాలితశరీర చయచక్షు
స్సారసవిలోకన కృపారస వికాసిత శరీర సకలాభరణ హారసముదాయ
స్ఫారకరకుండల విదారకలనాభ్రచరమారకర గానిమిష వారకమనియ్యా
దారనుతి వాక్యరవపూరితనభోంతరచరోరులగుకూతల సుథిరగతిగాంచెన్.

తురంగఖురపుటవృత్తము. పదములధారుణిద్రవ్వుచుమోరలుపైకెడిలాలలుగ్రక్కుచు దా
మొదగక సాదులు కళ్లెములం జనవోప్పఁగఁబట్టుటకైకొనిన
త్పదవిఁజరింపుచుదివ్యులు మెచ్చనుదార విభూషణరోచులు నీ
రదచలచంచలలం దులకింపఁగ రాజిలువాజులఁజూచెనొగిన్.

మత్తేభము. శుండారంధ్ర నిరంతరోర్ధ్వ నరవాతుక్షిప్త బిందూచ్ఛటా
పాండుస్థూల మణీంద్ర వక్షతటి దాభస్వానఘాకల్ప రు
ఖండాంచద్ఘన విగ్రహ స్తనిత ఘీంకార స్వనోద్దండ వే
దండశ్రీప్రచల ద్విలాసముల మోదం బేది వీక్షించెఁ దాన్.

రథపదవృత్తము. పడిగల నలుపగు వాయువములఁ దో
ప్పడి సురపతి వరవాహనములు సా
టడగలు గొడుగులు భాసిల నర్యో
యొడలను దవతు రథేంద్రములఁ గనెన్.

పంచచామరము. ఘనుండురామ మిత్రుఁడట్లు గాంచి యించుకైన నే
గ నోకిం గదుంవశంబు గాని మర్త్య సాంద్రవ
ర్తసివ్యథం సహించి యేగి దర్ప వాగ్ఘటచ్ఛటా
వనాన్య దుష్ప్రవేశమైన ద్వారదేశముం గనెన్.

మత్తకోకిల. చూచివైభవ మెంతగొప్పని చోద్యమొందక సొచ్చి దా
పేచి మెల్లన సేగినాలుగు విప్రకక్ష్యలు దాటి లో
గా చగాఁబడె యిందు పత్తిలి యామునార్యుని యాజ్ఞకై
కాచియున్న యనేక ధర్మ్యాధికారులం గని మెల్లనన్.

ఇంద్రవజ్రము. దారాధికార ద్వారము దాటి పోని
రేవంత వర్ణాభ్యాని సేవ జూతుం
బోవల్లగా దిగతిఁ గోలదంచుం
భావించె నాండారుఁ డుపాంశు మార్మ్ఁగన్.

మంగళమహాశ్రీవృత్తము. పాకశాసనముఖామరవంద్యుఁడు కోయని కాకకరుణాశ్రితవృత్తిం
శ్రీకామమహాత్మ్యుఁడు వేఁడుచు పాదయుగీనిష్ఠుఁడు శ్రీవరుఁడు శ్రీరా
రామప్రతిపాదమునందున మనసిడ్డి పొందుచు పలుపలుమందుగ వేడెం
శ్రీకరుఁడప్పుడు ప్రార్థనముగ్రోలి విశ్వరుంబలికెనిట్లనియెన్ దా ౹౹.

ఉపేంద్రవజ్రము. అలర్కుఁ డాకంబు ప్రియంబుగా నే
మురారి నాహింతయు ముఖ్యవృత్తిం
బొలంగి పొమ్మిచ్చుట దూరరా ద
న్యా లింగనం బాతఁడు నాదిచెప్పెన్.

తరల. అనుటయున్ కులధర్మ కార్యమటంచు ప్రీతిలి యాతనిన్
వినయమొప్పఁగ నాఁడి కిడ్డఁడు వేగఁబోఁగ గురూత్తమం
బెవరుఁ గొంత యలర్కుఁ డాకము చేర్చి కీర్ణపటంబునం
దునిడి కట్టి పరాజశేఖరుని ముఖ్యశిష్యుఁడు నర్కుఁడున్.

కవిరాజవిరాజితము. పనివడి ప్రొద్దుటివేళ కొనంబని పాకకరుంగని గుప్పెడుకూ
ర నిపుడు దెచ్చితి శ్రీకర మాఱ్చి కరంబు దిరస్థితి వండుకొటం
చును ముదితం విశ దీసినవం బని యాపుచు దానినొసంగిన నాం
డన మొంగ వాఁడి యతండది గైకొని కార్యుల చెయ్యలు సద్ధితముల్.

ఉత్సాహ. అనుదినంబు నిట్లు దెత్తు యామునుండు దీనిని
భావర వారగింపుమనట్లు లోటి సేయుమంచు న
ద్వినయమొప్ప నమ్మహాత్మ వేడి రామమిశ్రుఁడే
గిఁడుఁ దడుతు గొప్ప పాకగృత్యకారి కూరిమిన్.

నర్కుటము. అనుదిన మాతఁడిట్లు వినయంబునఁ దెచ్చుటకూ
రమగఁడుఁ గూర్మిదోషఁ బదిలంబుగ జేర్చి వెనం
బనిపడి వానినుండి దగ పాకకరుండును యా
మునుఁ డొగి వారగించుచును పూని దొమ్మర్చఁ దమిన్.

వసంతతిలకము. శ్రీరామమిశ్రుఁ డొగి సద్విరమాత నిత్యం
బీరీతి వాఱుంగాం బద్యాడ నిచ్చుచుండం
బీదివ్య దేముకుడై దెద మత్తు రంధుం
బౌంతనై లోకమునై ధనుమత్త వృత్తిన్.

ద్రుతవిలంబితవృత్తము. ఇటుసితం బొనిచ్చుచు నొక్కనా
డటుఁ బోక మహామతి వాఁడు

త్కటు మునఃపఠితాత మెలర్పఁ బ్రి
స్ఫుటమతిం దలపోసె యథార్థతన్.

మత్తకోకిల. అయమానము లిట్లు వేసర కాదరంబున నిత్య మి
ట్టూర నిచ్చుచు నుంటి చెప్పని గోరవచ్చితి వంచు నె
వ్వార లెవ్వడు బల్కి రిప్పలు వైభవంబులఁ గూరు సం
సారికుల్ హితమేమియుం గనఁజాల రుద్ధతవృత్తులై.

ఉపేంద్రవజ్రము. అలర్కశాకంబు ప్రియంబటంచుం
దలంచి యేఁ దెచ్చితి దానఁ గొప్పం
దలంప డియ్యామునుఁ డివ్విధంబౌ
కలించఁ జేసూఁజ దేశార్య మెట్లుఁ గాన్.

సీ. అమిత వైభవముల నాత్మహితంబగు పనిసేయమఱచి యామునుఁడిదు మెలఁగె
నితని సన్మార్గసంగతుఁ జేయ మానసుట్కి మునుండి నేనిటు కాచియుంటి
నెన్ని నాళ్ళకుట్కర సేవొనంగుచున్న నిబ్బంగి నెవ్వరు నేమి యనరు
గావున నింకశాకం బిట్లు దెచ్చుట నాగ్గె దునాళ్ళు మానంగ వన్న
కారణ ద్విజైన యామునాచార్యుఁ డర్థిఁ । బిలువనంపెడి యంచు లోఁదలఁచి నిశ్చ
యించి యట్కరదేశట తాఁ జెయుండె । నరవిగొరవేర్పడలచి యాచార్యమూర్తి.

వ. అట్లు శ్రీరామమిశ్రుండు చతుఃపంచదివసంబులు ఇచ్చి తన్నెవ్వరు బిలుచుట లేక న్నే దాన చనిచెదనని వెండియు నలర్కశాకంబు గొని యప్పటి యట్ల పాకశాల కరిగిన నమ్మహానుభావుం జూచి పాకకరుం డిట్లనియె.

గీ. యామునునకు నిష్టమని నీవితెంగి యి । న్నాళ్ళనుంచి తెచ్చి నాలుగైదు
వాసరములనుంచి కడఁ గూరదేకున్కి । కేమి కారణము బుధేంద్ర చెపుమ.

చ. అనుటయు రామమిశ్రుఁడిటు లానతియిచ్చెను యామునార్యభ
వ్యునిగ దలంచితే ననుసమున్నతి నిప్పని సేయ మాన నా
మనసిటు లేశకాంక్ష తలువాలును దర్పము యంబు గాదియుం
టి గనుము నట్లు చెప్పి మగుడెన్ వెలపాకకరుండు చూడఁగన్.

వ. అంత నద్దినంబున భోజనావసరంబునఁ దచ్ఛాకంబారగించుచు యామునాచార్యుఁడు పాకకరుంబిలిచి సాదరంబుగా నిట్లనియె.

గీ. అరగెలలనుంచి యనుదినం బిచ్చితి । కూరచెట్టు దీవుకోరకున్న
నదుయనాల్గుదినము లెడజేసి తెచ్చితా । తిరిగియట్లు సేయు హేతువేమి.

గీ. ఇంతపర్యంత మిది తెచ్చి యిచ్చినట్టి । యుండి రీకాని నదిదేక యుండ నిప్ప

మేమివచ్చుట వినఁ దగనేని చెప్పు మనుచు యామునుఁ డిట్టులనియె నతఁడు.

ఉ. కారణమెద్ది చెప్పక యొకానొక వైష్ణవుఁ డెచ్చి నిత్యమి
క్కూర ప్రియంబు మీకనుచుఁ గోరి యొసంగుచు నొప్పుమెచ్చుటం
జేరక యాతఁ డీనదుసు జేరెను చెంచియ నేఁడు సేనుఁ దత్
కారణ మేమటంచు నడుగం గనరెం దను వీర్చుచుంటినన్.

వ. అలక్కూరాకం బిచ్చు మరలి చనుచు నమ్మహాత్ముండు నాతో నిట్లనియె.

క. యామునభట్టుఁగాఁ దలఁపకుఁ । మా మేమిటు సేయ మాన మామును గురు
స్వామియనుజ్ఞను సమయం । బేమునిరీక్షింతు మనియె నెద్దియుఁ బలుకన్.

క. తమువృద్ధుఁ డయ్యె వడినీ । యొడఁగూరిమి వచ్చి కాక మిచ్చుచునుండం
బనుగుఁ దనంబున నెక్కుడఁ । బడియుండెనొ కూరదెచ్చు పతి కన్యుడనిన్.

ఉ. అనవుడు యామునార్యుఁడు మహాద్భుతమొంది యలక్కూరాక భ
క్షణమునఁ గొంత జ్ఞానము ప్రాణంగుట నిట్లు దలంచె నాపయిం
గనికర మొప్ప వైష్ణవుఁ డొకానొకఁ డిప్పటిదాఁక నాతెనిం
గనియలరించ కిట్లు వృథగా దివసంబులు బుచ్చు టొప్పునే.

వ. అని యూహించి యప్పాకకరు నవలోకించి యిట్లనియె.

గీ. బనుగు వైష్ణవుండు పనిచెప్పకట్లు ని । త్యము తు కాక మొసఁగనయారియె మాన
మనక గొనుట యుచిత మగునె యఘ్నుని చేఁ । గూరనిట్లు పుచ్చుకొనుట వగునె.

క. కడచన్న కార్యమున కే । విడవగ చిన లాభమేమి వేగిన యెడ న
బ్బడుగగు వైష్ణవు నారసి । వడిఁ దోడ్కొని రమ్ము వైష్ణవ ప్రౌఢమిగా.

వ. అనియాజ్ఞాపించి యామునాచార్యుండు తద్దర్శనలాలసుండై యాఱాత్రి గడుపుటయు.

క. కరుణాసాగర లక్ష్మీ । వర పురుషోత్తము సముద్ర వైష్ణవ హృదయాం
తర దేశ సౌఖ్యకరమం । చిర యోగిధ్యేయ నిగమ నిత్యప్రణుతా

మాలి. సుమతవినుత కృత్స్నగుణ్యా రామానుజాది
క్రమ విరచిత సిద్ధ ద్రావిడోక్త్యాద్య వేద్యా
స్ఫురిత పరిచర్యా స్వర్గ వైష్ణవ వ్యాగేవరాంత
ప్రమశమ్మకళా విస్ఫార కారుణ్య మూర్తీ.

గద్య. ఇది శ్రీ మద్వాధూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య
కృపాపాత్ర ఆత్రేయసగోత్ర పంగిపురి సీతారామ
విరచితంబైన యాచార్య రత్నహారంబున
పూర్వాచార్యప్రశంసయందు ప్రథమ
తరంగము.

ఆచార్యరత్నహారము.

పూర్వాచార్యప్రభ.—ద్వితీయతరంగము.

క. శ్రీరంగరముఖ స్థలవి। స్ఫారవిభవలక్ష్య యోగిజనవంద్య జగ
త్కారణ నారాయణ ల। క్ష్మీరమణ జగన్నివాస కేశవదేవా.

వ. అవధరింపుము భట్టార్యుండు మాధవదాసున కిట్లనియె. నట్లు యామునాచార్యుండా
రాత్రి బుచ్చిమఱునాడు సూర్యోదయంబున నిత్యకృత్యంబులు దీర్చి స్నానాహారంబు
చుటకుఁ గోరుచుండె నప్పుడు నిర్వర్తితాహ్నికోచిత క్రియా కలాపుండై యె
ప్పటి యట్ల తచ్ఛాకంబు దెచ్చిన శ్రీరామమిశ్రుం జూచి పాకకరుండు తదాగమ
నంబు తగు తెఱంగున యామునాచార్యున కెఱింగించిన.

గీ. అంతిపురమున తాతని నాదరమున। దోడి తెమ్మని చెప్పినంతలోన మొప్ప
యామునుండప్పుడొక్క దివ్యంబు వికన। మైన స్థలమున నుండెఁ దానతనిఁజూడ.

చ. అనుపమభక్తి యామునుని యానతినాతఁడు వోయి రామ మి
శ్రున్నిగని పేదవైష్ణవుడ చూడుము నీవెత నేను దీర యా
మునుడిపుడేగి నన్నునినుఁ బొందుగఁ దోడ్కొని రమ్మటంచుఁ బం
చెను జనుదెమ్ము వేగ ఫలసిద్ధికి నీకిచటం గొఱంతయే.

సీ. అనిపాకకరుడు తొయ్యి మిగుర్పఁ జెప్పిన వినిరామమిశ్రుఁడు శ్వేలహర్ష
ముననఁగ నిట్లనియె తెమేమి మహాత్మ యామునుడు నన్నడిగెనే పుణ్యాదివన
మిది పదపదమని యేగి కత్యంత రసతిణుల నప్పాకకరుడుఁ దాను
దనరాక కోరి యింపున విజనస్థలంబున గొంటెనున్న యామునునికడకు
దగువిధంబునఁ జనుదు వతండు లేచి। సాగి ప్రణమిల్లి యుచితోపచార పూజ
చేసి తద్దివ్య తేజోవిశేషమునకు। విస్మయముఁ జెంది యిట్లను వేడ్కనిగుడ.

వ. మహాత్మా మీరెప్పుడిట్లై యిచ్చటి కుచ్చికమూర దెచ్చుచుంటిరి భవచ్ఛ్రాద్ధితంబుధ
నంబయిన క్షేత్రంబయిన గ్రామంబయిన మఱియు నెద్దియయినఁ బ్రియపూర్వకంబు
గా గొసంగి కృతార్థుండ నయ్యెదననిన యామునార్యుని మృదుమధుర వచనరచ
నా విశేషంబునకు సంతోషించి రామమిశ్రుండిట్లనియె.

గీ. వేలకోట్లకు లేదు యీమునీపెద్దల | ర్జించినట్టి ధనము చెలిమి నాయ
ధీన మయ్యెఁ గానఁ దెలియఁ గావింపఁగా | వింపవలసె సమయోచితంబు

మ. వినుమె యెవ్వారలు దేశికాజ్ఞమిగులన్ శిక్షింపఁ బాపంబు గెం
దుదు నిక్కం బటుగాన నీసమయ మెంతో కాలలం బొప్ప ని
ట్లనయంబుం గడుఁగాచియుంటి మిము నిట్లర్థించుటల్ మీధనం
బనుమానింపక మీకుఁ జూపుటకుఁ దక్కం బింతయున్ యామునా.

క. పనివడి నీపైతామహ | ధనమేమ్యాగి నీకుఁ జూపుదాఁక యిమ్మివనం
బును నచ్చుచుండు నీకడ | కనిశము వచ్చెదకుండ నానతియావే.

వ. అని యివ్విధంబునఁ దనకు ద్వారనిరోధంబు లేకుండ ద్వారపాలకుల కాజ్ఞాపించుమని ప్రార్థించు రామమిశ్రువదన సుధానదన బింబంబుగ నిజవిలోకన చకోరంబు లత్యాదరంబున నోలయ యామునాచార్యుం డప్పని కంగీకరించి ద్వారపాలురం బిలిపించి యమ్మహానుభావుండు మాకాచార్యుం డీయన యిచ్చటికి వేంచేయునెడల సమయాసమయభేదంబులు లేకుండ లోనికి రానీయవలయు నని దృఢంబుగా నాజ్ఞాపించుటయు నంత.

క. శ్రీరామమిశ్రుసంగతి | యారంభంబయిన యామునార్య మనము జ్ఞా
నాహ్లాదంబయి వీరిసెను | వారిజహితు జూడఁ బిరియు వారిజముగతిన్.

వ. అయ్యవసరంబున.

సీ. యామునాచార్య వత్యాగరంబున రామమిశ్రుండు శిష్యుని విశ్రమార్థ
మెచ్చటికేగియు నేగి యుత్తరదినోదయ వేళ నిత్యకృత్యములు దీర్చి
సిరిమించు ద్వాదశోర్ధ్వపుండ్రములతేజో విశేషప్రదీప్తమయిన
శుభవిగ్రహంబున శోభిలఁ దులసీపద్మాక్షమాలల నురము మెఱయ
విమలమగునీవు కావివస్త్రముల రుచులు | వింత చెలువుల నీన భావించి తనదు
కుశికరంబున గీతార్థకోశమొకటి | బట్టి వేంచేసి యామునుభవనమునకు.

వ. ఇవ్విధంబున శ్రీరామమిశ్రుండు యామునాచార్య గృహంబునకు నరుగునవసరంబున.

చ. సముదిత బాలసూర్య బిలసద్రుచివిశ్రుతుడు రామమిశ్రుని
ల్లమనుజా లింపునం గనిదొలంగుచునుండిరి ద్వారపాలురుం
గ్రమమున రెండు రెండు సుకరంబుగ లోనికిఁ బొందటంచు హ
స్తములు మొగిడ్చి సద్వినయసంపద చెప్పుచునుండి రొప్పుగన్.

క. హారలవినయోక్తుల కరు | దారనము కరద్విలోచన ప్రస్ఫుట పం
కేరుహముల నాద్వేలం | బై రాగిల రామమిశ్రుఁ డరిగి వసివడిన్.

ఉ. యామును డున్నచోటికిఁ బ్రియంబొలరం జనునంత నమ్మహో
ద్ధాముని దవ్వుగాఁ గని యథావిధి లేచి కృత ప్రణాముఁడై
యామునుఁ డర్ఘ్యపాద్యముల నాదరమొప్ప బహూకరించి వా
చామృదువృత్తిఁ జొప్పడఁగ సయ్యనఁ జేతులు మోడ్చి యిట్లనెన్.

క. నాపయి నిర్హేతుకకరు । ణాపరులయి మీరు మీర నాయింటికి నే
డీపగిది వచ్చుటన్నా । త్మాపత్రయ హరము గాదె ధన్యోత్తంసా.

గీ. పట్టుపుచుల భాసిల్లి నీపాణి । పంకజమున నొక్క గ్రంథకోశ
మ్ముల్లసిల్లె వైష్ణవోత్తమ దీనినా । మంబు నాకు జెప్పుమా కరుణను.

సీ. అనవు నదివిని పలుమరు సింకరసదయుండగు రామమిశ్రుఁడు కృపారసము చిలుక
పలికె నిట్లని వేదములయందుఁ బురుషసూక్తము పురాణముల నుదారమైన
విష్ణుపురాణము వేదతుల్యంబుగ భావితంబైన పరబ్రహ్మసదుప
పాదితంబులు కృష్ణభాషిత గీతలు ధర్మశాస్త్రముల నెల్లయును మాన
వంబు నంచలు సత్యోత్తమంబు లందు । నెంచి దగ్గితలివిభక్తి నెసగ సదుప
దేశపూర్వకముగా నొసఁగదగు చదివి । యుద్ధమరయుము రాద్యులు యామునార్య.

గీ. అనిన యామునాచార్యుఁ డదియుఁ దా శ్రీరామ । మిశ్రుతోడఁ జదువ మెలపు నిగుడ
నిట్టులని సె కీర్తిఁ జేయుచునోయని । రామమిశ్రుఁ డాదరముగ వినగ.

వ. మహాత్మా యష్టాదశాధ్యాయాత్మకంబును పరతత్త్వార్థమంజరియు నయిన యిప్పుఁగ
వద్గీత నాకుపదేశించి తదర్థం బానతీయవలయు దయాపరులగు మీవంటి మహానుభావు
లకు సంసారిక సుఖంబుల నిరంతరంబు డగలు వడియాత్మహితం బెఱుంగని మావంటి
ట్లయెడ నిర్హేతుకకృపావిశేషంబున నరసి యరసి రక్షించుపని స్వభావసిద్ధంబుగా
వున శిష్యుండగు నన్నుం గృతార్థుం జేయుము మనిప్రార్థించు నాథమునిపౌత్రునిపలుకు లెట్ట
కేలకు నాదంబునకు గౌరవించి యంగీకరించి రహస్యంబుగా దినంబున కొక్కయధ్యా
యంబు చొప్పున నష్టాదశాధ్యాయంబు లష్టాదశదినంబులకు గ్రమంబున శ్రీరామ
మిశ్రుం డుపదేశించుటయు.

గీ. పరులు వెలవ శుక్లపక్ష ద్వితీయమ్ము । తానుకళలు బోలె యామునునకు
ననసజ్ఞానభక్తి వైరాగ్యములు వృద్ధి । బొందెనంతకంటెకుం దలంప.

క. పదునెనిమిది యధ్యాయము । లెవనమ్మత మొదవ విని గృహేశత్వదలి నీ
రస్మృదుఁడై యామును డగ్గురు । పదముల బ్రణతుఁడయి యిట్లు పలికె దృఢోక్తిన్.

క. ధనగేహములపై మమ । తనుకర్తవ్యంబు బ్రహ్మతత్త్వధ్యానం
బని తెలియక మోహావిలు । డనదగు నే నిన్ను గని కృతార్థుడనైతిన్.

వ. ఇంకను విశేషార్థంబు తెలియింపవే యని యభ్యర్థించిన యామునాచార్యుం బ్రసాద
మధుర మందస్మిత సుందర వదనారవిందుండై కటాక్షించి శ్రీరామ మిశ్రుండు
చరమార్థంబును విశేషంబుగా నెఱింగించిన సంతుష్టాంతరంగుండై యామునాచార్యుం డిట్లనియె.

ఉ. తుచ్ఛములైన గ్రామ్య సుఖదుఃఖములన్ నరకంబు పోలికన్
దుచ్ఛమనంబు గానక దగుల్పడి ప్రుల్కితి నింతదాక నీ
స్వచ్ఛవచో విశేషసుధ పారెడుఁ ద్రావుట దుష్టకాంక్ష తా
పచ్ఛము మయ్యె తావకకృపా మహిమంబిది యార్యశేఖరా.

క. దారాత్మజ పరివారా । గారాదుల నన్నిటిని సుఖంబుగ దమినిం
డార విడచి నీతో నను । జేరన ముద్యుక్తుఁ డనయితిం గురుచంద్రా.

గీ. ఆత్మహితములుగా ననిత్యము లవిత్తు । లం బపాయసహస్ర యుతంబులైన
గేహదేహములందు సంగితుఁగు నెల్ల । పాడునూతి గుబాలునఁ బడుటగాదె.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నిర్వేదించు నాథపౌత్రు నాలోకించి శ్రీ
రామమిశ్రుండు

ఉ. ఈకడచన్న కార్యమున కీవడలం బని లేదు. యామునా
నాకడ నీకిదా మహాధనం బమరెన్ విను దానినీవు వేఁ
జేకొనుమంక నీవలన శ్రీమము వైష్ణవ దర్శనంబు ని
ర్వ్యాకుల వృత్తి భూమి వెలయింగల దప్పని సేయు సత్వరన్.

సీ. అనుటయు నయ్యాముయాచార్యుడు కడు బ్రియంపడి శ్రీపతిగుణానుభవమునకల
ప్రతికూలములగు దారకుమార పరివార మందిర ముఖ్యసంపదల నెల్ల
ఒహాతుతుచ్ఛములుగ నేర్పడ నెంచి వర్జించి యనుకూల మగుతతి వరసిగ్రహము
నిగ్రహించిన కార్య నిర్వాహకం బయ్యె నని రామ మిశ్రుడవాప్తహర్షు
డగుచు నాతని దోడ్కొని యర్థిగమన । మమర రంగపురంబున కరిగి యుదయ
కాలమున నేడ్క కావేరి గడిసి నీర । మాడి సమ్యగ్వ్రతోర్ధ్వ పుండ్రాఢ్యుఁ డగుచు.

క. పురిలోని కలిత రంగే । శ్వరు నిలయము సొచ్చి రూపవరలావణ్యా
కరుఁ డయిన రంగనాయకు । సరుదుగఁ బూజించె యామునాచార్యవరుక్.

శా. దివ్యత్వుంవరమూర్తి విస్ఫురిత సత్తేజో విశేషంబు శ్రా
ద్భావ్యం గానని నాథపౌత్రుఁడు కృపాపాథోధి శ్రీ శం సదా
ధర్మ్యం రంగపతిం గనున్నఖ శిఖాపర్యంత మీక్షించి యా
న్య వ్యాపార పరాఙ్ముఖుం డగుచు సాష్టాంగంబుగా మ్రొక్కుచున్.

వ. సముచిత ప్రకారంబున శ్రీరంగనాథు ప్రసాదంబునకుఁ బాత్రుండై యుద్దేశనెడ

నిరవధిక ప్రేమ పాత్ర వశ్యంబునఁ జెంది యున్న యామునాచార్యునకు శ్రీ రామమిశ్రులును శ్రీరంగనాథుని పాదపద్మయుగళంబు చూపించుచున్నారు.

క. మీపూర్వులచే యీనిధి । ప్రాపని యనుభవముర్వి భావింపుము నీ
వాపగిది తదేకమని । యాపదవిం బరఁగు మఖిల జనహిత మొప్పన్.

గీ. అనిన నూఁజిలి మహాప్రసాదంబని । యపుడు రామమిశ్రు నమ్మతముగ
సన్యసించె సకల సంపదల్ మృషలుగ । దలచి యామునుండు కలక దేరి.

వ. ఇవ్విధంబున.

సీ. సానబట్టిన వజ్రసామ్యము దోపఁదుకీ యాశ్రమస్థుడై ప్రీతి నెల్ల
వేళల రంగేశ విశ్రుత సద్గుణానుభవ సంజాత సంతోష మొలయఁ
దీపించు యామున దేశిక చంద్రుఁడు మహాపూర్ణ ముఖ్యశిష్య వ్రజంబు
చేరి భావించి విశిష్టభక్తి యెలర్ప నాశ్రయించిరి తదీయ ప్రభావ
మఖిల దిశలఁ బ్రస్ఫుటంబయ్యె వైష్ణవ । దర్శనంబు వృద్ధిఁ బడయుచుండె
నదియు వనిగ బుట్టినట్టి మహాత్ముల । చిత్రచరిత వింత జెంద నేల.

మ. అని భట్టార్యుఁడు బల్కె నమ్ముఁడయి యత్యాసక్తి వేదాంతి యి
ట్లనియెం సద్గుణసాంద్ర యామునుని పూర్ణార్యుడు లక్షించి చే
రిన చందం బిసుమంత జెప్పితివి ధాత్రిం వార లేనిక్క మా
రుసి యంశంబున నెవ్వ రెం దుదయమైరో యేర్పడం జెప్పవే.

గీ. యామునుడు సన్యసించఁ దదర్ధరాజ్య । మెవరిపాలయ్యె పుత్రాదు లెట్టులైరి
యారయుజ్జోళాధిపతియుఁ దదగ్రమహిషి । యెట్టిగతి జెందిరదియు నాకెఱుఁగ జెపుము.

క. అని ప్రశ్నము చేసిన శి । ష్యుని ముఖపద్మమున దనదు చూపులోలయఁగ
న్గని కూరేశ కుమారుం । డనూన కరుణాతరంగితాత్ముండగుచున్.

వ. నీ వడిగిన చందంబున మహాపూర్ణ ప్రభృతుల యవతారంబులు మొదలగునన్నియు సంక్షేప ప్రకారంబున జెప్పెద వినుమని యిట్లనిరి.

చ. పమగుణ దివ్యసూరులు కృపామతి గోదయు బ్రస్తుతించి రిం
పౌనద రమాసఖుండు సకలోర్వి వెలుంగు పారిషదులఁ బులం
బొవలుట కక్కడై యుండుట భూరి విభూతి వెలింగ నట్టి న
గ్రప్పన మగు రంగపట్టణము భాసిలు భూవలయ ప్రసిద్ధమై.

సీ. అప్పురశ్రేష్ఠమునందు భారద్వాజ గోత్ర బృహత్పద కులమునందు
కుముదాంశమున సంభవము నొందె శ్రీమహాపూర్ణార్యుఁ డతివేగమున సమస్త
నిగమాగమాదులన్నియు నభ్యసించి దా బుండరీకాక్షు నామునిఁ గుమారు
వత్సాఖ్యు సమాఖ్య నాత్మజగనె యంత యామునముని వైభవాతిశయము

గాంచి యతిగురువర న్నాశ్రయించి చాల । ధన్యుడయి శ్రీశఠారాతిదాసు(డ)నెడి
నామ్యనామంబు గను ప్రసిద్ధముగనటులె । యంగ శ్రీరంగనాథాంతరంగుడగుచు.

శా. సాత్త్వికుం డిలమీఁద భక్తవరేణ్యుం డొక్క(డు)ర్వీ వేడమిం
గానిం జట్టి కొలంత నేమి నవసంఖ్యాస్తుత్య యోగీంద్ర గో
దానాదీనుతమై యుదగ్గిరిమ భక్త శ్రేణిపారీణుల
త్యుత్సాధాలయ వేంకటాచలము భాసిల్లున్ బుధుల్ మెచ్చఁగన్.

గీ. అట్టి వేంకటగిరిఁ జెలువారు స్వర్ణ । ముఖరి తటమున సుముఖాంశమున జనించె
శైలపూర్ణాఖ్యుఁ డనెడి ద్విజప్రవరుఁడు । చైత్రమునఁ గల స్వాతినక్షత్రమునను.

ఆ. వినుతిఁ బట్టి వేదము । లను శాస్త్రములను సమగ్రరతిఁ జదివియు యా
మునగురునకు శిష్యుండై । యనూనకథ దార్ఢ్య మెచ్చఁగి యలరుచు నుండెన్.

సీ. పాండ్యమండలమునఁ బరగుగోష్ఠీపురీ శుద్ధనరసీ రశోభిత మగు
నష్టాంగ నద్విమానాంతరస్థుఁడై సౌమ్యనారాయణస్వామి విష్ణు
చిత్త పరాంకుశ శ్రీ...కవులుఁడయి వెలయునప్పురి నుద్భవించి నద్వి
జుఁ డగుగోష్ఠీపూర్ణుఁ డెడలేక వేదవేదాంగముల్ చదివి శ్రీయామునముని
చంద్రు వైభవ మరసి యుపటికి నేగి । యమ్మహాయోగి నతిభక్తి నాశ్రయించి
శిష్యప్రాప్యుఁ డగుచు దత్త్వరహస్య । ములను వడిసిసదాదాస్యములను మెలఁగె.

తే. మరియుఁ బాండ్యదేశంబునం దగుమధురాపురంబునకు సమీపంబుగా వృషభాచ
లంబున శఠారి కులశేఖర విష్ణుచిత్త పరాంకుశ గోదానుతుండగుసుందరబాహుస్వా
మి చెలువారు, నందు వామనాంశంబున నొక్కబ్రాహ్మణునకుఁ గుంభమాసమఖా
నక్షత్రంబున మాలాకారుం డుద్భవించి వేదవేదాంగ పారంగుఁడై యామునదేశికు
నాశ్రయించి సమస్తరహస్యార్థంబు లెఱింగి యచ్చట నుండు నంత

సీ. పాండ్యదేశమునఁ జొప్పడు మాఱనేరి యాళ్వారి కుద్రవద్వంశమున శుభమగు
కర్కటనామసంక్రమణా నశ్లేష మాఱనేర్చిందను నామమున నొక్క
డుదయించి గడువైష్ణవోత్తముఁడై రంగనగరి భాసిలు యామున ప్రభావ
మరసి యేతెంచి యాగ్గురున్నాశ్రయించి యున్నత విద్వాంసుడై వివిధ దాస్య
ఎరసి ప్రీతిని యాచార్యసన్నిధాన । మున వసించి యదీయవస్త్రమును దాచి
యుపయు మయ్యో యామునయోగి వరున । కతనిపై నన్యదుర్లభ మైనకరుణ.

గీ. ఘనచేరమండలంబున । నుండెడి ప్రాగ్వాక్షిదక్షిణరోహణమున భూ
మండలము ధాత్రిసాలయ । ఖండపురిని సుందరముఖుండు మణవాళ్ ధనవర్.

ఆ. అప్పురంబు ఋషిహసారపురంబున బెండుపాంము.

సీ. దానికిఁ బడమరగా నొక క్రోసు మేర నిప్పటి జనుల్ మిగుల పూన
పల్లి యందు వసించు నెల్లవేళలఁ బలు తెలుఁగుల ప్రవృత్తి గలుగుకతన
పుష్పవల్లి యనెడి పుర మొప్పు మాఘమాస మృగశీర్షమున శ్రీశబరియంశ
ముఖ్య చతుర్థాన్వయమున వప్పురమునఁ గాంచీపూర్ణుఁ డుదయించి సేమ మరసి
యొక్క పూదోఁటఁ బెంచి యందుల్లసిల్లు | పూలదండలు గట్టి సొంపుగను వాని
ననుదినంబును వరదరాజాంతికమున | కరిగి యర్పించుచుండెఁ శ్రద్ధాన్వితముగ.

వ. మధ్యాహ్నసమయంబునను బుష్పమాలికలు హస్తిగిరీశుం డగు వరదరాజున కర్పించి మరలి చని మార్గంబునం దగు భూతపురంబున మిత్రుం డగు నానూరికేశవాచార్య గృహంబున నారాత్రి శయనించి మఱునాఁ డింటికిం జనుచు బ్రతిదినం బివ్విధంబునఁ గాంచీపూర్ణుండు పుష్పమాలికాకైంకర్యంబు సేయుచుండ నిట్లనేకసంవత్సరంబు లరుగ నొక్కనాఁడు పుష్పమాలికార్పణానంతరంబున నెఱుకవ్వ నివ్వటిల్ల వరదరాజు కాంచీపూర్ణు నవలోకించి యిట్లనియె.

గీ. నీదు కైంకర్యమున కిందు నేను దుష్టి | జెందితిని యింక యెందు నింపొందు మున్ను
ధాత యుత్తరవేది సుస్థలము నొంది | దనదు నన్నర్చింపుమా దాస్యరతిని.

సీ. అనినఁ గాంచీపూర్ణుఁ డమ్మాట కంగీకరించి కాంచీనగరి నివసించి
యామునమునీంద్రు ననుపమవైభవ మరసి శ్రీదేవరాజాజ్ఞ రంగ
నాథుకడ జని యామునగురుచంద్రుని నాశ్రయించి [illegible] యెల్ల దగిన
భంగి సేవించి తత్పరత నాచార్యానుమతమున [illegible]కి మరలి వచ్చి
వరదరాజాంతరంగుఁడై పరమభక్తి | సుచిరకైంకర్య మొనరింపుచుండె నతఁడె
దనరెఁ గమలాపతి కుమారుఁ డనెడి పేర | నఖిలజనములు దనుఁ గొనియాడుచుండ.

వ. ఇవ్విధంబున యామునదేశికేంద్రుండు శ్రీరంగపురంబున నిరవధిక ప్రభావుండై యుల్లసిల్లుట యంతయు విని చోళభూపాలుండు

గీ. తనపురోహితుండు తాను భార్యయు రంగ | పట్టణమున కేగి భక్తి మెఱసి
యామునార్యుఁ జూచి యర్థించెఁ బంచసం | స్కారములను మాకొసంగు మనుచు.

క. పలుమా తిప్పతి పనిగా | దలుగక చనఁ దనదు యామునార్యుం డష్టం
బులు చెప్పి వారు చనకు | జ్వలభక్తిని వేడఁ గరుణ వర్ధిల నంతన్.

గీ. మువ్వురకుఁ బంచసంస్కారములనొసర్చి | యపుడు శ్రీనాథమునిదాసుఁ డని పురోహి
తునకు శ్రీరంగ చోళుఁ డని నృపునకు | దాస్యనామము లుంచెను దారకయును.

వ. మఱియు శ్రీరంగనాయకి యను దాస్యనామంబు రాజపత్నికి సుప్రసిద్ధంబుగా విధించి మున్ను చోళనృపాలు వలనఁ దాను బడసిన యగ్రహారంబు శ్రీరంగనాథు

ను కైంకర్యంబునకు సమర్పించెఁ గ్రిమికంఠాది కారపర్యంతం రాజ్యం ద్వివిధం
బుత్పన్నం జెప్తె నని వినంబడె నంత.

క. తమతల్లిఁడి సన్యసించుట | క్రమ మెప్పుఁగ విని కుమారకొప్పయ మట్టు
త్రమభక్తి వెలయు రంగపు | రమున కరిగి యచట నాదరంబున నుండెన్.

చ. ఉరుతర బుద్ధి యామునునిచేయు సమాశ్రితు లైనవారిలో
నిరువదియొక్కశిష్యు లపుడెన్నిక గాంచిరి తద్యుగంబునం
దటఁ జట లెక్కకుం మిగిలి దాన్యసమృద్ధి వెలింగె లేమితాం
తము లెడురై పరాజయముఖం భజియింతురు భక్తి కిప్పటన్.

సీ. ఇట్లు యామునదేశికేంద్రుఁడు వైష్ణవసర్వం మభివృద్ధి వనరఁజేయు
చుండుట రామమిశ్రుండు వీక్షించి ప్రేమమున యామునునిసమీపమున కరిగి
యతిరహస్యార్థము లర్థి వెలింగించి నీకయి వాంఛ యుని ప్రభుండు
కురుకేశుఁ డనుపుణ్యగుణుని కష్టాంగయోగ ముపదేశించె నమ్మునికడ నది
యభ్యసింపు మనిన యామునుఁ డదిమీర | లభ్యసింపమికి మహానుభావ
కారణంబు దెలుపఁగాఁదగు ననుడు న | మేయగుణ రామమిశ్రుఁ డనియె.

చ. తనువుఁ బొలంగు వేళ నది దానుపదేశము గాంచు నంచు నా
మునివరు నాగురుండు గురుపుంగవుఁడై తగునాథయోగితో
ననియెను నాథుఁ డొక్కఁ డొకయాత్రమసీమఁ బొలంగె మేను గా
వునఁ దగుయోగరీతిఁ దెరువుల్ జలజేక్షణుఁ డెల్లెఱింగెడున్.

క. నాగురుఁ డగుపద్మాక్షుఁడు | యోగం బెఱుఁగనికతమున నొప్పఁగ నాకున్
యోగంబు రేకతక్కను | వేగమ నీవభ్యసింపవే గురునికడన్.

వ. అనిమఱియు నీయట్టిమహానుభావులొకరు నిద్దర్శననిర్వాహకత్వంబునకై ప్రతిష్ఠిం
చుమని నిర్దేశించి శ్రీరామమిశ్రుండు (మణక్కాల్ నంబి) కొంతకాలంబు సుఖం
బుండి యొక్కనాఁడు తనయాచార్యుండగు శ్రీపుండరీకాక్షు (ఉయ్యకొండారు)
చరణకమలంబులు దలంపుచు శరీరంబు వదలి వైకుంఠంబునకుం జనియె నమ్మహాను
భావుండు మర్త్యదేహంబు ధరించియుండుట నూటయేబది సంవత్సరంబు లనిగణిం
పం బడియె నంత.

గీ. యామునమునీశ్వరాది శిష్యప్రశిష్యు | లగ్గురునియోగ మార్తి సేయంగ బ్రహ్మ
మేధసంస్కార మొప్పవమ్మ నుదగద | హించి తద్దుఃఖమాత్మ సహించినారు.

వ. అధ్యాయసాంతంబుగాఁ గర్మకలాపం బంతయుఁ గావించి రంత. యామునయో
గీంద్రుండు వైష్ణవసర్వసంబుధరాతలంబున నెల్లెడలం బ్రవర్తితంబుసేయుచుండె నంత.

క. యోగాభ్యాసము సేయఁగ । వేగమహాపూర్ణ ముఖ్యశిష్యుఁడగుచు మహా
భాగ్యుఁడు యామునదేశికుఁ । డేగెను కురుకేశుకడకు హితశ్రద్ధన్.
గీ. ఇట్లు చని వారివారలంబు నెల్ల నవల । మనిచి యొంటరిగ నరిగి సద్యోగనిష్ఠ
నలరితుం డగుకురుకేశు నరసి చూచి । యాదరాద్భుతములు చెలువార నంత.
ఉ. ఈమహనీయు యోగమున నేనిటనుండుట విఘ్నకారి కా
కేమి యటంచు నెంచి కురుకేశుని (కురుకైకావలప్పన్) సన్నిధిఁ గోడచాటునం
యామును డుండఁ సాధకులు డాయుట కప్పని వచ్చితంచు యో
గామలచిత్తుఁ డైనయతిఁ డయ్యెడఁ బిల్చెను పేరెలుంగునన్.
మ. కురుకానాథుని పిల్పుచే నదరి సంకోచింప కాతండు భా
సురలీలం జని యేను యామునుఁడు నంచుం మ్రొక్కి యోగీంద్ర నే
నరయం గుడ్యము చాటున న్నిలువ నెట్లాలించి కన్గొంటి ర
బ్బురమయ్యెన్ వివరమ్మ మేమి వినుపింపుం డత్తెఱం గేర్పడన్.
చ. అనవు డతండు తాను సిరి యయ్యయి తీలల నోలలాడుచుం
డనదు జగన్నివాసుఁడు తటాలున వాలుజ ముక్కి గోడచా
టునఁ గనుసన్న చూపె ననుడున్ వెఱఁజెందుచు నట్టియోగ మె
ల్లను దయఁ దెల్పుమంచు సుకరంబున యామున మౌని వేఁడినన్.
శా. కాయం బేను దొలంగఁ జాచుతటి యోగం బీవు గైకొమ్ము ధీ
రా యంచుం గృప స్వాపసానవినకాలం బాకుపై వ్రాసి ర
మ్యా యవ్వేళకు లోని నాటికని ప్రేమం బొప్ప నయ్యాతు స
ద్గేయుం డాతఁ డొసంగ యామునుఁడు వేగం బా ననుజ్ఞాతుఁడై.
సీ. ఇట్లు యామున దేశికేంద్రుఁడు శ్రీరంగమున కేగి రంగనాథుని సమంచ
దధ్యయనోత్సవోద్యత్స్వరరంగ శృతాయత దేవగాన ధ్వగీత
శతవైరి గదిత ప్రశస్తపద్య స్ఫుటానంత శయన మహిమాతిశయము
విని తాను శిష్యులు వేగమచ్చటి కేగి యద్దేవుఁగని ప్రియమమరఁ గొంత
కాల మచట నుండఁ గడుదంగ నగరదే । వారి సాధుఁడగెడి యామునార్య
శిష్యుఁ డమ్మహాత్ము నేవ లేకున్కిఁగా । ర్యమునఁ జెంది గురుని జాడ నరిగె.
గీ. చని యనంత శయన సన్నిధి కనతి దూ । రమున కరుగ నపుడు రంగపురికి
మరలి యామునార్యుఁ డరుదెంచుమను ప్రోవ । నితనిఁ జూచి యిట్టులనియె నలిగి.
క. వనమున కరిగిన శ్రీరా । ముని స్వాతంత్ర్యంబు కార్యమును పొనఁగఁగఁ దా
నను కాపాడఁగ జను ధర । ముని చందము నోఁచె ఘోరలు దు మెన్నిమాటల్.

గీ. అని యతండు భక్తి సాచార్యనిష్ఠ | మార్పలేక వచ్చు టొగి గాంచి
నరవి నీవనంతశయను సేవించి ర | మ్మనిన నమ్మహాత్ముఁ డనియె మరల.

వ. తావక చరణ నిరీక్షణంబు దక్క తక్కినపనులకై పృథాశ్రమంబేల యనిన నమ్మాట
కచ్చటి వారందఱు విస్మయంబునం బొంది రప్పుడు, యామునార్యుం డద్దేవాది నా
యకుఁ దగు తెలుంగున నూఱడించి తత్తద్దేశంబుల దగు దివ్యదేశంబులు సేవించుచు
మధురాపురంబున వైశాఖసరని శిష్యులుం దానును స్నానంబు చేసి నత్క్రైత నిత్య
కృత్యుండై యుండె.

ఉ. దానిసమీప దేశమునఁ దద్దయు రాజిలు వృక్షముల్ పొదల్
మానుగఁ జూచి నిర్జనము మాన్యము నై దగు నిర్యోడంబుచే
మానిత యోగధారణ సమంచితుఁడై దగియుంట లెస్సయౌ
నేనటు నేను యోగపథ మేమియుఁ గానకటంచు ఖిన్నుఁడై.

క. కురుదేశ దత్తపక్షక | నరసి గని మద్దివంబె యాతండు కాకే
బరము విమము చేసినమాటను | పరమాతురుఁ డగుచు నాథపాత్రుండంతన్.

ఉ. ఏనివు పట్టు లచ్చటికి చేగుట దుర్ఘటకార్య మింకనా
చేనిల యోగమీ గతి నశించెను దైవవశం బటంచుఁ దా
దీనత వెచ్చనూర్పున గతించినదాని గణింపనేల సం
మానిన ప్రేమ శిష్యులన నూఱడి యామునుఁ డంత నస్సరన్.

శా. శ్రీరంగంబున కేగి భక్తజనతాచిత్త వ్యథానాశనం
ధారీతీక్ష్ణ విపత్తు తాన్పదు జగన్నాథుం రమాస్తుత్య స్వం
గారాగార శరీర విస్ఫురితు రంగస్వామి సేవించి త
త్కైంకర్యోత్తమ పాత్రుఁడై స్వమత ముంతెంతొందియుండెం దగన్.

సీ. ఇట్లు సుఖంబుండి యెల్లశిష్యులకు యామునదేశికుఁడు గారికనయురధిర
దివ్యసహస్రగీతియు సతాత్పర్యముగా నుపదేశించు కాలమునను
పాలిషు యొకఁడి పద్యమున కర్థమెంతయుం దత్తఁగన్న వాని గొంటకడి మాని
తైసు దీనియందుఁ గాలాంతరంబున నొక్కరుండు దుదయించు నంచును దనకొ
గత్తునుపట్టునొక్కయిపుడుమజన్మంబియు | నాడో తెలియదనుచునుముఁ డంత
నున్నఁ దద్విచార మూహించి శిష్యా ళి | ట్టిది గురుని పయిఁ బ్రీతియంబునిగుడ.

గీ. విష్ణువర్ధనంబు వృద్ధిపొందఁగ జేయు | దున్న విూరె శరణ భూక్తపద్య
వేద్యులనుకం గాదు నేనొక్కఁడుమే నత | ముని యాని యామునాచార్యుఁ డరసి.

సీ. రాజబంధ్రముఁడు ధనాఢ్యులఁ బుట్టిన శ్రీరామునకుఁ దోడుమేయు మఱి

జనియించె సృష్టి శేషప్రముఖులు బ్రహ్మ మొదలుగాఁ గలవారు పోరి కలియు
గంబునకు మతి ముఖంబులఁ గలిత మగుచున్న శ్రుతిశిఖరార్థ మేర్ప
రించి ప్రాణులను రక్షించుటకై శ్రీమదాసూరికుల శేఖరార్య పుత్రుఁ
డగుచుఁ బుట్టిన శ్రీలక్ష్మణార్యునకు స | హాయులై నాముదలి కూరాధిపతియు
దాశరథియును మున్నుగాఁ దగునతోడ | లుద్భవించిరి బుధనయనోత్సవముగ.

వ. ఇట్లు రామానుజుం డుదయించి యాదవప్రకాశుకడ సమస్త శాస్త్రాధ్యయనంబు సేయుచుండె నంత.

ఆ. యామునార్యుడు రాజశశాంకుతి బాధ | నోర్చి యొకనాడు లక్ష్మణార్యునిఁ గనంగఁ
గంచి కరుదెంచి యప్పుని గాక మరల | రంగపురికేగి శిష్యు లుప్పొంగ నరవి.

వ. స్తోత్రరత్నంబును జతుశ్శ్లోకిని వేదప్రామాణ్యంబును శిక్షాత్రయంబును గీతార్థసంగ్రహంబు ననియెడి గ్రంథపంచకంబు రచియించె నివ్విధంబున నాటయిరువదియైదు వత్సరంబులు సత్త్వశరీరధారి యామునయతీంద్రుని యొక్కనాడు మాఱనేఱినంబి పిలిచి యిట్లనియె.

క. అతఁడిన మ్రాణ రోగం | బెఁ దనకుఁ బ్రార్థించుచు నీవనల్పవ్యథ శే
యు నిది సహింపుము కొమ్మని | యను ప్రాణ మతని వీపునందుఁ దనర్చెన్.

గీ. ఇట్లు మాఱనేఱినంబి సహించి గురుని | భుక్తశేషముగా ననురక్తిఁ గొన్న
నదియుఁ డచ్చర మాంగమునందుఁ బ్రబలె | నేమిఁ జెప్పుదు సద్గురుస్వామిమహిమ.

వ. రాజకార్య విచారణస్థితి యెట్టివారి కిట్లు బాధాకరంబని తెలియుటకు దద్ద్రవ్యణం బన్విధంబున యామునాచార్యుం డంగీకరించెం బోలునంత భట్టార్యుండు వెండియు నిట్లను. ఒహో కాలానుభవనిత్యం బయినను సూక్ష్మకాలంబున నతిదీర్ఘనని మాఱనేఱినంబి కాజేశించి తదీయ సంరక్షణంబునకు మహాపూర్ణు నియమించె నాచార్యభుక్తశేషం బెట్టిదైన భోగ్యంబుగాఁ గొనుటకు నిది యందఱకుం బోధించునంత.

సీ. వైష్ణవదర్శనావ్యాహత నిర్వాహకుఁడు లక్ష్మణార్యుఁ డిప్పుడు తనప్పు
కంచియందు దతిసికే లేచి మోకుపదేశ మొసరించినట్లు మహోత్తమంబు
లైన యర్థములు నెయ్యమున నాతెలిగింపు మని యానతిచ్చి రంగాధినాథు
నాజ్ఞ శ్రీరామమిశ్రాచార్య పదపద్మములు దలంపుచు శిష్యముఖ్యులెల్ల
దగ తలంగునట్టి దత్తరు తత్తరవరత | తన మొనర్పంగ ముక్తిఁ జనియె సమధి
కోత్సవంబుందు మిక్కిలి యొప్ప వైష్ణ | వాఖిలార్చితుఁ డయ్యామునార్యుఁడనఘ.

వ. ఇమ్మహాను [illegible] నామంబులు [illegible] తుఱైవర్, [illegible] సింహం
ద్రన్; [illegible] దరితూన్; [illegible] అహంకరణ రామానుజార్యః

క. తెలుపమున మహాపూర్ణా | ర్యాదుల నయిదుగురుగురుల నరసి గనిగ్రహుం
బావరమున మంత్రాదుల | నాదితెలిసె నర్త్వభావ మొప్పఁగ మఱియున్,

గీ. ప్రబలబుద్ధి భాష్యరచనం బొనర్చి వై | ష్ణవమయంబు సేసి జగతినెల్ల
సకల దర్శనార్థ సంప్రదాయము లాప్తి | మాని కాశ్మజానకు నర్థిఁ జెప్పెన్.

వ. ఇట్లు భూరి శ్రీశైలపూర్ణార్యకుమారుం డగు కురుకేశనామకుఁ బుత్రస్వీకారంబు సేసి యుభయవేదాంతార్థంబు లుపదేశించి సహస్రగీతి వ్యాఖ్యానంబు సేయుట కాజ్ఞాపించె నమ్మహానుభావువలన విష్ణుచిత్తుం డను వైష్ణవుం డుభయవేదాంతంబులుం బడ సె మఱియు యతీంద్రప్రసాదంబున నిఖిలలోకభయువేదాంతుం డగుగోవిందుం డ య్యర్థంబులఁ గరుణావిశేషంబున నాకెఱిఁగించె నివియన్నియుం బ్రయత్నంబున నీకు నేనుపదేశించితి. నిప్పర్శనార్థంబు ప్రబలం జేయుము శ్రీరంగపురంబున సుఖంబుండుమని భట్టార్యుండు వెండియు నిన్మవ్యతి కిట్లనియె.

సీ. యతివరునాజ్ఞ సహస్రషట్క గ్రంథసంఖ్య శ్రీకురుకేశసత్తముండు
తెలియ సహస్రగీతికి వ్యాఖ్య చేసెఁ దద్వ్యాఖ్య వైరి యూక్తికిఁ దగువిధమునఁ
గరము తొమ్మిదివేల గ్రంథసంఖ్యను సకలోపకారకముగ నొక్క వ్యాఖ్య
జేయు మీవిష్ణుచిత్త రామానుజ గురుశేషులును నేను బరమపుష్టిఁ
జేలుదుము యతినాయకదివ్యసూరి | పూర్వగురు సచ్చరిత్రము ముఖ్యవృత్తి
నీవు కోరిన తెఱఁగున నీకుఁ జెప్ప | బడియె నిక్కల గురుభక్తి పరుఁడ వగుట.

ఉ. నీకిపు డావరం బొసర నే నెఱిఁగించిన యర్థమంత యుం
జేకొని లెస్సగాఁ బరవసేయు గురూత్తమ పంక్త్యభిఖ్యఁ ద
ల్లోకమునం బ్రసిద్ధిపనరుం గురుపంక్తి నెఱుంగకున్న మో
క్షైకసుఖానుభూతిగన రెవ్వరు నిక్కము నమ్ము మింతయున్.

చ. ఇది పఠియింప దీన నుదయించు విరాగత నిర్భరత్వమున్
మద ను గర్వంబహంకృతియు మాను నిరంతర మెల్లవేళ లో
నొదవు గురూత్తమాంఘ్రియుగ లోన్నత భక్తియు విష్ణుభక్తియం
మదకర దాస్యవృత్తులు క్రమంబున వర్ధిలు నిట్టివారికిన్.

గీ. శ్రీధరుండు మొదలు చేసి నాథుడు యాము | నుండు వరుసఁ దగి గనుంగొనంగ
నాత్మ గురుని దాక సమ రెడి గురుపరం | పర నెఱుంగఁ బరమపదము గలుగు.

క. దీని నెఱుంగని వారల | కే నిపుణతనైన ముక్తి యొట్లొదగూడున్
దీని ధిఁ దెలిసిన నెవ్వరి | కైనఁ గరస్థము గు ముక్తి యతిసులభముగాన్.

వ. అని యుత్కృష్టంబైన సంశయము మాధవదాసున కెఱింగించిన నతండు వెండియు స్వా

వీరా యీ పంచ్రపన్నస్థితిచెంత నవతరిపర్యంక తలమున్న కారణమ్మువఠించియుండిన నేమి
స్థాలువన నిట్లనిరి.

*క. కరి మకరికఁ జిక్కి మున్న న | త్కరుణాంబుజాయతాక్ష నాశ్రయింపఁగ
మొఱలిడఁ బఱతెంచి ప్రోచెం | బొరిఁ బాలించినటుల జలధిప్రపన్నస్థితికర్.

*ఉ. పేరువు జూచివచ్చితిఁ జిమ్మనఁ గానను బ్రొద్దు గుంకుచో
నారమునంబునం దెరువులాడక ఖాఁపున నున్న పల్లెకుం
బోర మటంచు నేగనట బోయ యొకం డతిథ్యైకి వస్తుసం
భారము లన్ని యొండెడకు సయ్యనఁ జేర్చి బహూకరింపుచున్.

*వ. స్వగృహంబు బాగుసేసి యొసంగినం భట్టార్యం డందు బసించి తనమనంబున.

*చ. మను నిలఁ దావరించుటలు మానిభవంబును జూచి కాదు; ని
క్కము ధనవాంఛితంబునను గాదు; యశంబును గూర్చి కాదు;
దమమున మందిరంబు శరణం బనువారి నుపేక్షసేయఁ గూ
డమి మది నెంచి గాని; ప్రకటంబిది యంచును లోఁదలంపుచున్.

*ఐ. మర్త్యమాత్రున కిట్లభిమాన ముండిన సంశ్రిత విషయమ్మై స్వామి కస్మదీ యాభి మా
నము తేయము సేల గలుగదని చింతించి యావ్యాధునిం దాఁజఁ బిలిచి యచ్చటి
వింత తేమన నతండిట్లనిరి.

క. వేఁటకుఁ జని వనమున నొక | చోటం దమిఁ గోతిపిల్లఁ జూచి బలిమిచే
నాట్టఁకొని చనుచున్నం | జేటుంగని దానితల్లి చెచ్చెర త్రోవన్.

*గీ. కలసి కనులనీరు గారంగ నేడ్చుచు | నెదుటవచ్చి మ్రొక్క నేను దాని
పిల్ల నొసఁగివచ్చి తల్లిన నింటికిం | జతఁడు పలుక భట్టనాథు డోడ.

*వ. అతని కనికరంబునకు సంతసించి యస్మత్స్వామి నుద్దేశించి నాథా "మా మేకంశరణం
వ్రజ" యని యాశాలి కేల యుపదేశించిరి? పగతుండైన శరణాగతుం డొచ్చెనేని
తనప్రాణంబు గోలుపోయియు వానిం గాపాడ వలెనని యేల యుపదేశించిరి?
కావున దేశకాలాదినియ మంబులేక సవ్యవధానంబుగాఁ బ్రపదనం బెట్టివారికైన
ఫలించు నని యూహించె.

*సీ. చోళభూపతి వీరసుందర బ్రహ్మరాయఁడు రంగనాధుర మాధిపతికిఁ
బ్రాకారమొకటి రచియించుచున్న నెల్లకిల్లసూరి యాలయము నడుమ
నడ్డముగాఁ దోచ నదిపడఁ గొట్టించి కట్టింపఁ దలఁప నాకలునవార్త
భట్టుకు దివచ్చి పరకాలముని తొల్లి తీర్థాంఘ్రిరేణుల తెరమధ్య
మైనఁ గూడఁ గొట్టికట్టించె నట్లుగీత్రు | నటువు మాఠ్ముల మంగళాశాసనమ్ము

హారికిఁ గావఁగ నేఁడాగ్రా దమిన పెనక | మించి యతిసింహస్థ నతిక్రమించి యరసు.

క. పనిఁ బిళ్ళపిళ్ళ యాచార్యు | సమ భాగవతోత్తముని గృహంబు వెతికి గ
ర్వని శిష్యరూపమున జను | సుమహిత భట్టార్యుఁ గడ నభంబులు సలుపన్.

చ. తరుణి శాస్త్రపరీక్షయందు వాసిగనెం దియకోట్టియూరు నా
పురమునకు నంత నిశ్చటను భూపతి చెప్పిన భట్టుశిష్యు లం
పఁగాఁ గడు సంతసించి గురుతల్లికిఁ దెల్పిన దుఃఖితాత్మయై
కర మలుఁగెత్తి యేడ్చె వసిగా నతివిస్మయ మందనందఱున్.

సీ. పార్ష్ణపదు వేళ నయురెయిజాడూ త్రియేల | నమనుయాశ్చాను సంబంధి యయ్యెపేఁడు
భట్టుగురుకడ నపచారపడియును నను | తాపమైనఁ జెందక యమగూపమెందె.

ఆ. కావున శరణాగతుం డయిన గాశపోయెంగదా యని దురపిల్లితి ననిరెు.

గీ. శ్రీపరాశరగురు శిష్యుఁ డొంకఁ తిరువా | రాధన క్రమంబు రహిని తెలుపు
మనుచు వేఁడ నుడయవరులు నిత్యమొసంగ | నట్లు సలుపు యామ మసుదినంబు.

వ. అంతం గొన్ని దినంబుల కాతండు మరల జనుదెంచి.

సీ. స్నానంబు చేసి వస్త్రయుగంబు ధరియించి ద్వాదశ పుండ్రముల్ దాల్చి పూర్వ
దేశపంక్తి చింతించుచుఁ దిరుమణిశ్రావణములు చేసి తదనుకూల
కాల్యకృత్యమొనర్చికడు పెరుమాళ్ళకు నారగింపొనరించి యా ప్రసాద
మాద్యులలో నమ్మహాత్ముఁడు సాపడి భగవద్గుణానుభవంబు సలుప
గాంచి యుడియేని కోకణాము గాఁగ నాన | తిచ్చి యతిలఘుగతిఁ జేసితిటవిరా
దేల నన వేదశాస్త్రముల్ లీల వెదకి | యింతకుం దక్కు విధి నీకు నెందుఁ గాన.

గీ. కాన సీటటు చెప్పితిఁ గపట మిడిగి | యరసి చూచిన మాకిది యైన సలుప
నర్త గనఁబడ దనుచు నానత్తయుండు | బలుక నాలివ్యవసుఁ డంత మనమునందు.

సీ. జ్ఞానానుగుణముగా ఛాత్రుల కుపదేశ మాచార్యులొనరింతు రందుకతనఁ
గొంచెగిత్రుడు గుడిగొయ్య కట్టినవాడిక్క ప్రస్గంథ రొాపాదినక్షుఁడైన
యాతనికి సర్వేంద్రియము లచ్యుతార్చకు నగునట్టి లాక్రమమూర్యుఁ డొసఁగె
భగవదేకాంతి యాభట్టార్యుఁ డన్మద్విశోజ్జివ నార్థమై యుండకర్మ
మాచరించెను గాకున్న నతని కేల | కర్మములతోలి యాతుభాకారశకతు
నమ్మహాత్మునిఁ దలచెద నాత్మతనుచు | నంతనంబంరి యేగె నానాన్విశంము.

ఉ. పల్లకిపోన్న సెక్కి దమి భట్టగురుం డరుగంగ తేగ న
ల్లల్లన వెన్కవైపునను నాగుచు మాధవదాసుఁ డంత నా
పల్లకిదండ మంసమునఁ బట్టిన నద్విగ్రహింపడి భట్ట రం

పల్లకినుండి నేలకు సభాలున దూకియుఁ గౌఁగలింపుచున్.

*మ. యతివేషంబున కిట్టిసాహసము లేలా బల్ విరుద్ధం బనెన్
యతివేషం బసుభూల మంచు నిటు లే నర్థించితిం గాని యేం
పతి నుప్పత్పద దాస్యసిద్ధికిఁ గృపాహ్లత్వంబె యంటో డిరిన్
యతివేషం బిక నేటికంమను త్రిదండం బుద్ధతిన్ విర్వభోన్.

*వ. వారించి యతినిం దనవెంటం గొనిచనిరి.

*సీ. పరమ పావనమైన భట్టార్య శ్రీపాదతీర్థ మాతని కేమి తెలియకుండఁ
దిల్లి యూండాళమ్మ తచ్ఛిష్య వనిచేఁ జేర్పించి నిత్యము స్వీకరించు
నాకృత్య మొక వైష్ణవాగ్రణి గాంచి యోయమ్మ నీకేమిది యర్హమనిన
నవ్వులకడ నున్నవారి లిన వెనట్లు గా నుంటఁ గలుగు శ్రీధరుఁడు తనకుఁ
దిగ్గయోగ్యుఁడు గాకున్న విద్యబోధ । ఘనులు సుతశిష్యులను దీర్ఘకరుల గారె
యనుచు నొడివె వాండాళమ్మ యాతనికపుడ । విన్న యనిపనతీర్థంబు వినుచుఁ గూను.

*వ. శ్రీరంగనాథుండును దివ్యనిరూపంబు రక్షకుండు గావనియు నమ్మహాత్ముడు లోకోల
భోజనం బిడకుండు ననియు నొక్క పుడు పాదుకేవళంబున నిందుముసుంగు పెట్టప
రుండి మూడుదినంబు లుపవాసంబున నుండ రంగనాయకుండు నొరుండు తెలియకుండ
నే యారగించిన పాయసం బనికింపెచ్చి యిచ్చుచుండ భట్టార్యుం డామ్రేఖితంబు
గం జెలసి సంతసించె నంతం గొన్ని దినంబుల కాబత్తుండు పరమపదించె నను చు
శిష్యులు పలుక చిఱునవ్వు నవ్వుటల "రంగాసత్తి మోత నేటికి దీనికో" యనశిష్య
లప్పడు మెంగంచిన వారలకంతయు నెఱింగించె.

*సీ. రంగనాథుండు నొకవాసరంబునందు । మండపంబునఁ బరివార పరివృతుండయి
నిండుకొలువుండ నగ్గోష్ఠి యందె భట్ట । గురుఁడు దగియుండ శిష్యులు త్వరితపడుచు.

*వ. సంధ్యావందనకాలం బతిక్రమించుచుండె నని విన్నవింప, నమ్మహాత్ముండు.

శ్లో॥ మత్కర్మకర్తౄణాం పుంసాం యదికర్మవిలుప్యతి
తత్కర్మ తే ప్రకుర్వంతి త్రింశత్కోట్యో మహర్షయః

అని యెడు భగవన్ముఖోదిత వచనంబుచేఁ దదీయ కైంకర్య నిరతులగువారికి సం
ధ్యావందనాది కర్మ వైకల్యదోషంబు సంభవింపదని యుపదంబబెరె.

ఉ. నెమ్మది భట్టదేశికుఁ డనేకులు ప్రస్తుతి సేయ విష్ణులో
కమ్మున కేగదర్శన ముఖండముగా వెలయింపు మని దమిం
దామ్మది వేల్పునా గణన దోఁప శతారిన్నప ప్రతిష్ఠికిం
గ్రమ్మఱ నాల్గశాస్త్ర నేనియుధ గణ్యుఁడు మాధవభట్టుఁ దెల్పయున్.

వ. ఇట్లు వ్యాఖ్యానరచనంబు సేసి తద్గ్రంథంబునకు లేఖకు నరయుచోడ నిచుళాపురంబున కంబూరివరదుఁ డరుదెంచి యేను లేఖకుండ నని విన్నవించుటయుఁ నచ్చ్రాంజనప డిని వ్రాయుఁగూడదనియు మాధ్వ పుత్రుఁడంబుజ వైష్ణవత్వ సంపూర్తి కావనియు నత నిం బంచసంస్కార పరునిఁగావించి యర్థపంచకాకారత్రయాంతి మోపాయాతిహి తంబు లుపదేశించి గ్రంథం బంతయు నతని కుపదేశించి యప్పత్రంబులకట్టి యతని చేతికిచ్చి విరళాక్షరంబుగా రయమ్మున వేఱొంక సంపుటంబుపై వ్రాసి తెమ్మని యానతిచ్చిన

సీ. ఆచార్యునకు మ్రొక్కి యానందమున వరదార్యుఁ డప్పత్రము లావరమున
గొని నిచుళాపురంబున కేగుచును మార్గ మధ్యదేశమున నపార్యరీతి
కావేరియుప్పొంగి కదుప్రవహింప నోడలు లేమియూరి దాటంగడంగి
కట్టిశిరంబుపై గట్టిగా నునిచి చేతులనీదు తతి జలంబుల ప్రవాహ
గతిని దాముద్గ నీటనక్కట్ట జాతిపోవు టెఱు । గక చావునప్పుడు నొంచుచు
గట్టెక్కి దరిజేరి కట్టలేమి । నెఱిగి దానికుపాయ మూహించు నప్పుడు.

వ. వాల్మీకిమహామునికి శ్రీరామాయణంబు బోలె దద్వ్యాఖ్యానంబు కరతలామలకంబు గా వరదార్యునకు శఠారిప్రసాదంబున బ్రస్ఫురితం బగుటయు.

క. వనమునఁ బూర్వోత్తరవా । క్యవిరోధము లేకయుండ నత్తెరగునవ్యా
ఖ్య విరళ లలితాక్షరముగ । ననిలంబం బొప్ప వ్రాసియవ్వర దుండున్.

గీ. దానిఁదెచ్చి యతడు దత్కరంగా గురున క । ర్పింపఁ గోశమేర్పరించి చూచి
యుంతఁ గొంత యుక్తి లెక్కడి వరుచు వే । దాంతి యమునగవరదుఁడని యెనిట్లు.

క. మీరిచ్చిన యాకులు కా । వేరినదుతఁ బడెరా మున్ను విన్నగురుతు చే
సిరీతి వ్రాసితిని నన్ను । నేరక యాతప్పుసైచి కృప మునుపఁదగున్.

చ. అనివరదుండు చెప్పిన శఠారియితండయి పుట్టియుప్పుడిం
పెనయగ దాను మున్ను రచియించిన దివ్యసహస్రగీతి కా
ర్యునఁ దగు వ్యాఖ్య సేసెనని యాతని దాసుత యందుఁ దెల్పి శ్రీ
తిని ద్రవిడాగమంబు లుపదేశమొనర్చి గురుండు నెయ్యుఁడై.

గీ. మఱియుఁ గలిమైరిదాసనామంబు పెట్టి । యతడవంబిళ్ళయనుపేర నవనిలో బ్ర
సిద్ధిఁగనిసకలార్థ విశేషవేది । యగుచు వైష్ణవదర్శన మరసి బ్రోచె.

క. రంగపురి మున్న యతిపతి । భంగినదాచార్య పాదభక్తిఁ బరఁగియు
ప్పొంగెఁ గలిమైరిదాసుఁ డ । ల్పాంగర విద్యాలయ శిష్యవరులు గొలువఁగన్.

సీ. శ్రీభాష్యముఖ్య విశిష్టగ్రంథములు ద్రావిడాగమంబులు మహాత్మ

అగు శిష్యులకు వివరముఁబునఁ జెప్పుచునున్న యానంబిళ్ళయొద్ద పెద్ద
లగుచుఁ గృష్ణాఖ్యుండు నటనుత్తరవుణీధి కృష్ణపాదుఁడు వెలింగిరి యాశేక
శిష్యులు గుంపయి చేరి వెన్వెంట రాఁజనుకలి వైరి దాసుని విభవము
గాంచి యోర్వలేక కనలు కూరేశపౌ | త్రుండగు మధ్యవీధి దనరు భట్టు
డొక్కనాఁడు నృపతి యొద్దకుఁ దాను నం | బిళ్ళ శిష్యుఁగూడి వేడ్కనరిగె.

వ. ఇట్లరిగి యభ్యాగతికి శ్రీరామాయణార్థంబు చెప్పుచుఁ బక్షియగు జటాయువునకు నెఱుంగున శ్రీరామదేవుండు మోక్షంబొసంగె ననిభూవరుచేఁ గృతమశల ప్రశ్నంబై నదుత్తరం బీజాలక మున్నాదనతో వచ్చిన కలివైరిదాస శిష్యుండైన జియ్యరాఖ్యుంగని నంబిళ్ళగోష్ఠియందు దీనికుత్తరం బెప్పుడయిన వినంబడెనేయని రహస్యంబుగానడుగ నమ్మహానుభావుండిట్లనియె.

గీ. సత్యమున లోకమునదాన నరణిదీవ | జనుల శుశ్రూషగురువుల ధనువుచేత
శత్రువుల గెల్చెనని చెప్ప నంతసిల్లి | భట్టుఁ డానృపుఁ గని యిట్లు బలికెఁ దెలియ.

క. సత్యము జటాయువును దన | సత్యంబున మోక్షమొసఁగెను రాముం
డత్యంత కరుణ నావుకు | సత్యము సత్యమనినృపుడు సంతుష్టుండై.

గీ. లెక్కలేని ధనము గ్రక్కనఁ నొసఁగిన | దానిఁగొంచు శీర్ఘ్ర దలఁగి భట్టు
నాముఁ దరుగుటెంచి నంబిళ్ళకును నమ | స్కరించి మ్రొక్కఁ దత్తరించి యతఁడు.

ఉ. వేరము దక్క భట్టును సవిస్తర మత్తెఱఁగేర్పరించి నే
పారుచునుంటి నీవిభవమంం గనిరోర్వక యింతదాఁక నా
నేరములెల్ల సహించి గరుణింపుము నాపుడుఁ గూరనాథ పౌ
త్రారమిం నిట్లునన్నుఁ గనరా కన్పశాభ్యుదమైతి నేఁటికిన్.

క. నీకిపుడు కొఱత లేదు ద | యాకర యనివేమఱుఁగొని యాదుచుఁ బ్రభునన్
ధ్యాకృతి నంబిళ్ళ యతని | జేకొని కరుణించి బ్రోచె శిష్యుని గాఁగన్.

వ శ్రీపరాశరభట్టు కుమారుండగు మధ్యవీధిభట్టు నట్లు శిష్యుంగా నంగీకరించి యతనికి ద్రావిడవేదరహస్యార్థంబులు సవిశేషంబుగా నుపదేశించిన.

సీ. అమ్మహాత్ముఁడు వానిసారసి భారతాగ్రంథ సంఖ్యను శఠారాతిగదిత
దివ్యప్రగీతికి వ్యాఖ్యరచియించి గురుడగు నంబిళ్ళ గోష్ఠి కరిగి
గాన్పింప వీక్షించి గడునిదివిస్తార మగుట వ్రాయఁగఁ జాల రవనిజనులు
పఠియింప నెట్లు జొప్పడు గురునానతి గొనక యిట్లొనరింపఁ జనదటంచు
బుడమి నంబిళ్ళ దానివైవుడది విడిచి | గాంచి యష్టాక్షరీ దీక్షయుం మఱియును
దత్త్వవివరణ మగ్గురూత్తము నసుజ్ఞ | రచన చేసి యతండు మెల్లంగ నపట.

క. మనుభూతనగరి యతిరా | ట్ఛుని యార్చావిగ్రహము గడుం బ్రీతిం బ్రతి
ష్ఠాపించిన దాశరథిస్వ | తనకు సుతుండు దనరు పెంపుతో రంగపురిన్.

వ. ఇట్టి రామానుజదాసు (కందాడైయాండాన్) కుమారుండును వారణాద్రీశాఖ్యుం
డు (కందాడైతోళప్పర్) నగునమ్మహానుభావుండు.

గీ. ప్రబలు కలివైరి దాసు వైభవము జూడ | నోపలేక నాండు కలహము నోపించి
జనులు గనుంగొన పరిభవించిన నతండు | నిర్వికారత నొందన నేరకుండె.

వ. మఱియప్యపచారంబు శమించి రక్షింపుమని ప్రార్థించుటయును వారణాద్రీశుండం
తకు మున్ను దనభార్యచేఁ గలివైరిదాసావమానం శాస్త్రనాశకం బని దెలుపఁబడి ప
శ్చాత్తాపంబు నొందియుండుట నప్పుడు తత్ప్రాశ్నికత్వమునకు సంతుష్టుండై యక్క
లివైరి దాసునకు (నంబిళ్ళ) లోకాచార్యుం డనునామంబు జగత్ప్రసిద్ధంబుగా నల
వరించి యాందోళికారూఢుంగావించి సమస్తవైభవంబులఁ బురవీథు లేగించెను.

సీ. కలివైరిదాసుఁ దత్యలఘుగుణాఢ్య లాండాళ్వారయ్యాయను రంగనాయకియును
నిస్తుల భార్యులనేకశాస్త్ర విశారదుండును శ్రీరామానుజుం డనియెడి
కొమరుండును వాధూలగోత్ర దాశరథిపౌత్రుండగు వారణగిరీశుండును గూర
పతిపౌత్రుండగు భట్టవర్యుఁడుఁ గృష్ణపాదుండు గృష్ణాఖ్యుఁడు (పెరియవాచ్చాంబిళ్ళ)
శిష్యవర్యులు గొలువవిశిష్టగోష్ఠి | నమరె శ్రీరంగపురిదర్శనము ప్రవృద్ధి
నొందఁగఁ జేయుచు నంబిళ్ళగోష్ఠి రంగ | నాథుగోష్ఠి సమంబని జనులు పొగడ.

వ. మఱియు నక్కలివైరిదాసుండు సహస్రగీతికి నిరువదినాలుగువేల గ్రంథసంఖ్యను వ్యా
ఖ్యానంబు సేసె. పశ్చాత్సౌమ్యజామాతృయోగీంద్రుం (ఆళకియమణవాళ్పెరుమా
ళ్) దాచార్యశాసనంబున ద్వాదశసహస్ర గ్రంథసంఖ్యచే సహస్రగీతికి నొకటీక
చేసె. నుత్తరపురీభూషణంబగు కృష్ణపాదుండును (వడక్కుత్తిరువీధి పిళ్ళ) దేశికాజ్ఞాపూర్వ
కంబుగా ముప్పదియాఱువేల గ్రంథసంఖ్య గొప్పడ సహస్రగీతికి వ్యాఖ్యానంబు సే
సె. నివ్విధంబున గురుకేశుండును, వేదాంతియు, పశ్చాత్సౌమ్యజామాతృయోగీంద్రుం
డును, కలివైరిదాసుండును, కృష్ణపాదుండు ననియేడ్వురైదుగురు సహస్రగీతికి వ్యా
ఖ్యానప్రవర్తకు లగుటయు.

ఉ. శ్రీతిరి కృష్ణపాదుఁ డొసరించిన టీకజగంబులందు వి
ఖ్యాతము జేయుదుం డుఁ బరమాదముఁడై కలివైరి దాసిచేఁ
జేతనుమాధవుం డనెడి శిష్యున కిచ్చిన దాన నయ్యెడై
యాతఁడు పద్మనాభు లనదాహ్వయపుత్రుని కిచ్చె నక్కృపన్.

వ. అతండు నక్కఱగ్రామాధికారియు రామానుజదాసాఖ్యుండు (నాలూర్ పిళ్ళ) న

గు శిష్యున కభ్యాస్యం బొసంగె నవ్వ్యాఖ్యాతృండు చతుర్థాశ్రమ నివాసియై దేవ రాజాఖ్యుండు (వాలూరాచార్యాంబిళ్ళై) నగుతన కొడుకునకుఁ బ్రేమపూర్వకంబుగా నొసఁగె నమ్మహామహుపలన శ్రీశైలనాథుండు (తిరువాయిమొళిప్పిళ్ళై) వడసె నమ్మహాను వలన శేషాంశసంభవుండగు సౌమ్యజామాతృ మునీంద్రుండు గైకొనియెనంత.

మ. జగతిం నిర్మల కీర్తి చంద్రికలసించన్ సౌమ్యజామాతృయో
గివరుం డుత్తము డష్టదిగ్గజములం గీర్తించి యాభాష్యమిం
పుగ దాఁజెప్పి గురూత్తముం డనుచుఁ దన్ భూషింపఁ బ్రాజ్ఞుల్ సుఖం
బుగ శ్రీరంగపురంబునం దనరె నెప్డుం శిష్యకోటుల్ దగన్.

ఇది భగవద్విషయ ప్రవర్తకాచార్య సంప్రదాయంబు మఱియును.

సీ. ఈవిధంబున వర్ధిల్లు రామానుజ సిద్ధాంతుఁ డధిక విశిష్ట చరితుఁ
డైన శ్రీకృష్ణపాదాఖ్యున కిద్ధమతినయి యందు తులాశ్రవణ భవుఁడగు
సుతుండు కలిజిద్దాసుఁ డొగిఁ బంచసంస్కారము లొనర్చి సత్కృపాప్తి
లోకాచార్య (పిళ్ళైలోకాచార్యులు) డనెడి పేరును పెట్టి నిత్యానుసంధానగాధలనరపిఁ జెప్ప
నతని కృష్ణపాదుఁ డాచార్యసాక్షి వే | దాంతయుగము ఘనము లగు ప్రబంధ
వరము లక్షనూఱు వరువకు నుపదేశ | మాచరించెఁ బ్రస్ఫుటార్థ మొప్ప.

క. శ్రీకృష్ణపాదనకు ధనుర్మాస ధనిష్ఠా నక్షత్రంబునం బుట్టిన యభిరామ వరాధీశ నామధేయుండును (అళగియ మణవాళ ప్పెరుమాళ్ నైనారాచార్యర్) శ్రీవత్సాన్వయ శేఖరుండును నగు రెండవ కుమారుండు కలిజిద్దాసప్రసాదంబునఁ బంచసంస్కారంబులును నిత్యానుసంధాన ప్రబంధంబులునుం బడసి తద్వ్యాఖ్యానంబును సమస్త ప్రబంధంబులను తండ్రివలనఁ గైకొని శ్రుతప్రకాశికయు భాష్యంబునుతన యగ్రజుం డగు లోకాచార్యువలన నెఱింగి యిట్లాచార్యువలనను తండ్రివలననుతనయన్న వలనను నమధిగతాఖిల విద్యావిశేషుండై పూర్ణచంద్రుండునుం బోలెఁ దేజరిల్లుచు నాచార్య హృదయం బను గ్రంథంబు చేసి ద్రావిడామ్నాయ పారగుండగు లోకాచార్యుండును సమస్తలోకోప కారకంబుగా సర్వవేదాంత సారంబు లయిన తత్త్వత్రయ రహస్యత్రయార్థపంచకంబులును, శ్రీవచనభూషణము, ముముక్షుప్పడి, పరంపపడి, నిగమనపడి త్యాదులును, ప్రమేయశేఖరము, తత్త్వశేఖరము, అర్చిరాదియాదిగాగల యనేక రహస్యంబులు ద్రావిడభాష చేనావతిచ్చె మఱియును.

సీ. వసుధ తొంబదియైదు వత్సరంబులను వేదాంతి ముక్తిని జెందె నరయఁ దొంబ
దియు నాలుగే ళ్లతిదివ్య ప్రభావుఁడై కలివైరి దాసుఁడు మెలఁగి పరమ
పదమున కేగెఁ దొంబదితొమ్మి హాయనములు ధరజీవించి పుణ్యుఁడైన

కృష్ణపాదుండు ముక్తినొందె దదనంతరంబ తత్పుత్రుఁడు ప్రథితయశుఁడు
ఘనుఁడు లోకార్య డఖిలలోకముల యతివ । రేణ్యసిద్ధాంత మర్థివర్ధిల్ల జేయు
చుండె శ్రీరంగనగరి దన్యొరులు వంప । నలవిగాక పలాయితులై చనంగ.

వ. మఱియు యతీంద్రునకు మహానసికుండును ఘటాంబుకులజాగ్రణియు శాత్రేయస గోత్రుండు నగు ప్రణతార్తిహరాచార్యునకు రామానుజుండను పుత్రుండు పుట్టె నతనివలన బద్ధనాథుఁ డవతరించె నతనికి రామానుజుండు జన్మించె మున్ను యతీంద్రుండు పుత్రస్వీకారంబు చేసిన కురుకేశువలన విష్ణుచిత్తుండు శ్రీభాష్యంబు వడసె నప్పుణ్యాత్ము వలన వరదవిష్ణ్వార్యుం డుగ్రహించి ఘటాంబుపద్మనాభపుత్రుం డగు రామానుజాచార్యున కుపదేశించె నప్పుణ్యునివలన నా వేదాంతార్యుం డఖిలశాస్త్రంబులును శ్రీకసుహాభాష్యంబునుం బడసె నిది శ్రీభాష్యప్రవర్తకాచార్యసంప్రదాయంబు.

సీ. పరగ వేదవ్యాసభట్టు పుత్రుఁడు వాగ్విజయుండు క్షమాషోడశస్తవంబు
రచియించె దత్కుమారకుఁడు శ్రీవరదవిష్ణ్వార్యుచే శ్రీభాష్య మధికరించు
నవసరంబున గురుండరసి యుపన్యాస మొనరించి నట్టి శ్రీసూక్తు లన్ని
వినివాని నెల్లను వేఱె గ్వ్యాఖ్యగా నమరిచె ముప్పదియాఱువేల
గ్రంథసంఖ్య నట్లుగని శ్రుతిహైన య । ర్థము ప్రకాశ మొనరుప నుహి నమరె
నట శ్రుతప్రకాశికాభిఖ్య దానికి । బండితాళి పొగడుచుండ నెపుడు.

వ. మఱియు వాగ్విజయభట్టుపుత్రుం డనుతత్సుదర్శన భట్టార్యుండు దారచించిన శ్రుతప్రకాశిక ప్రకాశింపం జేయుటకు వేదాంతిదేశికున కాజ్ఞాపించె నది మొదలుగాన వ్యాఖ్యాతృనకు శ్రుతప్రకాశిభట్ట రను నామంబు పొసంగె నక్కాలంబున శ్రుతప్రకాశికభట్టుండును, వేదాంతార్యుండును, లోకార్యుండును, శేషాంశసంభవుండును, మనవాళమహాముని సమాఖ్యుండునగు సౌమ్యజామాతృ యోగీంద్రుండును దర్శననిర్వాహకులై యుండిరి మఱియును.

క. శ్రీకృష్ణపాదసుతుఁ డగు । లోకార్యుడు గురుడుగా యలోలుపవృత్తిం
జేకొని తగుశోకసద్విజా । స్త్రీకి బురుశ డౌకడు గలడకేవసుతుఁడై.

తే. గురుఁడు వికుంఠధామమునకుం జనటూరని యప్పధూటి ము
క్తికిఁ బనమాత్రుసద్భగిని గేహముఁ గొడు వృద్ధిబొంది బా
లుడు పోగి కూరకుంకశీలలాము డనఁదగు దాశు హేతుశూ
న్యకరుణ ద్రావిడాగమము లన్నిటి నెఱిఁగి సుప్రసిద్ధుడై.

వ. శ్రీశైలనాథుం డను పేరం దనరు నమ్మహామహుండు సహస్రగీతి వ్యాఖ్యానంబు చదువుటకు లోకాచార్యశిష్యుం డగు తదూఱ్కారకులోత్తముదాసు నాదేశంబున కృష్ణ

కుటీరపు రక్షకుండగు కృష్ణయోగీంద్రు సన్నిధికిం జని యప్పణ్యువలన ద్రావిడాత్మ ర్యంబు విని వాక్యార్థం బెఱింగింపు మని యాచించిన కృష్ణయోగీంద్రుం డిట్లనియె.

క. వినుము గృధ్రసరస్తీరమున దనర్చు | నొక్కయతి యమ్మహాత్మునియొద్ద శబ్ద ములకు నర్థము వినుమని బుజ్జగించి | యనుప శ్రీశైలనాథుండు నచటి కరిగె.

వ. అంతకు మున్న నట నయ్యతి మృగుండగుట విని దుఃఖించు నతనికి సత్పుత్రుం డను నామంబు పెట్టి చతుర్గ్రామాధిపతి యగు దేవరాజు యాదవాచల వాసులగు దేవరా జాదిమహానుభావులచేఁ బ్రార్థితుండై యాదవాచలంబునకు వేంచేసి యతిరాజా ర్చావిగ్రహ సన్నిధియందుఁ గృష్ణపాదవిరచితం బగు సహస్రగీతివ్యాఖ్యానంబు శ్రీ శైలేశునకును దేవరాజాదులకును కృపావిశేషంబున వాక్యార్థంబు జొప్పడ నుపదే శించిన వారలచే ననుజ్ఞాతుండై యచ్చట గదలి శ్రీశైలేశుండు.

క. కురుకాపురికిం జని యొక | నరసింహసుకాంతతనయు సద్విగ్రహమూ దరమునఁ గని ప్రతికిం దీ | సిరిహెచ్చఁ బ్రతిష్ఠించె సుప్రసిద్ధి వెలయఁగన్.

వ. పూర్వప్రకారంబుగా నమ్మూర్తివిగ్రహంబు ప్రతిష్ఠించి యనంతశయనంబునకుం జని య చ్చట నారామయోగివలన నఖిలరహస్యార్థంబు లధిగమించి తత్సంబంధబలంబున ముదగ్రయ విముక్తుండై పరుసంబు వలన లోహంబునుంబోలె శోభిల్లి వైష్ణవవర్యకంబ వ్యాహతంబుగా వృద్ధిఁబొందింపుమని శ్రీశైలేశుం డచ్చట గాలవశంబున బరమపదంబు నకరిగిన తద్రామయోగీంద్రుకు శేఖరంబునకు నున్న మహాపూర్ణుండు మాఱునేరినం బికన్నై బాలంబునకుం బోలె ఫలకృత్యంబులు నిర్వర్తించుకురుకానగరంబునకు వచ్చెనంత.

సీ. కురుకేశకృతభాష్య మరసి వేదాంతదేశికుఁ డెల్లెడల వృద్ధి జెందఁ జేయు బాత్మజుఁడగు వరదార్యున కుభయవేదాంతము లుపదేశమాచరించి యస్తనవతిశతమహోత్సవములు దగిన కీర్తికెగిన పుణ్యమూర్తి వరదుఁ డుభయవేదాంతము లున్నతి వారిధికెర ముఖ్యశిష్యుల కరసి చెప్పి నాటియుననిమేళ్ళ సంతుష్టినుండి | పరమపదమున కేగి నాది భీక రాదు లవిద్యెల్ల కడల మతాంతర జయ | పూర్వముగ వెలయించిరి ముఖ్యులగుచు.

వ. మఱియుఁ బాండ్యదేశంబునం దనరు కుంతీనగరంబున గోమఠాన్వయుండును లో కాచార్యశిష్యుండును శ్రీప్రతియానాఖ్యుండును నగ నొక్క వైష్ణవుకు మున్న శేష వాహనమ్మునకు యతీంద్రుండునుం బోలె శేషాంశంబువలన తులాసంక్రమణమూలా నక్షత్రంబున యతీంద్రప్రణుండును రమ్యజామాతృయోగీంద్రుండును కాంతోపయం తృగుణక్షమ్య వరవరముని, వరయోగి, రామానుజపొన్నడి, అళకియమణవాళజీ య్యరు నను సంస్కృతనామంబులఁ బ్రసిద్ధుండగు మణవాళమహామునియుదయించి.

క. అభిరామవరుం డనఘుడు । నభిరామము నొప్ప నేకమంగయుతముగా
శుభమతిఁ జదివి నిరంతర । శుభదమున గృహస్థుఁ డగుచు వెలసె నతఁడిలన్.

ఆ. అంత నభిరామవరుఁడు ప్రియంబు నిగుడ । వేగఁ గురుకాపురంబున కేగి యటఁ
గ్రాలుకొలాచార్య శిష్య శ్రీశైలనాథు । సన్నిధి సహస్రగీతిభాష్యంబు జదివి.

వ. ఇట్లు కృష్ణపాదకృతం బగు సహస్రగీతి వ్యాఖ్యానంబును ద్రావిడవేదంబును సకలర
హస్యంబులు నధికరించిన వైష్ణవదర్శన నిర్వాహకులును కయ్యతీంద్రప్రవణుం బ్రతి
ష్ఠాపించి తిరువాయిమొళిపిళ్ళై యనుద్రవిడనామధేయంబునం దగు శ్రీశైలేశుండు పరమ
పదంబునకుం జనియె నంత

క. అభిరామవరుఁడు కీర్తిసు । లభీకృత దిక్కుఁ డయి రహి వైష్ణవు లె
ల్లభళి భళి యనవిద్యా । విభవంబున మాఱులేక వెలసె ధరిత్రిన్.

గీ. ఇట్లు వెలయుచు గణనకు నెక్కుడయిన । శిష్యసంఘము గొలువ వెంచేసె రంగ
పురికి సన్నిధి వీక్షించి పురమువార । లబ్బురం బొంది పొగడ నత్యాదరమున.

ఉ. యతిపతి బోలె శిష్యవిభవాతిశయంబున వచ్చి రంగభూ
పతికడ కేగి తత్కృపకుఁ బాత్రత గాంచు మనాకశిష్యులం
గతిచెడవాఁడు లచ్చట సుఖంబున నుండి యతీంద్రు సేవకై
యతిరయ మొప్ప భూతపురి కయ్యభిరామవరుండు బోవుచున్.

మ. యతిచంద్రుం గని మత్కృతంబయిన భాష్యంబుం గటాక్షింపుమం
చతి సౌహార్దము చే నతండ నెడి వాక్యం బర్థి నంగీకరిం
చితదాజ్ఞం గొని హస్తిశైల శిఖర శ్రీభూషణుం రత్నభూ
షితు నాద్యుం వరదేశుఁ జూడఁ జనుదెంచెం గంచికిం బ్రీతుఁడై.

వ. ఇట్లు వచ్చి మున్ను యతీంద్రుఁడు మహాపసిద్ధుండును ఘటాంబుకుల జాండును నాత్రేయ
సగోత్రుండును నగు ప్రణతార్తిహరాచార్య వంశంబునం దత్కాలంబున విలసిల్లు
కృష్ణాచార్యువలన శారీరక భాష్యంబు గ్రహించి యుభయవేదాంతంబులయం దసా
ధారణ ప్రభావంబున భాసిల్లుచు యాదవాచల నివాసుండగు దేవరాజ గురుసన్నిధి
ని నాచార్యహృదయం బెఱింగి వెంకీయుం శ్రీరంగనగరంబు ప్రవేశించి.

గీ. యతివరుండు బోలె నయ్యతీంద్ర ప్రవ । ణుండు ధాత్రిసజ్జనులు పొగడఁగఁ
బ్రీతి వెలయఁ దాతురీయాశ్రమస్థుఁడై । పూర్ణచంద్రుఁడు బోలి గ్రాలె.

క. రామానుజ సిద్ధాంతము । భూమండలిఁ జాల వృద్ధిఁ బొందింపుచు లో
కామృత కరుఁడన సుందర । జామాతృమునీంద్రుఁ డింపెసఁగ విలసిల్లెన్.

గీ. మహిఁ దనర్చెటి వైష్ణవమాత్రులెల్ల । నాశ్రయించిరి యరసి యయ్యనఘమూర్తి

నఖిలజన ద్రవ్యవిద్యా మదాదులెల్లఁ । దొలఁగి యత్యంత శుద్ధులై యెల్లమిగుల.

వ. అందు వాధూలస గోత్రుండగు వరదనారాయణాచార్యుండును (కోయిల్ కందాడై అణ్ణన్) వానమాచల యోగీంద్రుండును (వానమామల జియ్యరు) భట్టనాథ మునీంద్రుండును (పరవస్తు పట్టర్ పిరాన్) శ్రీనివాస యతీంద్రుండును (తిరువేంగడ జియ్యరు) దేవరాజ గురుండును (ఎఱుమ్బియప్పా) నితండు వరవర మునిచరితమ్, పూర్వదిన చరితము నుత్తరదిన చరియ రచియించెను. వేదాంత దేశికునకుఁ బుత్రుండైన వరదాచార్యునకు శిష్యుండగు ప్రతివాది భయంకరుండును ఘటాంబువంశజులగు రామానుజార్యుండును సుతౌవ్యాయ్యుండు నని యెనిమిది యష్టదిగ్గజంబులు యతీంద్రప్రణవ సన్నిధిం బ్రధానశిష్యులై శిష్య ప్రశిష్య ముఖంబున వైష్ణవ దర్శనం బవ్యాహతంబుగా వృద్ధిం బొందింపుచుండుటయు.

సీ. కృష్ణపాదాచార్య కృత మగు వ్యాఖ్యాన మఖిల శిష్యులకు సత్యాదరమున
విమలవాక్యార్థ పూర్వముగ నెమ్మని నుపదేశం బొనర్చుచు దేశికేంద్రుఁ
డయి వైష్ణవమత మవ్యాహతంబుగ జేసి జగము పాలించు శ్రీశైలనాథ
శిష్యుని లోకనాథు శ్రీరంగపతిఁ జూచి దివ్యసహస్ర గీతికి నిజమగు
నర్థ మెఱిఁగింపు మనుచు నెయ్యమున వేఁడ । మంచిపని యనిసౌమ్యజామాతృయోగి
తగు విధంబునఁ దద్వ్యాఖ్యానమును న । మస్త వైష్ణవు లీక్షింపమహితవృత్తి.

వ. శ్రీరంగ రాజదేవునకు సహస్రగీతి వ్యాఖ్యానం బత్యంతభక్తిపూర్వకంబుగా విజ్ఞాపనంబు సేసి యద్దేవువలనఁ బెరియ జియ్యరను ద్రవిడ నామంబునం దగు మహాయత్యార్యాయుంబు గైకొని సంతుష్టుండును సకలలోక సన్నుతుండును నై యఖిలలోక రక్షణార్థంబుగా ననేక గ్రంథవిశేషంబులు రచియించి ద్రావిడగ్రంథ సంప్రదాయార్థ విశేషంబుల నశేష శిష్యుల కుపదేశింపుచు సుఖంబుండె నంత.

గీ. సౌమ్యజామాతృయోగి యాజ్ఞను వధూల । వరద నారాయణార్యాదిగురువరేణ్యు
లఖిలధరణీ తలంబు ద్రిమ్మరి నిగుడ । వైష్ణవ ముఖ్యంబు సేసి రవ్యాహతముగ.

ఉ. స్వప్రియ మొప్పు నిర్మలయశస్పుర ధిక్కృతలోకుఁ డయ్యతీం
ద్ర ప్రవణుండు వైష్ణవ నిరంతర సేవిత పాదపద్ముఁడై
భూప్రజలెల్ల వేడుక నమోఘవి మొక్కుచుఁ దద్గుణ ప్రభా
వ ప్రకటితుల్ గరం బొనరుపన్ విలసిల్లె జగద్ధిత స్థితిన్.

గీ. అయ్యతీంద్ర ప్రవణముని కగ్రశిష్యుఁ । డష్టదిగ్గజములలోన నగ్రగణ్యుఁ
డును వధూలస గోత్రుఁడు ఘనయశుండు । వరదనారాయణాఖ్యుఁ డు గరిమ ప్రబలె.

ఉ. అమ్మహనీయ మూర్తి గుణశాలి [illegible] శిష్యులో

కమ్ము ప్రమోదమొందె ధరఁ గల్గిన బ్రాహ్మణముఖ్యమర్త్యులా
లమ్ముల తత్పదాంబుజములం శరణంబుగ జెంది నిత్యసౌ
ఖ్యమ్ము భజించె నార్యులు జగద్గురుఁ డంచు నుతించి రఘ్మునన్.

క. దేవరాజ నామధేయ గురూత్తము । నందనుండు సద్గుణ ప్రముఖిత
వైష్ణవుండు శ్రీనివాసార్యుఁడొప్పె న । త్యంత శిష్యయుక్తి దాయ నగుచు.

క. శ్రీనివాసార్యపుత్రుం । డైనాఁడీ వనూలవల సుధాంబుధి శశి
వ్యాపితిశయుండు శిష్యా । ధీనుఁడు ప్రణతార్తి హరుఁడు దీపించె ధరన్.

క. ఘనుఁ డగు ప్రణతార్తి హరా । ఖ్యుని తనయుఁ డఖిలవిద్యా కుశలవిభవాం
బునిధి వరదార్యుఁ డొప్పెను । జననాథులు తెలఁగ శిష్యసంఘము గొలువన్.

మ. వరదాచార్యగురూత్తమాత్మజుఁడు శ్రీవాధూల గోత్రోదపా
గరపూర్ణేందుఁ డధీతవిద్యుఁడు జగద్గణ్యుండు విద్యాకళా
పరిభూతాఖిల దుర్మతాంతకుఁడు సంపన్నార్జితేంద్రుండు స
ద్గుణుఁడై యొప్పును సతార్తి హరుఁడర్థ్య ప్రభావంబునన్.

క. ప్రణతార్తిహరాచార్యుని । కనఘుఁడు సుతుఁడు వేంకటార్యుఁ డనుపమవిద్యా
జనితయశోనిధి జనియిం । చెను శిష్యులు సకలదిశల చెలఁగి నుతింపన్.

శా. ఆచార్యుండు విశేషవేది యతఁడే యంచుం బుధుల్ సమ్మద
ప్రాముఖ్యంబున నెంచుచుం నిజపదాబ్జద్వంద్వము వ్యాహృతా
ర్యాచారంబున నాశ్రయించ నను దానుం జేయుచుం శిష్యసం
జాతిన్ మామక భాగ్యమెన్నదగు మే సుజ్ఞాను తానానఁగన్.

క. ఆ వేంకటార్య పుత్రకు । లై వరదార్యుండు వేంకటార్యుండు దయా
శ్రీ వెలసిరి వారలలో । శ్రీవరదార్యుఁడు కృపావిశేషము పేర్మిన్.

వ. చతుశ్శతం వపురుషాంతరంబులనుండి మదీయవంశీయులకు నివాసస్థలంబును గోదావరీ క్రోశమాత్రస్థితంబు నగు కేశవపురంబు మున్న దివ్యదేశంబయ్యుండి యిందుకు శాలంబునుండి యుత్సన్నం బగుటఁ గటాక్షించి వారి చేత నుత్సవాదికంబై నిరంతర కృపాతిశయంబున నప్పురంబునం దగు కేశవదేవు నశేష వైష్ణవ సంఘంబులతోఁ బ్రపన్న జనసేవార్హం గావించె నదిమొదలుగా నిండియు నద్దివ్యదేశం బవ్యాహత వైభవంబున విలసిల్లుచుండు మఱియును.

సీ. శ్రీపుండరీకాక్ష శిష్యుఁడౌ రామమిశ్రుని పదాబ్జాశ్రయమున దనరిన
యాత్రేయగోత్రుఁ డాత్మాన్వయకూటస్థుఁ డగు లక్ష్మణార్యుని యన్వయమున
దగ జనియించి సీతారాముఁ డనుపేర దగు జేను కులగురు వగు వనూల

గోత్రవశంపు సద్గురు దయానిధి వేంకటార్యపాదద్వయ మాశ్రయించి
దేశికాత్మజాజ్ఞ దీనిరచించితి । శ్రీవఝూల కులవరిష్ఠుఁడాప్త
వివిధవిద్యుఁడైన వేంకటకృష్ణాఖ్యుఁ । డిది పరిష్కరించె నిద్ధకరుణ.

వ. శ్రీమన్నారాయణుండు మొదలుకొని వకుళభూషణ యతీంద్ర వరవరమునీంద్రాది సమంచితమధ్యమంబై స్వాచార్యపర్యంతంబు సద్గురురత్నంబుల వృత్తాంతంబులు ప్రస్ఫుటంబుగా నిందు విలసిల్లు.

గీ. ప్రబలు గురుపరంపరా ప్రభావ ప్రప । న్నామృతములనూత్న లరిసి సంగ్ర
హించి యిట్లు లిఖిరచించుట దీని కా । చార్యరత్నహార సంజ్ఞదనరె.

గీ. పంచమోపాయ మాచార్యభక్తి గాన । లంచ బడెగాన నాయకరత్నమయిన
యతివరేణ్యుని పరమయి యమరు శ్రీప్ర । పన్నగాయత్రిముఖ్యము వైష్ణవులకు.

క. అనుదిన మొక్కొక పాశుర । ముగైన నియతుడయి సార్థముగ జదువదగుం
గన నటు దొరకొన కున్నను । జనులూక్కసైన దానిఁ జదువగవలయున్.

గీ. వైష్ణవుండు తెలియవలసిన నెఱిఁగింతు । నరసి పూర్వగురువు లానతిచ్చు
క్రమము శ్రీపపన గాయత్రియం దొక । గాథయైన జదువగా వలయును.

సీ. వైష్ణవోత్తముల కవశ్యకృత్యమయి యొప్పదు పంచమోపాయ పరమధర్మ
సముపపాదకమయి యమరుని య్యాచార్యరత్నహారము నిర్భరత్వపరుల
సకలరహస్యార్థ సంప్రదాయజ్ఞానమునకు గాలక్షేప మనుదినంబు
నొనరింపవలయు నట్లొనరింప ధనకులవిద్యాది మదములు విడిచి వైష్ణ
వుండు లోకాధికప్రభావుండగుచును । సులభముగ ముక్తి బ్రాపించు నలఘుమతులు
దీని శ్లోకపద్యమైన నర్థించి చదువ । వ్రాయ వినగురుభక్తి స్థిరత్వమొందు.

క. శ్రీవకుళాభరణోక్తవ । చోవిమల సహస్రగీతి సూక్తి స్ఫుటదే
వా విదిత పరమతత్త్వ మ । హావైభవ వైష్ణవార్చి తాంఘ్రిజలరుహా.

ఉపేంద్రవజ్రము.
చరాచరాంచ జ్జలజాత జాండో
త్కరోద్భవాంతాది కరాకర స్థా
స్ఫురన్మహా చక్రవిశుద్ధ సత్త్వా
కరానిశ ధ్యేయ జగన్నివాసా. ... ...

గద్య. ఇది శ్రీ మద్వఝూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య కృపా
పాత్రాత్రేయసగోత్రి వంగిపురి సీతారామ విరచితంబైన
యాచార్య రత్నహారంబున పూర్వాచార్యప్రభ
యందు సర్వంబును ద్వితీయ తరంగము
సంపూర్ణము.


10398